ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


శ్రీలంక, భారత్ మధ్య 3 కీలక ఒప్పందాలు 9లో

వచ్చే యేడాది బంగ్లా సార్వత్రిక ఎన్నికలు

ఒంగోలు, fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 319 పేజీలు: 12 వెల: 6.50



## నేడు లోక్‌సభకు 'జమిలి' బిల్లు


### తర్వాత జెపిసికి నివేదన

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు నిర్దేశించిన వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును 17వ తేదీ మంగళవారం లోక్‌సభలో ప్రవేశ పెట్టేందుకు కేంద్రం కసరత్తులు చేస్తోంది. ఆ తర్వాత రెండుసభల్లోని జాయింట్ పార్లమెంటరీ కమిటీలకు నివేదిస్తారు. రాజ్యాంగంలోని 129వ సవరణ బిల్లు అంటే వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెడతారని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. బిల్లును ప్రవేశ పెట్టిన తర్వాత మేఘ్‌వాల్ ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదించాలని తద్వారా సమగ్ర చర్చలు జరిపేందుకు వీలవుతుందని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను కోరతారు. జాయింట్ ప్యానెల్‌ను ప్రోరేటా పద్ధతిలో నియమిస్తారు. వివిధ పార్టీలకు సభలో ఉన్న బలాబలాల ఆధారంగా ఈ కమిటీ ఏర్పాటవుతుంది. బిజెపికి ఛైర్మన్‌గిరీ రావచ్చు. దీనితోపాటే ఎక్కువ మంది సభ్యులు కూడా ఉంటారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇప్పటికే రామ్‌నాథ్‌కోవింద్ కమిటీలో సభ్యుడుగా ఉన్నారు. దిగువ సభలో ఈ బిల్లుప్రవేశపెట్టే సమయంలో ఆయన కూడా ఉంటారని ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు. గతవారంలోనే కేంద్రకేబినెట్ ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు నిర్దేశించిన బిల్లును ఆమో >>2



## మోహన్‌బాబు గన్ పోలీసులకు సరెండర్

**చంద్రగిరి, డిసెంబరు 16 ప్రభాతవార్త:** పోలీసు అధికారుల నోటీసుల మేరకు మోహన్ బాబు యూనివర్శిటీ (ఎంబియు) అధినేత మంచు మోహన్‌బాబు తన లైసెన్స్‌డ్ డబుల్ బ్యారల్ గన్‌ను తమ సిబ్బంది ద్వారా చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డికి అందజేశారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ అంశంపై సిఐ వెల్లడించిన వివరాలిలా వున్నాయి. హెదరాబాద్‌లో గత కొద్ది రోజులుగా మోహన్‌బాబు కుటుంబంలో ఏర్పడిన వివాదాల నేపథ్యంలో రాచకొండ కమిషనర్ ఈ మేరకు రెండు గన్స్‌ను సరెండర్ చేయాలని నోటీసులు ఇచ్చారు. అయితే రాచకొండ కమిషనరేట్ పరిధిలో మోహన్ బాబుకు ఎటువంటి లైసెన్స్ జారీ చేసినట్లు లేకపోవడంతో తమ వద్ద గల రెండు గన్‌లను ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా సరెండర్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. దీంతో స్పందించిన మోహన్‌బాబు చంద్రగిరి మండలం, ఏ.రంగంపేట సమీపంలో గల శ్రీవిద్యానికేతన్‌లోని నివాసంలో వున్న తన లైసెన్స్‌డ్ డబుల్ బ్యారెల్ గన్‌ను శుక్రవారం రోజు చంద్రగిరి సిఐకి చేర్చమని తమ సిబ్బంది ద్వారా పంపించారు. ఆ >>2



## చెవిరెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాత వార్తప్రతినిధి:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైకాంగ్రెస పార్టీ సీనియర్ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై పోక్సో కేసు నమోదైంది. పోక్సో చట్టం కింద తనపై పోలీసులు నమోదు చేసిన కేసు కొట్టివేయాలని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది.కౌం >>2

# రెండేళ్లలో పోలవరం పూర్తి



సోమవారం పోలవరం పనులను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

### 2026 అక్టోబరు లక్ష్యంగా సాగుతున్నాం

### నిర్మాణంలో జాప్యం లేకుండా తగిన చర్యలు

### వచ్చే ఏప్రిల్‌నాటికి 16,400 ఎకరాల భూసేకరణ

### జనవరి 2 నుంచి కొత్తడయాఫ్రంవాల్ పనులు

### ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితులలోనూ 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం పాత్రికేయుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవనాడి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీతో చర్చించామని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు దశల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. డయాఫ్రమ్ వాల్, ఈ సి ఆర్ ఎఫ్ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారన్నారు. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ పనులు స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులను జనవరి 2వ తేదీన చేపట్టనున్నామని, అందుకు అవసరమైన యంత్ర సామాగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు 2026, మార్చ్ నెల నాటికి పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారని, కానీ 2025, డిసెంబర్ నాటికి పూర్తి చేయవలసిందిగా కోరుతూ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ఈసిఆర్ఎఫ్ గ్యాప్ 1 పనులు ఫిబ్రవరి, 2026నాటికి, గ్యాప్ 2 పనులు 2027 డిసెంబర్‌లోగా పూర్తిచేస్తామన్నారు గాని, ముందుగానే పూర్తి చేయవలసిందిగాఇంజనీరింగ్ అధికారులను కోరుతూ లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ప్రాజెక్ట్ సివిల్‌పనులను 2026 మే, , జూన్‌నాటికి పూర్తి చేస్తే ఒక సీజన్‌ను కోల్పోకుండా ఉంటామని, 2026 నుండి ప్రాజెక్ట్ లో నీటి నిల్వ ఉండేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారుల ను కోరామన్నారు. ప్రాజెక్ట్ కుడికాల్వ, ఎడమ కాల్వ కనెక్టివిటీ పనులు 2026, జూన్ లోగా పూర్తి చేయాలనీ, స్పిల్ ఛానల్ పనులు 2026, జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను అవసరమైన అనుమతులను త్వరితగతిన తీసుకువచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. 2014నుండి 2019 తమ ప్రభుత్వ కాలంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, గత ప్రభుత్వం కేవలం 3. 84 శాతం మాత్రమే పనులు పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ప్రాజెక్ట్ నిర్మాణ ఖర్చులో 2400కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి >>2



## నేడు రాష్ట్రపతి మంగళగిరి రాక

### ఎయిమ్స్ స్నాతకోత్సవానికి హాజరు

**విజయవాడ.డిసెంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం రాష్ట్రానికి రానున్న రాష్ట్రపతి అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌కు బయలుదేరతారు. పర్యటన షెడ్యూల్‌ప్రకారం, ఉదయం 8.35 గంటలకు రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి విజయవాడకు బయలుదేరతారు. ఉదయం 11.30 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం 12.05 గంటలకు మంగళగిరి ఎయిమ్స్‌లో స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరువుతారు. ఇందులో భాగంగా 49 మంది ఎంబీ బీఎస్ విద్యార్థులకు పట్టాలు, నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు >>2

# మూడేళ్లలో 'అమరావతి'

### 43వ సిఆర్‌డిఎ సమావేశంలో రూ.24,276 కోట్లకు ఆమోదం

### రాజధానికి మొత్తం రూ.45,249 కోట్ల వ్యయం

### అసెంబ్లీ 103 ఎకరాలలో నిర్మాణం


### హైకోర్టు, ఐకానిక్ టవర్ల పనులకు ఆమోదం

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో 24,276.83 కోట్ల రూపాయల పనులకు కేటాయించాలని సీఆర్డీఏ 43వ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు అసెంబ్లీ, హైకోర్టు, ఐకానిక్ టవర్ల పనులకు ఆమోదముద్ర వేసినట్లు వెల్లడించారు. అమరావతి సచివాలయంలో సోమవారం సాయంత్రం తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు అందించిన నివేదికలు,తన పరిశీలనాంశాలు పురపాలక పట్టణాబివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సీఎం చంద్రబాబుకు వివరించారు. ఇంతవరకు 3 సమావేశాల ద్వారా 45 వేల 249 కోట్ల పనులకు అథారిటీ అనుమతులిచ్చిందని చెప్పారు. అసెంబ్లీ భవనానికి 765 కోట్లు, హైకోర్టు భవనానికి 1048 కోట్లు, 5 ఐకానిక్ టవర్లకు 4665 కోట్లు ఖర్చు కానుందని వివరించారు.ఆ దిశలో క్రియాత్మకంగా అడుగులు ముందుకు పడాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. 4 జోన్లలో రహదారుల టెండర్లకు 9 వేల 699 కోట్లు ఖర్చు కానుందని, ట్రంకు రోడ్లకు 7 వేల 794 కోట్లకు అనుమతులిచ్చామని అధికారులు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ప్రతిపాదనలు,సూచనలు బాగున్నాయని వచ్చే మంత్రివర్గంలో వీటికి ఆమోదం తెలుపుతామని సీఎం చంద్రబాబు అన్నారు.

సోమవారం నుంచి పనులకు సంబంధించిన టెండర్లు పిలువనున్నట్లు చెప్పారు. వైఎస్సార్సీపీ చేసిన విధ్వంసం నుంచి కోలుకుని మళ్లీ పనులకు టెండర్లు పిలిచే స్థాయికి వచ్చామని తెలిపారు. వైఎస్సార్సీపీ రాజధాని అమరావతి నిర్మాణం ఆపేయటం వల్లే దాదాపు 40 శాతం రేట్లు పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బురద జల్లటం తప్ప క్షేత్రస్థాయి పరిస్థితులు వైఎస్సార్సీపీకి ఏమైనా తెలుసా అని ప్రశ్నించారు.

**రాజధాని మొత్తం చూడొచ్చు:** అదే విధంగా అసెంబ్లీ భవనాన్ని 103 ఎకరాల్లో నిర్మిస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ జరిగేది ఏడాదికి 40, 50 రోజులే అని, మిగతా రోజుల్లో ప్రజలు అసెంబ్లీ భవనం టవర్‌పైకి వెళ్లి సిటీ మొత్తం చూడవచ్చని అన్నారు. మూడ్రోజుల్లో టెండర్లు ప్రారంభం అవుతాయని, ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా చూస్తున్నామన్నారు. సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు కూడా చేస్తామని వెల్లడించారు.రాజధానికి సంబంధించిన రూ.15 వేల కోట్ల రుణాన్ని ఆసియా అభివృద్ధి బ్యాంకు తమ బోర్డు మీటింగ్‌లో క్లియర్ చేసిందని తెలిపారు. డిసెంబరు 19వ తేదీన ప్రపంచ బ్యాంకు బోర్డు కూడా అమరావతి రుణంపై నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. జనవరి నాటికి రూ.31 వేల కోట్ల రుణం అమరావతి నిర్మాణానికి అందుబాటులోకి వస్తుందని సీఆర్డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ తెలిపారు.

జూన్‌లో సీఎం చంద్రబాబు పర్యటన తర్వాత రాజధాని నిర్మాణంపై రోడ్‌మ్యాప్ ఇచ్చారని సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ తెలిపారు. గడచిన 3 నెలల్లో ధ్వంసమైన పరిస్థితుల్ని గాడిన పెట్టగలిగామని వివరించారు. గడచిన ఐదేళ్లలో పనులు ఆగిపోయాయని, చాలా మెటీరియల్ దొంగిలించారని వెల్లడించారు. రహదారులను కూడా తవ్వేశారని, యంత్రాలు కూడా పాడైపోయాయని అన్నారు. మొత్తంగా అంతా ధ్వంసమైన పరిస్థితి నుంచి మొదలు పెట్టి పునర్ని >>2



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో చర్చిస్తున్న శ్రీలంక అధ్యక్షుడు దిస్సనాయకే

# భారత్‌కు ముప్పుతెచ్చే శక్తులను అనుమతించం

### ప్రధాని మోడీ సమక్షంలో శ్రీలంక అధ్యక్షుడు దిస్సనాయకే స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత రక్షణ,భద్రతకు ఆటంకం కలుగుతున్నదంటే ఎట్టిపరిస్థితుల్లోను సింహళ దేశ జలాల్లోకి ఇతరులెవ్వరిని ప్రవేశించనీయబోమని శ్రీలంక అధ్యక్షుడు అనురకుమారదిస్సనాయకే ప్రకటించారు. హంబన్‌తొట్టై ఓడరేవును 99 సంవత్సరాలకు లీజుకు తీసుకుని ఆధునీకరణ నెపంతో నిఘా నౌకను అక్కడ మొహరింపచేసిన చైనా, ఆతర్వాత భారత్ ఆందోళన వ్యక్తంచేసిన దరిమిలా కొత్త దేశాధ్యక్షుడు తనభారత దేశ పర్యటనలో శ్రీలంకజలాల్లో పొరుగుదేశంభద్రతకు సందిగ్ధత కలిగించే ఎలాంటి చర్యలను కూడా అనుమతించబోమని స్పష్టంచేయడం భారత్‌కు ఊపిరినిచ్చినట్లయింది. శ్రీలంకలోని హంబన్‌తొట్టై ఓడరేవును లీజుకు తీసుకున్న చైనా తన 25 వేల టన్నుల బరువున్న శాటిలైట్ నిఘా నౌకను అక్కడ తిష్టవేయించిన సంగతి తెలిసిందే. దీనిపై అప్పట్లో >>2



సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన డి.సిఎం పవన్

# సిఎంతో పవన్ భేటీ

### నాగబాబుకు మంత్రిపదవిపై చర్చించినట్లు సమాచారం

### ఆయన ఎమ్మెల్సీ పోటీపై కూడా ఉభయుల తర్జనభర్జన

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య సోమవారం సాయంత్రం ఆసక్తికర భేటీ జరిగింది. ఏపీ సచివాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం దాదాపు అరగంటపాటు సమావేశం అయ్యారు. ఇద్దరూ కలిసి ఏపీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. జనసేన నేత కొణిదెల నాగబాబును ఏపీ కేబినెట్ లోకి తీసుకోవడంపై ప్రధానంగా ఈ చర్చజరిగినట్లు తెలుస్తోంది.మంత్రిగా నాగబాబు ప్రమాణ స్వీకారం ముహూర్తంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఇప్పటికే పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు సీఎం చంద్రబాబు ఏపీ క్యాబినెట్‌లో అవకాశం కల్పిస్తామని స్పష్టం చేసారు.మంత్రివర్గంలోకి ఎప్పుడుతీసుకోవాలనే అంశంపై తాజాగా ఇద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీగా ఎన్నిక అయ్యాక మంత్రివర్గంలోకి తీసుకుంటారా లేక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత >>2

# సజ్జల భార్గవపై తొందరపాటు చర్యలొద్దు

### హైకోర్టు ఆదేశం



**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో పోస్టుల వ్యవహారంలో వైకాంగ్రెస్ పార్టీ సామాజిక మాధ్యం ఇన్‌చార్జీ సజ్జల భార్గవ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. >>2

# విజన్-2047 పేరిట చంద్రబాబు పబ్లిసిటీ స్టంట్

### మాజీ సిఎం జగన్

**విజయవాడ డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** విజన్-2047 పేరిట చంద్రబాబు మరో మారు పబ్లిసిటీ స్టంట్‌కు దిగారని వైకాంగ్రెస్ నేత అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టడానికి మాయచేయడానికి ఇదొక ఎత్తుగడ మాత్రమే నన్నారు. చంద్రబాబు పత్రంలో రాష్ట్రం అవసరాలకు, ప్రజల అవసరాలకు చోటేలేదు, వాస్తవిక దృక్పథం అంతకన్నా లేదన్నారు. ఆయన పాలన ఎప్పుడూ ప్రజలు తనకిచ్చిన ఇదేళ్ల కాలంలో తన మేనిఫెస్టోలో చెప్పినవాటి అమలు మీద ఎప్పుడూ ఉండదన్నారు. ఎప్పుడు ప్రజలను మోసం చేయడంమీదనే, ప్రజలను మాయ చేయడం మీదనే తన ధ్యాసంతా ఉంటుందంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. 1998 లో కూడా చంద్రబాబు విజన్-2020 పేరిట డాక్యుమెంట్ విడుదల చేశారన్నారు వైఎస్ జగన్. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో అదొక చీకటి అధ్యాయమన్నారు. రైతుల ఆత్మహత్యలు, పనులకోసం వలసలు, ఉపాధిలేక, ఉద్యోగాల్లేక అష్టకష్టాలు వీటన్నింటీని దాచేసి చంద్రబాబు తన విజన్ చుట్టూ నడిపించిన ప్రచారం అంతా ఇంతా కదన్నారు. ప్రైవటీకరణ పేరుతో ప్రభుత్వ విలువైన ఆస్తులను పప్పుబెల్లాల మాదిరిగా తన మనుషులకు కట్టబెట్టి అవినీతికి పాల్పడ్డారన్నారు ఆ రోజుల్లో స్విట్జర్లాండ్‌కు చెందిన అప్పటి ఆర్థిక మంత్రి పాస్కల్ హైదరాబాద్ వచ్చిన సందర్భంలో విజన్ డాక్యుమెంట్లు పేరిట ఇలా అబద్దాలు చెప్పేవారిని మా దేశంలో అయితే జైలుకో లేకపోతే ఆస్పత్రికో పంపిస్తామని కామెంట్ చేశారన్నారు. చివరకు ప్రజలకు కూడా విజన్-2020 కాదు, 420 అంటూ చంద్రబాబును దుయ్యబట్టారన్నారు. 2014 లో కూడా చంద్రబాబుగారు విజన్-2029 డాక్యుమెంట్ ప్రచార ఆర్భాటంగానే మిగిలిపోయిందని విమర్శలు గుప్పించారు. తన పరిపాలనలో మొత్తం 3 విజన్లు ప్రకటించిన చంద్రబాబు చిరస్థాయిగా నిలిచిపోయే పని ఒక్కటైనా చేశాడా? ప్రభుత్వానికి మేలు జరిగే విధంగా ఒక్క ప్రాజెక్టు అయినా కట్టాడా? ఒక్క పోర్టుకాని పిషింగ్ హార్బర్లు కట్టాడా? ప్రభుత్వ రంగంలో ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టాడా? స్కూళ్లు బాగుచేశాడా? ఆసుపత్రులు బాగుచేశాడా? వ్యవసాయరంగాన్ని బాగు చేశాడా? చెప్పుకోదగ్గ ఉద్యోగాలు ఇచ్చాడా? మానవవనరుల అభివృద్ధి మీద, వారి భవిష్యత్తు మీద ఒక్కపైసా అయినా ఖర్చుచేశాడా? ఒక్కటంటే ఒక్కటి కూడా చేయలేదు. ఎన్నికల్లో తానిచ్చిన మేనిఫెస్టోలో సూపర్‌సిక్స్ సహా ఇతర హామీలకు తూట్లు పొడుస్తూ మోసాలు, అబద్దాలతో ప్రజలకు నమ్మక ద్రోహం చేస్తున్న చంద్రబాబు ఇప్పుడు మళ్లీ విజన్-2047 పేరిట డాక్యుమెంట్ విడుదల చేయడం మరో డ్రామా , స్టంట్ కాదా? ప్రజలకు తాను చేసిన వాగ్దానాలను గంగలో కలిపిన పాలకుడ్ని చీటర్ అంటారు కాని, విజనరీ అంటారా? అంటూ వైఎస్ జగన్ తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు పాలనలో ఆయన గత14 ఏళ్లకాలంలో కూడా ఎప్పుడు రెవెన్యూలోటే కనిపిస్తుందన్నమాట వాస్తవం కాదాఅంటూ ప్రశ్నించారు. మరి ఇంకెక్కడి సంపద సృష్టి అంటూ జగన్ ఎద్దేవా చేశారు. ఆయన పాలించిన సంపద సృష్టించే శక్తిలేదు , సమగ్రమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదన్నారు. ఇప్పుడు విజన్-2047 ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లు చేస్తానంటూ చంద్రబాబు చెప్పడం కూడా కట్టుకథ కాదా అంటూ జగన్ వ్యాఖ్యానించారు. సహజంగా ఏ రాష్ట్రంలోనైనా కాలం గడుస్తున్న కొద్ది ఆర్థిక వ్యవస్థ పెరుగుతూ వస్తుంది. ఇప్పటినుంచి వచ్చే 10 ఏళ్ల >>2



సోమవారం రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం చేసిన ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, సానా సతీష్

## ముగ్గురు ఎంపీల ప్రమాణం

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురు సభ్యులు ప్రమాణ స్వీకారంచేశారు. ఏపీ నుంచి ఈ నెల 13న ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాజ్యసభ సభ్యుడిగా సానా సతీశ్, బీదమస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య ప్రమాణంచేశారు. సానా సతీశ్‌తోపాటు ఆర్.కృష్ణయ్య తెలుగులో ప్రమాణ స్వీకారం చేయగా,బీద మస్తాన్‌రావు ఆంగ్లంలో ప్రమాణం చేశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణయ్య బీజేపీనుంచి ఎన్నిక కాగా, బీద మస్తాన్‌రావు, సానా సతీశ్ టిడిపి నుంచిఎన్నికయ్యారు.వీరితో రాజ్యసభచైర్మన్,ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయించారు.



పోలవరం పనుల వివరాలను సిఎం చంద్రబాబుకు వివరిస్తున్న అధికారులు

# రెండేళ్లలో పోలవరం పూర్తి

>> పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతని కేంద్ర ఆర్థికశాఖ మంత్రికి తెలియజేసి, మొదటి దశలో 41.15 లెవెల్ నిర్మాణానికి మొదటి దశలో 12 వేల 157 కోట్ల రూపాయలు సాధించామన్నారు. వాటిలో 2345 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 7 లక్షల ఇరవై ఏడు వేల ఎకరాలు కొత్త ఆయకటు తో పాటు, మరో 23 లక్షల ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28 లక్షల మందికి తాగునీరు, 960 మెగా వాట్ల విద్యుత్ తో పాటు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, ప్రజలకు తాగునీటికి 23 టీఎంసి ల నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. నదు లు అనుసంధానంలో భాగంగా ఇప్పటికే కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని అందించామన్నారు. అదేవిధంగా కృష్ణానది నుంచి నాగార్జునసాగర్ కుడి మెయిన్ కెనాలకు, గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల బనగచర్ల కు నీటిని అందించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉత్తరాంధ్ర సంబం ధించి వంశధార ప్రాజెక్టుకు అవసరమైన అన్ని కార్యాచరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం.. వంశధార ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు కరువు రహిత జిల్లాలుగా రూపొందుతా యన్నారు. 2014 19 ప్రాజెక్ట అభివృద్ధి కొరకు పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేశానని, ప్రాజెక్ట్ ను క్షేత్రస్థాయిలో 28 సార్లు పరిశీలించి, 82 సార్లు వర్చువల్ గా సమీక్షించనున్నారు. అప్పర్, లోయర్ డాం గ్యాప్ 1, గ్యాప్ 2, లోకి గోదావరి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి 200 మీటర్లు దెబ్బతిన్నదన్నారు. దీనివల్ల 2400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుం దన్నారు. అప్పట్లో రు.440 కోట్లతో పూర్తిచేస్తే , ప్రస్తుతం 990 కోట్లు ఖర్చుగా పరిస్థితికి చేరుతుందన్నారు. సాండ్ ఫిల్లింగ్‌కి రు.350 కోట్లు అవుతుందన్నారు. దీనివలన 2400 కోట్లు అదనంగా అవుతుందన్నారు. గతంలో రు.8242 కోట్ల నిధులవస్తే.. రు.2342 కోట్ల రూపాయల నిధులను మళ్లించారన్నారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు 76.79శాతం పూర్త య్యాయన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం పై నిపుణులతో 2 రోజులు వర్క్‌షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. డయాఫ్రమ్‌వాల్ నిర్మాణం కొద్దిగా పూర్తి కావలసి ఉందని, తరవాత వచ్చిన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రాజెక్ట్ కాంట్రాక్టర్‌ను మార్చివేయడంతో సకాలంలో పనులు పూర్తి కాక పోవడంతో, 2020లో వచ్చిన అతి పెద్ద వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఇది గత ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమన్నారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, శాసనసభ్యులు చిర్రీ బాలరాజు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, కొలికపూడి శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, బడేటి రాధాక్రిష్నయ్య (చంటి), బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ప్రభృతులు పాల్గొన్నారు. అంతకు ముందు పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతంలోని సమావేశ మందిరంలో మంత్రులు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, ఇరిగేషన్ , మైల్, అనుబంధ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశనం చెయ్యడం జరిగింది. భూసేకరణ కి సంబంధించిన మానవ వనరులు మంజూరు చెయ్యడం జరుగుతుందని , పర్యవేక్షణా చెయ్యడంకోసం నిబద్ధత కలిగిన అధికారిని నియమిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 26జూన్ నాటికి భూసేకరణ సంబంధించి అన్నిపనులు పూర్తి చెయ్యాలని స్పష్టం చేశారు.పనుల విషయంలో, పునరావాస తదితర అంశాలను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే జరగాల్సిన అవసరం ఉందన్నారు.

# మూడేళ్లలో 'అమరావతి'

>> నిర్మాణం దిశగా అడుగులేస్తున్నామని భాస్కర్ తెలిపారు. రాజధాని పునర్నిర్మాణంపై ఇంజినీర్లు, ఐఐటీ చెన్నై, హైదరాబాద్ నిపుణులతో అధ్యయనం చేయించి ఓ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామని సీఆర్డీఏ కమిషనర్ తెలిపారు. తాజాగా కొత్త పనులు చేపట్టేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేయగలిగామని వివరించారు. రూ.20,500 కోట్ల పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి పాలనా అనుమతులు కూడా తీసుకున్నామని తెలిపారు. హడ్కో కూడా మరో రూ.11 వేల కోట్లు కూడా రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందని వెల్లడించారు. మొత్తంగా 31 వేల కోట్ల రూపాయల మేర రుణం రాజధాని నిర్మాణాలకు అందుబాటులోకి వస్తుందన్నారు.

**నిధులు ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు సిద్ధం:** కీలకమైన నిర్మాణాలతో పాటు రైతులకు ఇచ్చే ఎల్పీఎస్ లే అవుట్‌లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు కూడా ఈ నిధులతోనే పూర్తి చేస్తామని భాస్కర్ అన్నారు. రాజధాని పనుల్లో మానవ వనరులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కూడా ప్రపంచబ్యాంకు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. ళి 5 జోన్ కారణంగా మాస్టర్ ప్లాన్ లో ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని లబ్ధిదారులకు ఆయా జిల్లాల్లోనే ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రణాళిక చేశామని అన్నారు. ఆయా లబ్ధిదారులకు స్థలాలు ఇచ్చేందుకు ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు ముందుకు రావాలని కోరారు. డీపీఆర్‌లు సిద్ధం చేస్తే అందుకు అనుగుణంగా నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని కాటంనేని భాస్కర్ వెల్లడించారు.

# చెవిరెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

>>టర్ దాఖలు చేయాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది. పిటిషనర్‌కు అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. క్వాష్ పిటిషన్‌లో అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై పోక్సో కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది. మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందంటూ అవాస్తవ ఆరోపణలతో ఆయన దుష్ప్రచారం చేశారని బాధితురాలి తండ్రి ఫిర్యాదు చేశారు. దీనిపై చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఎర్రావారిపాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. వాస్తవానికి బాధితురాలి తండ్రి ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసినా పోలీసులు వివరాలు బహిర్గతం చేయలేదు. వివరాల్లోకి వెళ్తే.. పదో తరగతి చదువుతున్న దళిత మైనర్ బాలిక స్కూలు నుంచి ఇంటికి వచ్చే దారిలో గాయాలతో పడి ఉండటం సంచలనంగా మారింది.

# సజ్జల భార్గవపై తొందరపాటు చర్యలొద్దు

>> తనపై నమోదైన తొమ్మిది కేసులు కొట్టివేయాలని భార్గవ్ రెడ్డి హైకోర్ట్‌ను ఆశ్రయించారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశించింది. అలాగే సజ్జల భార్గవకు రెండు వారాల పాటు అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సజ్జల భార్గవ రెడ్డి వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాకు సంబంధించి కంటెంట్ తయారు చేసి ఇవ్వడమే కాకుండా,రాష్ట్రంలో ఉన్న ఆ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు అందరికీ కూడా కంటెంట్‌ను పంపుతున్నారని అనేది ఆరోపణ. వారు వాటిని సోషల్ మీడియాలో పెట్టి ప్రతిపక్ష నేతలను కించపరిచే విధం గా వ్యవహరిస్తున్నారని రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఆయనపై కేసులు నమోదు అయ్యాయి. దీంతో పాటు పులివెందులలో పోలీసులు అరెస్ట్ చేసిన వర్రా రవీందర్ రెడ్డి కూడా తనకు ఈ కంటెంట్ అంతా కూడా తాడేపల్లి నుంచి వస్తుందని సజ్జల భార్గవ రెడ్డి వైకాంగ్రెస్ సోషల్ మీడియాఇన్‌చార్జ్‌గా ఉన్నారని పోలీసుల విచారణలో వర్రా తెలిపారు. ఈ నేపథ్యంలో వర్రా ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కూడా సోషల్ మీడియా కంటెంట్‌ను సజ్జల ఇవ్వడం వల్లే తమపై అసభ్యకరమైన పోస్టులు పెట్టారని పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో సజ్జలపై రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 9 కేసులు నమోదు అయ్యాయి.

దీంతో ఈ కేసులన్నింటినీ కొట్టివేయాలని సజ్జల భార్గవ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే సజ్జల భార్గవ రెడ్డి వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. అధికారం కోల్పోయే వరకు కూడా ఆ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా సజ్జల భార్గవ రెడ్డి వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది కేసులు నమోదు అయ్యాయి.. మరికొన్ని కేసులను కూడా సజ్జలపై నమోదు చేసే అవకాశం ఉంది. దీంతో ఈ కేసులను కొట్టివేయాలని సజ్జల హైకోర్టును ఆశ్రయించగా.. కేసు విచారణను రెండు వారాలకు ధర్మాసనం వాయిదా వేసింది. ఈ రెండు వారాల్లోపు పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అప్పటి వరకు భార్గవపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



సోమవారం చెన్నైలో సింగపూర్ నుంచి వచ్చిన చెస్ ఛాంపియన్ గుకేష్‌తో అతడి తల్లిదండ్రులు

# సిఎంతో పవన్ భేటీ

>> ఎమ్మెల్సీ పదవి ఇస్తారా అనే అంశంపై ప్రధానంగా చర్చ సాగినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా మంత్రివర్గంలో మార్పులు,చేర్పులు చేసే ఎలా ఉంటుందనే అంశంపై ఇరువురి మధ్య చర్చలో ప్రస్తావనకు వచ్చిందంటున్నారు. కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు నిక్కచిగా అధికారులకు ఆదేశాల్చిన అంశంపైన, విజన్-2047పైన ఆయన ఆలోచనలను బేటీలో పవన్ సమర్థిస్తూ మాట్లాడినట్లు చెబుతున్నారు.ఇక వంగవీటి రాధాను ఎలా ప్రభుత్వ పరంగా ఉపయోగించుకోవాలనే అంశం వారి మధ్య ప్రస్తావన వచ్చిందంటున్నారు.ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడంపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సహకార సంఘాల ఎన్నికల్లో ఇదే విధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం. మరోవైపు నామినేటెడ్ పదవులపైనా చర్చించినట్లు సమాచారం. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి జనసేన తరఫున మూడో జాబితాను చంద్రబాబుకు డిప్యూటీ సీఎం అందించినట్లు తెలుస్తోంది. పలు పథకాల అమలు, ఇతరంశాలపైన వీరి మధ్య చర్చ జరిగిందం టున్నారు.ఇద్దరూ అర్ధగంటపాటు కీలక అంశాలపై చర్చించిన అనంతరం సచివాలయం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లిపోయారు. ఈ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు నేతృత్వంలో 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం ప్రారంభమైంది. సమావేశానికి మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నేడు లోక్‌సభకు 'జమిలి' బిల్లు

>> దించింది. మేఘ్‌వాల్ బిల్లు ప్రవేశపెట్టే సమయంలో మాట్లాడుతూ మరింతసమగ్ర చర్చలకోసం ఈ బిల్లును జాయింట్‌కమిటీకి నివేదించాలని స్పీకర్‌ను కోరతారు. ఇందుకు సంబంధించిన జెపిసి సభ్యుల పేర్లను ఇవ్వాలని కూడా స్పీకర్ కోరతారని పార్టీనేతలు చెపుతున్నారు. రాజకీయ పార్టీలు తమ సభ్యుల వివరాలు ఇవ్వనిపక్షంలో నిబంధనల మేరకు వారు సభ్యత్వం కూడా కోల్పోతారు. బిల్లుప్రవేశపెట్టిన రోజు ముగిసేలోపు స్పీకర్ కమిటీని ప్రకటిస్తారు. ప్రాథమికంగా జెపిసి కాలపరిమితి 90 చరోజులు ఉంటుంది. అవసరమైతే మరింతపొడిగించే అవకాశం కూడా లేకపోలేదు. కేంద్రకేబినెట్ అయితే గతవారంలో రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించింది. వన్‌నేషన్ వన్ ఎలక్షన్ క్రమంలో 32 పార్టీలు మద్దతిస్తే 15 పార్టీలు మాత్రం తిరస్కరించాయి. 1951 నుంచి 1967 మధ్యకాలంలో ఈ ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణ కూడా జరిగిందని లోక్‌సభ పెద్దలు చెపుతున్నారు. 1983నుంచి ఒకదేశం ఒకే ఎన్నిక వ్యవస్థపై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. కాగా ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీతో ముగుస్తున్నాయి. ఈలోపే లోక్‌సభలోప్రవేశపెట్టాలన్న లక్ష్యంతో అధికార ఎన్డీయే ప్రభుత్వం ఉంది. ఆ తర్వాతనే జెపిసికి వెళితే లోక్‌సభలో ప్రవేశపెట్టినట్లవుతుందని బిజెపి ప్రధాన లక్ష్యంగా పావులు కదుపుతోంది.

# నేడు రాష్ట్రపతి మంగళగిరి రాక

>> బహూకరిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితోపాటు రాష్ట్ర గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణమవుతారు. ఈ నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎయిమ్స్ మంగళగిరి పరిసరాల చుట్టూ పోలీసు పహారా ఏర్పాటు చేశారు.

# మోహన్‌బాబు గన్ పోలీసులకు సరెండర్

>> మేరకు సిఐ గన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా సోమవారం మోహన్‌బాబు హైదరాబాద్ నుండి శ్రీవిద్యానికేతన్‌లోని తమ నివాసానికి చేరుకున్నారు.

**మీడియా ప్రతినిధులపై దాడి కేసులో ఆరుగురు గుర్తింపు:** చంద్రగిరి మండల పరిధిలోని ఏ.రంగంపేట వద్ద గల శ్రీవిద్యానికేతన్ విద్యా సంస్థల వద్ద ఈ నెల 9న మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబుకు చెందిన బౌన్సర్లు దాడికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో బాధిత రిపోర్టర్ ఉమాశంకర్ బౌన్సర్లపై చర్యలు తీసుకోతతవాలని కోరుతూ చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు ప్రారంభించిన సిఐ సుబ్బరామిరెడ్డి దాడికి పాల్పడిన వారిలో 6 మందిని గుర్తించినట్లు తెలిసింది. అయితే ఇప్పటి వరకూ ఎవరికీ ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని సిఐ తెలిపారు.

# చంద్రబాబు పబ్లిసిటీ స్టంట్

>> తీసుకున్నా లేక గతంలో 10 ఏళ్ల లెక్కలు తీసుకున్నా ఏ రాష్ట్రమైనా ఏ దేశమైనా ద్రవ్యోల్బణం వల్ల సహజంగావచ్చే పెరుగుదల వల్ల వృద్ధిచెందుతూ ఉంటుంది. కానీ సంపద సృష్టి ఎప్పుడూ చేయని బాబు, ఎప్పుడూ ప్రభుత్వ ఆస్తులను అమ్మేసి సంపద ఆవిరిచేసి ఈ బాబు. ఆ పెరుగుదల తన వల్లే అని చెప్పుకుంటూ ఉంటారు.అందుకే ఈ మోసగాడిని మాత్రమే 420అని అంటారని జగన్ అన్నారు.

# భారత్‌కు ముప్పుతెచ్చే శక్తులను అనుమతించం

>> భారత్‌కూడా ఆందోళన వ్యక్తంచేసింది. తమ ప్రాదేశిక ప్రాంతాన్ని భారత రక్షణకు ప్రశ్నార్థకంగా మారనీయబోమని శ్రీలంక అధ్యక్షుడు స్పష్టంచేసారు. చైనా హిందూమహాసముద్రంలో తన కార్యకలాపాలను ముమ్మరంచేస్తున్నవేళ శ్రీలంక అధినేత చేసిన ప్రకటన రెండుదేశాలమధ్య దౌత్యబంధం మరింత పటిష్టంచేసినట్లయింది. చైనా తన 100 కోట్ల డాలర్లరుణాన్ని దశలవారీగా తీర్చుకునేందు కువీలుగా హంబన్‌తొట్టయి ఓడరేవును 99 ఏళ్లకు లీజుకు తీసుకున్న సంగతి తెలతిసిందే. తదనంతరం వెనువెంటనే డ్రాగన్ తన కార్యకలాపాలుప్రారంభించింది. అనేక సందర్భాల్లో తమ శాటిలైట్, బాలిస్టిక్ క్షిపణి ట్రాకింగ్ నౌక యువాన్‌వాంగ్5ను హంబన్‌తొట్టై రేవులో మొహరించింది. ఈ ప్రాంతం భారత్‌కుఅత్యంత సమీపంలో ఉండటంతోపాటు భారతరక్షణ వ్యవస్థను మొత్తం ఈ నిఘా నౌక పసిగట్టే ప్రమాదం ఏర్పడింది. ఎక్కడెక్కడ స్థావరాలున్నాయో కూడా ఈ నౌకలోని శాటిలైట్‌సమాచారం సేకరిస్తుందని తెలియడంతో భారత్ వెంటనే తనఅభ్యంతరాలను లేవదీసింది. మొదట భారత్ వ్యతిరేకించడంతో నిలిపివేసిన శ్రీలంక తర్వాత కొంత మెత్తబడటంతో అప్పటినుంచి ,చైనా నిఘానౌకలు శ్రీలంక జలాల్లో తరచూ తిరుగాడుతూ కనిపించాయి. విదేశీ శాటిలైట్లు, వైమానిక ఆస్తులు, క్షిపణి వ్యవస్థలను మొత్తం ఈనౌకలోని శాటిలైట్‌వ్యవస్థ పసిగడుతుంది.సాలీనా పదికోట్ల డాలర్లుచెల్లించేవిధంగా చైనాకు శ్రీలంక 1.7 బిలియన్ డాలర్ల రుణాన్ని చెల్లించాల్సి ఉంది. అందుకుప్రతిగా ఓడరేవును అభివృద్ధిచేస్తామన్న సాకుతో హంబన్‌తొట్టైను 99 ఏళ్లకు లీజుతీసుకుంది. ఈ విషమై తరచూ భారత్ తన అభ్యంతరాలు వ్యక్తం చేస్తూనే ఉంది. ఇపుడు న్యూఢిల్లీకి వచ్చిన అనురకుమార దిస్సనాయకే శ్రీలంక వైఖరిని తేటతెల్లంచేయడంతో భారత్ శ్రీలంకలమధ్య మరింత సన్నిహిత సంబంధాలకు తెరతీసింది. అంతేకాకుండా భారత ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలోనే శ్రీలంక అధ్యక్షుడు దిస్సనాయకే ఈ ప్రకటన చేయడం రెండుదేశాలమధ్య ఉన్న లోతైన సంబంధాలకు నిదర్శనంగా ఉంటాయని చెప్పుకోవచ్చు.

# భూమికి అతి సమీపం నుంచి రెండు గ్రహశకలాల పయనం

**న్యూయార్క్, డిసెంబరు 16:** భారీగ్రహశకలాలు రెండు భూమికి అతి సమీపంనుంచి ప్రయాణి స్తున్నట్లు అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా ప్రకటించింది. ఈరెండుకూడా సోమవారం భూమివైపునుంచి అత్యంత సమీపంలో దూసుకువెళ్లాయని వెల్లడించింది. అయితే భూమికి ఎలాంటి ముప్పులేదని శాస్త్రవేత్తలు తెలిపారు. గ్రహశకలాల ట్రాకింగ్, అప్రమత్తత విషయంలో అవగాహన పొందవచ్చని



వివరించారు.భూమికి సమీపంగా వచ్చే రెండు గ్రహశకలాల్లో ఒకటి 2024 ఎక్స్‌వై5 పరిమాణం 71 అడుగులవెడల్పు ఉన్నట్లు తెలిపింది. గంటకు 10,805 మైళ్ల వేగంతో వెళ్లే ఈగ్రహశకలం భూమికి దాదాపు 21,80,000 మైళ్ల దూరంనుంచి ప్రయాణిస్తుందని కూడా తెలిపింది. చంద్రుడి దూరంకంటే 16 రెట్లు ఎక్కువ దూరంనుంచే ఈ గ్రహశకలం వెళ్లినట్లు చెపుతున్నారు. ఇక 2024 ఎక్స్‌వై కంటే 2024 ఎక్స్‌బీ6 గ్రహశకం కొంత చిన్నదని, దీని వ్యాసం 56 అడుగులుగా ఉందని తెలిపింది. గంటకు 14,780 మైళ వేగంతో భూమికి సుమారు 41,50,000 మైళ్ల దూరంనుంచి వెళుతోందని వివరించింది. ఇలాంటి గ్రహశకలాలు సౌర వనయవస్థ ఆరంభానికి సంబం దించినవని సుమారు 4.6 బిలియన్ సంవత్సరాలక్రితమే ఏర్పడినట్లు నాసా వివరించింది. ఇలాంటి వాటిని అధ్యయనంచేయడంవల్ల భూమి మూలాలు, విశ్వం, చరిత్రకు సంబం దించిన వివరాలు తెలుస్తాయని నాసా శాస్త్రవేత్తలు ధీమా వ్యక్తంచేసారు. కాగా భూమికి సమీపంలో ఉన్న వస్తువులను పరనయవేక్షించేందుకు అధునాతన వ్యవస్థలను నాసా వినియోగించుకుంటున్నది.

## వారం - వర్జ్యం

తేది : 17-12-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
విదియ ఉ.10.57
పునర్వసు రా.12.43
వర్జ్యం : మ.12.58-2.32
దు.ఉ.8.51-9.35, 2) రా.10.10-10.54
శుభసమయం : ఉ.7.00-7.30,
సా.4.39-6.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** స్పెక్యులేషన్ జోలికి పోకుండా ఉండటం అన్ని విధాలా మంచిది. పనులు నిదానంగా పూర్తవుతాయి.

**వృషభం :** వృత్తి ఉద్యోగాలలో, వ్యాపారంలో మీకు సమానస్థాయి పోటీగా కొన్ని సంఘటనలు ఎదురుకావచ్చు.

**మిథునం:** అన్ని విషయాలను బాగా ఆలోచించి మొదలుపెట్టడం నిర్ణయించడం మంచిది.

**కర్కాటకం :** డబ్బు లేదా విలువైన వస్తువుల రవాణాలో మెళకువతో సంచరించండి. వాహనయోగం.

**సింహం:** మాతృ సంబంధీయ వర్గీయుల నుండి సహాయ సహకారాలు లభిస్తాయి. ప్రయాణాలు.

**కన్య :** పైరవీలు చేసే వారికి దూరంగా ఉండండి. కృషిలోపం లేకుండా జాగ్రత్తలు వహించండి.

**తుల :** ఎన్నాళ్ళుగానో ముడిపడిని స్థిరాస్థి వ్యవహారంలో మీకనుకూలంగా నిర్ణయం తీసుకోబడుతుంది.

**వృశ్చికం:** వివాహాది శుభకార్యాలకు చేసే ప్రయత్నాలు ఆశాజనకంగా వుంటాయి. సోదరుల కలయిక.

**ధనుస్సు:** మీరు కేంద్రీకరించి తలపెట్టిన ప్రతి పని కార్యరూపం దాలుస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయన్నమాట.

**మకరం:** స్వయం వృత్తిలో ఉన్నవారికి ఉన్న ఫలంగా పెనుమార్పులు జరగకపోయినా అభివృద్ధి క్రమంగా వృద్ధి వుంటుంది.

**కుంభం:** నివసించే గృహము లేదా వ్యాపార స్థలము మొదలైన వాటికి తలపెట్టిన మార్పులకు అనుకూలం.

**మీనం :** కుటుంబంలో తలపెట్టిన శుభకార్య ప్రయత్నాలు సానుకూలపడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 16/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 636457
2nd Prize Rs.7000/- 41645
3rd Prize Rs.3500/-
20761 27853 31646 39520 49125
67230 69107 70093 71360 97173
4th Prize Rs.200/-
1184 1283 1867 2755 3508
4060 4559 6571 7351 7742
5th Prize Rs.100/-
0845 1006 3835 5694 5853
6696 6835 7510 8953 9349
6th Prize Rs.50/-
0054 1999 3509 4939 6751 8687
0111 2150 3526 5174 6816 8799
0267 2234 3626 5201 7059 8854
0342 2417 3661 5216 7203 9038
0584 2617 3706 5241 7284 9130
0603 2671 3717 5290 7357 9193
0644 3002 3749 5356 7397 9514
0729 3067 4055 5378 7426 9543
0806 3121 4082 5968 7471 9634
0889 3123 4208 5969 7897 9757
1096 3185 4213 6001 7907 9765
1106 3226 4218 6288 7986 9810
1134 3303 4239 6331 8138 9893
1175 3318 4304 6402 8323 9910
1197 3357 4425 6498 8470 9941
1441 3394 4633 6716 8501
1611 3494 4890 6743 8649

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 828101
2nd Prize Rs.7000/- 75433
3rd Prize Rs.3500/-
00892 06848 19697 51751 66900
79310 81800 85109 89058 94092
4th Prize Rs.200/-
1205 2132 2267 4110 4457
6881 7516 7875 8567 8875
5th Prize Rs.100/-
0553 2036 4150 5592 5651
6079 6729 7051 9422 9971
6th Prize Rs.50/-
0066 2133 4462 5481 7168 8837
0195 2205 4569 5504 7217 8853
0382 2437 4581 5542 7223 8892
0810 2666 4645 5561 7232 8905
0967 2687 4775 5765 7461 9157
0987 3134 4793 5767 7466 9406
1094 3213 4829 6040 7504 9552
1188 3222 4959 6201 7515 9553
1193 3435 5021 6380 7540 9675
1369 3852 5047 6467 7828 9760
1545 3879 5064 6483 7908 9774
1564 3922 5242 6591 8089 9858
1577 4193 5264 6602 8174 9880
1744 4204 5274 6706 8323 9889
1982 4205 5388 6764 8502 9890
2077 4206 5399 6895 8548
2110 4226 5478 6997 8763

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 196826
2nd Prize Rs.7000/- 47191
3rd Prize Rs.3500/-
12092 15383 33996 39330 53328
58951 60956 77153 83729 99883
4th Prize Rs.200/-
0108 0215 3797 3866 6456
7004 7693 7877 8416 8855
5th Prize Rs.100/-
0318 0804 0865 1046 1245
2133 3633 5175 7311 8864
6th Prize Rs.50/-
0091 1917 3987 5720 7187 9118
0101 1918 4240 5891 7259 9125
0273 2062 4437 5899 7704 9150
0295 2087 4514 5977 7721 9161
0401 2120 4815 6236 7847 9184
0520 2477 4873 6363 8199 9428
0540 2672 5139 6411 8300 9449
0661 2852 5145 6467 8549 9549
0706 2862 5150 6726 8625 9774
1030 3077 5167 6822 8685 9818
1298 3218 5332 6830 8910 9839
1337 3242 5438 6863 8916 9852
1423 3432 5479 6906 8979 9902
1458 3666 5574 7116 8990 9927
1595 3692 5595 7130 9015 9972
1646 3768 5598 7138 9101
1810 3800 5698 7149 9114

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 252890
2nd Prize Rs.7000/- 89503
3rd Prize Rs.3500/-
08094 35482 52458 52946 61697
71282 89680 90354 94558 95043
4th Prize Rs.200/-
0503 1331 1963 3669 3767
3809 7429 7577 7643 9496
5th Prize Rs.100/-
1234 1281 2315 2647 2923
5174 5897 6602 7353 8275
6th Prize Rs.50/-
0469 2243 3997 5554 7015 8648
0514 2313 4090 5615 7170 8719
0563 2464 4153 5621 7402 9075
0716 2468 4310 5642 7562 9111
0764 2479 4477 5665 7654 9184
0773 2506 4498 5831 7767 9189
0922 2548 4523 6079 7779 9252
1005 2561 4542 6125 7851 9407
1020 2862 4702 6367 7868 9591
1052 2908 4968 6385 7873 9603
1477 2910 4976 6395 7986 9658
1704 3009 4996 6433 8035 9841
1810 3115 5005 6438 8183 9844
1829 3174 5278 6462 8277 9896
1830 3461 5305 6583 8360 9960
2098 3560 5415 6868 8397
2150 3904 5484 6920 8581

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 516899
2nd Prize Rs.7000/- 76358
3rd Prize Rs.3500/-
02597 10247 16664 54393 60653
61860 64300 82085 96281 97383
4th Prize Rs.200/-
1237 2767 3010 3693 4085
4389 7549 8136 9545 9988
5th Prize Rs.100/-
0168 1107 2274 3964 4237
5919 6467 6613 7023 7619
6th Prize Rs.50/-
0259 2092 4079 5680 7546 9059
0280 2270 4104 5685 7737 9097
0424 2437 4240 5891 7826 9190
0506 2535 4252 6055 7843 9212
0538 2571 4312 6157 8069 9246
0540 2603 4383 6186 8272 9255
0550 2839 4519 6320 8413 9269
0654 2942 4790 6393 8656 9289
0979 2988 4835 6445 8677 9378
1016 3086 4866 6571 8698 9405
1088 3250 4898 6654 8762 9430
1145 3441 4965 6716 8763 9763
1399 3542 5046 6767 8807 9770
1437 3555 5247 6781 8835 9901
1452 3749 5362 6883 8873 9997
1470 3778 5438 7032 9005
1846 3845 5604 7325 9048

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 492720
2nd Prize Rs.7000/- 68919
3rd Prize Rs.3500/-
03244 03607 48060 65381 69541
86215 87459 91989 93925 97521
4th Prize Rs.200/-
1087 1171 1254 1829 3716
5254 6391 7804 8996 9024
5th Prize Rs.100/-
0787 0862 1264 2016 2701
3480 6060 6457 7896 9650
6th Prize Rs.50/-
0034 1549 3392 4976 6754 8753
0078 2121 3522 4977 6796 8847
0194 2126 3532 5019 6942 9195
0239 2140 3618 5157 6966 9238
0293 2238 3722 5290 7074 9324
0329 2291 3786 5469 7149 9355
0517 2427 3803 5759 7544 9506
0574 2523 3812 5906 7549 9509
0656 2655 3864 6027 7733 9529
0881 2660 3876 6045 7882 9545
0960 2789 3947 6118 8209 9582
0973 2825 4103 6146 8306 9609
1190 2955 4116 6252 8322 9654
1206 3016 4410 6396 8537 9684
1298 3085 4579 6405 8642 9931
1450 3274 4660 6431 8647
1476 3323 4707 6666 8747

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 982548
2nd Prize Rs.7000/- 61400
3rd Prize Rs.3500/-
02789 23425 32021 46707 67832
73438 87852 88617 89316 95869
4th Prize Rs.200/-
0213 0692 1113 3042 5322
5563 5753 6874 7168 8420
5th Prize Rs.100/-
1224 1504 1736 2807 3707
3916 5066 6412 8013 8880
6th Prize Rs.50/-
0156 2406 4380 5249 7006 8628
0172 2817 4418 5293 7075 8640
0174 2855 4432 5338 7318 8761
0187 3046 4438 5440 7498 9333
0358 3093 4707 5518 7539 9427
0538 3106 4736 5742 7554 9440
0698 3178 4765 6118 7603 9488
1014 3352 4851 6150 7610 9503
1016 3375 4862 6269 7634 9552
1173 3490 4863 6281 7709 9622
1385 3840 4985 6282 8045 9644
1756 3900 5027 6320 8221 9664
1810 3932 5049 6434 8344 9693
1966 4067 5144 6479 8377 9784
2181 4241 5153 6687 8434 9800
2195 4281 5205 6767 8440
2216 4306 5243 6860 8456

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 335969
2nd Prize Rs.7000/- 86844
3rd Prize Rs.3500/-
00978 06078 13550 37191 45558
46773 54033 59198 87963 97468
4th Prize Rs.200/-
0170 4461 5014 5336 6320
6487 6500 7506 8021 8335
5th Prize Rs.100/-
0747 1249 4725 6683 7433
8526 8723 9071 9226 9357
6th Prize Rs.50/-
0022 1873 3524 5389 6918 8648
0143 1905 3621 5497 6966 8702
0330 2027 3708 5529 7025 8730
0556 2100 3814 5569 7159 8764
0567 2154 3939 5704 7175 8901
0568 2237 4118 5868 7679 9002
0610 2244 4234 5944 7685 9118
0631 2268 4275 6031 7854 9119
0736 2364 4547 6166 7897 9125
1053 2626 4634 6175 7924 9192
1132 2703 4683 6183 8005 9316
1229 2716 4760 6224 8080 9323
1248 3173 5034 6226 8089 9480
1368 3193 5187 6417 8112 9772
1432 3245 5259 6449 8452 9935
1548 3336 5265 6660 8588
1818 3497 5378 6905 8603

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 743746
2nd Prize Rs.7000/- 32423
3rd Prize Rs.3500/-
04896 15652 16284 34207 37591
41111 64645 80116 91718 92759
4th Prize Rs.200/-
1220 1949 2755 4830 5653
6354 7509 8259 8404 9200
5th Prize Rs.100/-
0226 4160 4395 4799 4891
6407 7114 8185 8521 9404
6th Prize Rs.50/-
0089 2046 3413 5129 6638 8489
0145 2082 3449 5195 6675 8530
0641 2097 3531 5279 6790 8660
0657 2233 3717 5449 7083 8764
0661 2239 3752 5680 7122 8897
0670 2319 3767 5718 7173 9098
0818 2330 3885 5719 7310 9204
0837 2344 3966 5749 7514 9245
0894 2381 4063 5843 7566 9369
1092 2452 4366 5956 7752 9402
1174 2483 4659 6062 7782 9593
1584 2704 4670 6066 7812 9641
1631 2936 4750 6084 7931 9739
1739 2978 4769 6230 7962 9794
1913 3240 4854 6388 8019 9949
2005 3305 4971 6486 8158
2018 3365 5126 6566 8320

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 136615
2nd Prize Rs.7000/- 46639
3rd Prize Rs.3500/-
06507 10892 21484 30895 32808
42217 45538 65323 67770 69587
4th Prize Rs.200/-
1468 1597 3370 4178 5041
5923 8436 8729 9201 9439
5th Prize Rs.100/-
2975 3426 4642 4788 5086
6270 7680 8876 9204 9301
6th Prize Rs.50/-
0160 2324 3984 5646 7319 8530
0234 2383 4092 5722 7345 8703
0362 2396 4131 5752 7353 8747
0535 2406 4221 5879 7372 8784
0650 2513 4261 5937 7440 8900
0850 2594 4554 6075 7457 9168
1205 2623 4621 6099 7533 9312
1365 2839 4740 6108 7589 9366
1400 2901 4775 6111 7620 9454
1401 2949 4871 6152 7781 9501
1442 3086 4982 6251 7861 9509
1451 3187 4990 6307 7913 9626
1668 3292 5091 6436 8010 9731
1821 3440 5118 6465 8225 9748
2018 3604 5154 6730 8233 9756
2123 3667 5423 7161 8290
2200 3860 5522 7240 8382

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 173102
2nd Prize Rs.7000/- 95236
3rd Prize Rs.3500/-
16202 27672 38897 49352 51120
51954 62405 73607 84186 84392
4th Prize Rs.200/-
0102 0348 0469 1271 2513
2689 3620 6331 7642 8987
5th Prize Rs.100/-
0908 1222 1723 2104 5782
5986 6774 7882 8522 9723
6th Prize Rs.50/-
0250 1797 3739 5315 6430 8615
0301 1863 3880 5406 6561 8721
0319 1881 4182 5426 7052 8743
0457 2249 4294 5434 7084 8771
0479 2282 4371 5446 7277 8899
0513 2518 4522 5623 7430 8944
0561 2550 4559 5689 7455 8975
0624 2839 4662 5803 7534 9161
0638 3159 4744 5830 7552 9197
1051 3237 4840 5846 7862 9199
1125 3427 4969 5877 8077 9404
1403 3442 5081 5889 8153 9455
1429 3452 5175 6037 8322 9550
1697 3506 5188 6039 8369 9657
1718 3714 5193 6106 8370 9871
1727 3733 5276 6320 8491
1792 3734 5295 6367 8584

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 859114
2nd Prize Rs.7000/- 61973
3rd Prize Rs.3500/-
15930 26423 37459 48785 59500
59838 61482 72694 83252 83875
4th Prize Rs.200/-
0225 1919 2057 2802 3317
4959 5632 7108 8698 9693
5th Prize Rs.100/-
0132 2038 3485 5723 5847
6044 6840 8328 9243 9412
6th Prize Rs.50/-
0103 2093 4576 5512 6872 8568
0120 2189 4623 5640 6947 8612
0372 2347 4723 5687 7364 8634
0505 2357 4823 5694 7472 8713
1107 2374 4824 5828 7483 8748
1132 2647 4876 5873 7643 8878
1210 2994 4877 5996 7672 8934
1249 3011 4880 6091 7823 9234
1263 3474 4924 6123 7869 9238
1273 3477 5136 6234 7911 9283
1294 3557 5222 6236 8312 9413
1322 4075 5234 6237 8458 9473
1435 4123 5296 6273 8471 9593
1601 4198 5432 6487 8472 9812
1774 4289 5440 6503 8476 9850
1781 4373 5453 6629 8496
1978 4448 5495 6726 8510



## పిఠాపురం ఆసుపత్రిలో ఇక 100పడకలు

### డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధిం** పిఠాపురం నియోజకవర్గ ప్రజల కల నెరవేరిందని . ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు.సోమవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తన నియోజకవర్గంలో ఈ ఆస్పత్రి చేసేందుకు సహకరించిన సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.వాగ్దానాలను ఇవ్వడమే కాకుండా అమలు చేయడం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు.ఇక పిఠాపురం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నారు. దీనికోసం ప్రభుత్వం సోమవారం జీవో ఎంఎస్ 156 నంబరుతో ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పిఠాపురం ఆస్పత్రి సామర్థ్యం పెరగడంతో పాటు ప్రత్యేక సౌకర్యాలు, అదనపు సిబ్బంది రానున్నారు.

ఆసుపత్రిలో సౌకర్యాల కల్పన, వసతుల పెంపు కోసం రూ.38.32 కోట్లను ప్రభుత్వం విడుదల చేస్తుంది. పెంచిన పడకలకు అవసరమైన ప్రత్యేక భవనాలు, ఆపరేషన్ థియేటర్లు, వార్డులు, కావలసిన ప్రత్యేకమైన సౌకర్యాల కల్పనకు ఈ నిధులను వెచ్చిస్తారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా పదిరోజులు సిఫార్సులు చెల్లవు!

## - రాజ్యాంగపరిధిలోని విఐపిలు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు
## - జనవరి 10వతేదీ నుండి 19వరకు వైకుంఠద్వార దర్శనం

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న జనవరిలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తోంది. వైష్ణవాలయాలలో ధనుర్మాసంలో ఏకాదశిఘడియలు వైకుంఠ ఏకాదశిగా అత్యంత పవిత్రంగా భావిస్తారు. జనవరి 10వతేదీ శుక్రవారం నుండి 11న శనివారం వైకుంఠ ద్వాదశి ఘడియలతో బాటు 19వతేదీ ఆదివారం వరకు పవిత్రమైన మోక్షమార్గం "వైకుంఠద్వారం"తెరచి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. ఇందుకు జనవరి 10వతేదీ శుక్రవారం తెల్లవారుజామున శ్రీవారిఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వారాలను ఆగమోక్తంగా ఆలయ అర్చకులు తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగపరిధిలోని ప్రముఖులను, విఐపిలను అనుమతినిస్తారు. ఉదయం 4.30గంటల నుండి సామాన్యభక్తులకు మోక్షమార్గంలో మూలవిరాట్టుతో బాటు వైకుంఠద్వారం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే తిరుమల ఆలయం పరిసరాల్లో శుభ్రం చేసి కొండ ముస్తాబు చేస్తున్నారు. వైకుంఠద్వార దర్శనాలను రానున్న ఏడాదిలో కూడా ప్రముఖులకు హారతి లేని లఘు దర్శనం అమలుచేసి తదనంతరం భక్తులకు మహాలఘు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆన్‌లైన్‌లో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలటిక్కెట్లు విడుదల చేయనున్నారు. సామాన్యభక్తులకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు వీలుగా తిరుపతి,తిరుమలలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనం టోకెన్లు దాదాపు 4.50లక్షల వరకు జారీచేయడానికి కార్యాచరణ రూపొందించారు.

**-జనవరి 10న స్వర్ణరథం, 11న చక్రస్నానం:** పవిత్రమైన దనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలలో జనవరి 10న ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవిసమేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. కాగా 11వతేదీ శనివారం ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

**-ఆ పదిరోజులు సిఫార్సులకు చెక్:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వారం తెరచి ఉంచే పదిరోజులు పాటు సిఫార్సులేఖలు స్వీకరించడం లేదని టిటిడి ఇప్పటికే ప్రకటించింది. తదనుగుణంగా సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తారు. అంతేగాక టిక్కెట్,టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. వైకుంఠ ఏకాదశి(జనవరి 10)రోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు ఉండవని టిటిడి సంచలన ప్రకటన చేసింది. అయితే వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామని తెలిపింది.

# తిరుమల సమాచారం

## నేటి నుండి గోదా తిరుప్పావై ప్రవచనాలు - సుప్రభాతసేవ రద్దు



**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే సుప్రభాతసేవ స్థానంలో ధనుర్మాసంలో గోదా తిరుప్పావై ప్రవచనాలు పారాయణం ఆరంభమయ్యాయి. దీంతో నెలరోజులు పాటు సుప్రభాతసేవ రద్దయ్యింది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ల ప్రవచనంతో ఆలయ అర్చకులు, జీయంగార్లు దేవదేవుడ్ని మేల్కొలుపుతారు. ఆలయంలో సోమవారం వేకువజామున సుప్రభాతసేవ నిర్వహించారు. 17వతేదీ (నేటినుండి) ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేస్తారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ఏకాంతంగా ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు.

తిరుమలలోనే పెద్దజీయంగారి మఠంలో ఉదయం 6గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. 2025 జనవరి 14వరకు తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు.

## 30నుండి అధ్యయనోత్సవాలు

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజుల ముందు దివ్యప్రబంధ అధ్యయనంగా పిలిచే అధ్యయనోత్సవాలు ఈనెల 30వతేదీ సోమవారం నుండి మొదలవుతున్నాయి. రానున్నజనవరి 23వ తేదీ వరకు అధ్యయనోత్సవాలు వైభవంగా జరిపిస్తారు. స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్టిగానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4వేల పాశురాలను 25రోజుల పాటు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేస్తారు.

తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మిగిలిన 10రోజులు రాపత్తుఅని వ్యవహరిస్తారు. 22వరోజున కణ్ణినున్ శిరుత్తాంబు,23వరోజు రామానుజ నూత్రందాది.

24వరోజులు స్వామివారి శాత్తుమొర, 25వరోజు అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

## సేవలు బావున్నాయి - ఛైర్మన్ నాయుడుతో శ్రీవాణి ట్రస్ట్ భక్తులు



**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి పలు రకాలుగా విమానాల్లో తిరుపతికి చేరుకుంటున్న భక్తులకు విమానాశ్రయంలో శ్రీవాణిట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్లు జారీ సేవలు బావున్నాయని పలువురు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి సిఫార్సుతో పనిలేకుండా నేరుగా తిరుపతికి వచ్చే దాతలు, భక్తులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని ప్రయాణీకులు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుతో అభిప్రాయం పంచుకున్నారు. సోమవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయంలోని శ్రీవాణి బ్రేక్ దర్శనాల కౌంటర్‌ను టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తనిఖీ చేశారు. ఇక్కడ సిబ్బంది ప్రయాణీకులకు టిక్కెట్లు జారీచేసే విధానం, వారిపట్ల మెలిగే తీరును గమనించారు. భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, సదుపాయాలను స్వయంగా ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. భక్తులు కూడా సేవలపట్ల సంతోషం చెందారు. రోజువారీగా ఆఫ్‌లైన్‌లో 200 టిక్కెట్లు శ్రీవాణిట్రస్ట్ బ్రేక్ దర్శనాలు జారీచేస్తున్న విషయం తెలిసిందే. ఈ టిక్కెట్లు ఎన్ని అందుకుంటున్నారు, ఎన్ని మిగులుతున్నాయనే వివరాలు రాబట్టారు. సిబ్బంది సేవలపట్ల ఛైర్మన్ నాయుడు అభినందనలు తెలిపారు.

## గౌరమ్మ గ్రామోత్సవం - ధనుర్మాసం ప్రారంభం



ధనుర్మాసం సందర్భంగా పట్టణంలో అమ్మవారి ఊరేగింపు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 16 ప్రభాతవార్త** దక్షి కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ధనుర్మాసం నెల రోజుల పాటు గౌరమ్మను గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది ధనుర్మాసం ప్రారంభం సోమవారం రావటంతో ఎంతో ప్రత్యేకత చోటు చేసుకుంది. అమ్మవారికి ప్రత్యేక ఆలంకారం జరిపారు.బంగారు చీర వజ్రాల కిరీటం అలంకారం జరిపారు. ధనుర్మాసం సందర్భంగా అమ్మవారు గొబ్బెమ్మగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు.అలంకార మండపంలో దేవేరిని కన్నుల పండువగా అలంకరించి బోయిలు మోసుకుంటూ శివయ్య మండపం నుంచి రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ నుంచి వాహనంపై అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. రెండేళ్ల తరువాత గొబ్బెమ్మ పట్టణంలో గ్రామోత్సవం రావటంతో ఇంటింటా నాలుగుమాడావీధుల్లో అమ్మవారికి హారతులందించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవంతోపాటు ఆలయానికి చెందిన ఇన్స్ పెక్టర్లు హాజరయ్యారు . శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలు మార్పు చేసినట్లు ఇఓ వికె సాగర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి వచ్చే నెల 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు. నెల రోజుల పాటు దర్శన వేళలకు సంబంధించి వివరిస్తూ వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవాయిద్యాలు,, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రధమ కాలభికేం,(సేవలుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికేం,(సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం, 10.30గంటలకు ఉచ్చికాల అభికేం, సాయంత్రం 5గంటలకు ప్రదో కాలాభికేం,రాత్రి మంగళవారం, బుధవారం, గురువారం రాత్రి 8.30గంటలకు పళ్ళియార, శుక్ర,శని,ఆది,సోమవారం రాత్రి 9గంటలకు పళ్ళియార కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో టిక్కెట్ల కోసం భక్తుల తోపులాట



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూజలు అభిషేకాలకు సంబంధించి ప్రత్యేక విధానాలున్నాయి.సాధారణంగా ఆలయంలో ఉదయం మూడు కాలాల్లో సాయంత్రం ఒక కాలంలో అభిషేకాలకు భక్తులకు అనుమతిస్తారు. అయితే ధనుర్మాసం అమ్మవారు గొబ్బెమ్మగా గ్రామోత్సవానికి ఉత్సవ విగ్రహం తరలించటంతో మొదటి రెండు కాలాల్లో భక్తులకు అనుమతించకుండా దేవస్థానమే అభిషేకాలు నిర్వహిస్తారు.సోమవారం ధనుర్మాసం ప్రారంభం అయ్యింది. అయితే అభిషేకాలకు సంబంధించి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అవగాహన లేదు. ఆదివారం రాత్రే భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. సోమవారం వేకువ జాము నుంచి అభిషేకాలకు భక్తులు క్యూలైన్లలో నిలబడ్డారు. అయితే మొదటి కాలం 5 గంటలకు రెండవ కాలం 6 గంటలకు దేవస్థానం నిర్వహించి అమ్మవారిని గొబ్బెమ్మగా గ్రామోత్సవానికి తరలించి మూడవ కాలం 10గంటలకు భక్తులకు అనుమతిస్తారు. సోమవారం ఒకే కాలానికి 202 మందిని అనుమతించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం స్వామి అమ్మవార్లకు అభిషేకిస్తే మంచిదని భక్తులు భావిస్తారు.ఈ నేపథ్యంలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు,కర్నాటకల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతారు. అదే ఆదివారం రాత్రి పొరుగు రాష్ట్రాల నుంచి అభిషేకాలకు తరలి వచ్చారు. అయితే టిక్కెట్లు కౌంటర్ వద్ద పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. గంటల కొద్ది క్యూలైన్లలో నిలబడ్డ జనం సహనం ఒక్కసారిగా నశించింది.టిక్కెట్ల కోసం క్యూలైన్లలో తోసులాడుకున్నారు.తొక్కిసలాట చోటు చేసుకుంది. భక్తుల్లో సహనం లేక పోవటం కౌంటర్ సిబ్బంది వత్తిడి తట్టుకోలేక పోయారు. మళ్ళీ అభిషేకం టిక్కెట్లు దొరుకుతాయో లేదో అనే తొందరపాటు క్యూలైన్లో అడ్డంగా ఎదురుగా దూరటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.స్వామి వారి అభిషేకం టిక్కెట్లు అవకాశం వస్తుందో లేదో అని భక్తులు సంయమనం కొల్పోయారు.

అయితే వచ్చిన ప్రతి ఒక్కరికి అభిషేకం భాగ్యం కల్పించుటకు 202 టిక్కెట్లు జారి చేసారు.అయితే అభిషేకాన్ని రన్నింగ్ క్యూ ద్వారా దర్శించుకునే కల్పించారు.



## మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ 19కి వాయిదా

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ ఈనెల 19కి వాయిదా పడింది. 185 టన్నుల రేషన్ బియ్యాన్ని మాయం చేశారనే అభియోగాలపై పేర్ని నాని సతీమణి జయసుధపై మచిలీపట్నం (బందరు) తాలుకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ ఆమె గత శుక్రవారం జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌ను తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టుకు జిల్లా జడ్జి బదిలీ చేశారు. కాగా, నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం పోలీసుల నుంచి సీడీ ఫైల్ రాకపోవటంతో విచారణను ఈనె 19కి వాయిదా వేసింది. అయితే గత వారం రోజులుగా పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ఆయన కుటుంబ సభ్యుల కోసం బందరు పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నాని సన్నిహితుల కాల్ డేటాను సైతం పోలీసులు పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.

## శ్రీవారి కౌంటర్‌ని సందర్శించిన టిటిడి ఛైర్మన్

**రేణిగుంట, డిసెంబరు 16 ప్రభాతవార్త:** రేణిగుంట(తిరుపతి) అంతర్జాతీయ విమానాశ్రయంలో శ్రీవారి దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటు చేసిన శ్రీవాణి టికెట్ కౌంటర్‌ని సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్.నాయుడు సందర్శించారు. కౌంటర్‌లో టికెట్లు ఇస్తున్న పరిస్థితులను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పైరవీలకు ఆస్కారం లేకుండా భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. క్యూలైన్‌లో టికెట్ల కోసం నిలబడి ఉన్న భక్తులతో కొద్దిసేపు చర్చించారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో తిరుమల బయలుదేరి వెళ్లారు.

## రాష్ట్ర వ్యాప్తంగా విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా పటిష్ట చర్యలు : మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆయా జిల్లాల్లో పండే పంటల అనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ఉదయం ఏపి సీడ్స్, మార్క్ఫెడ్, ఏపి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపి సీడ్స్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు రాయితీపై అందించే అవకాశాలు మరింత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో మెగా సీడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రదేశాల్లో 750 ఎకరాల్లో అందుబాటులో ఉన్నవిత్తన ఉత్పత్తి క్షేత్రాలను నూరు శాతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు, తృణధాన్యాలు సాగు, వినియోగం పెంచే విధంగా విత్తన దశ నుంచే రాయితీ అందించేందుకు, సాగు ప్రోత్సహించేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 35 రాయితీపై గోదాములు అద్దెకు ఇచ్చి గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత విక్రయించే వెసులుబాటు కల్పించాలని, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గోదాములు నూరు శాతం ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని, గోదాముల మరమ్మతులు, అవసరమైన సిబ్బంది నియామకానికి తక్షణ చర్యలు చేపట్టి కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రాయితీపై రైతులకు పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలు అందించి, భూసారం పెంపు, నాణ్యమైన దిగుబడి వృద్ధికి కృషి చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను అవగాహన కల్పించి నూరు శాతం సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎరువులు అవసరం మేరకు సరఫరా చేసి రైతులకు ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని మార్క్ఫెడ్ అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఎరువులు నల్లబజారులో అధిక ధరలకు విక్రయించే పరిస్థితి ఉండకూడదని, సహకార సంఘాల్లో ఎరువులు అవసరం మేరకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, మార్క్ఫెడ్ ఎండీ మంజీర్ జిలానీ సమాన్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ సురేష్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం సభకు మంత్రి కొల్లు రవీంద్రను ఆహ్వానించిన నిర్వాహకులు



హైందవ శంఖారావం సభకు మంత్రి కొల్లు రవీంద్రను ఆహ్వానిస్తున్న నిర్వాహకులు

**విజయవాడ డిసెంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవాలయాలు, దేవాదాయ శాఖలో హైందవులను మాత్రమే నియమించాలంటూ చేపట్టిన హైందవ శంఖారావం సభకు రావాల్సిందిగా మంత్రి కొల్లు రవీంద్రను నిర్వాహకులు ఆహ్వానించారు. జనవరి 5 వ తేదీన విజయవాడలో నిర్వ హించనున్నట్లు తెలిపారు. హైందవ సంప్రదాయాలను, సంస్కృతిని గౌరవించి సమస్యలను పరిష్కరిం చాలనే లక్ష్యంతో కార్యక్రమం తలపెట్టినట్లు వివ రించారు. ఈ సదస్సు హాజరయ్యేందుకు మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలత వ్యక్తం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.అన్ని వర్గాలకు చెందిన వారిని హైందవ శంఖారావం సభకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## సిడాప్ సిఇఒగా పాలడుగు నారాయణ స్వామి



**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన, వ్యాపార అభివృద్ధి సంస్థ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఎపి సీడాప్) ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా పాలడుగు నారాయణ స్వామి బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ప్రాంగణంలోని నందమూరి తారక రామారావు పరిపాలనాభవనంలోని సిడాప్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. 2022 నవంబరు నుండి రాజ్ భవన్‌లో గవర్నర్ ఉప కార్యదర్శిగా నారాయణ స్వామి వ్యవహరిస్తున్నారు. మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని నైపుణ్యాభివృద్ధి, శిక్షణా విభాగంలో అంతర్భాగంగా ఉన్న సిడాప్, గ్రామీణ యువతకు అవసరమైన ఉద్యోగ శిక్షణను అందించి వారి ఉపాధికి మార్గం చూపుతోంది. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను నిర్వర్తించి గణనీయంగా యువత ఉపాధిని పొందగలిగేలా ప్రయత్నిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నైపుణ్యాభివృద్ధికి గణనీయంగా నిధులు తీసుకువచ్చే క్రమంలో తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి, 2012 బ్యాచ్ గ్రూప్ 1 అధికారిగా దశాబ్దానికి పైగా అంకితభావంతో నారాయణ స్వామి సేవలు అందిస్తుండగా, అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా తన వృత్తిని ప్రారంభించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అనంతపురం డివిజన్‌లో 2020 మే నుండి 2021 జూన్ వరకు, మైలవరం, విజయవాడ డివిజన్లలో 2021 జూలై నుండి 2022 నవంబర్ వరకు పనిచేసారు. అనంతపురం నంద్యాల, చిత్తూరు యూనిట్‌లలో ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్, కడపలో అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డిస్టిలరీ అధికారిగా పనిచేసారు. నారాయణ స్వామి అందించిన అసాధారణ సేవలకు గాను అనేక అవార్డులను అందిపుచ్చుకున్నారు. 2016లో చిత్తూరు జిల్లా కలెక్టర్ నుండి కమెండేషన్ సర్టిఫికేట్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కమిషనర్ నుండి 2021, 2022లలో మెరిటోరియస్ సర్టిఫికేట్ పొందారు. విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును నియంత్రించేందుకు ఇతోధికంగా సేవలు అందించిన పాలడుగు నారాయణ స్వామి ప్రభుత్వం నుండి ప్రశంసలు అందుకున్నారు.

## డిసెంబర్ 2026 నాటికి రాష్ట్రంలో రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులు

### రోడ్డు రవాణా శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి



టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశంలో మంత్రి బిసి జనార్ధనరెడ్డి

**విజయవాడ, డిసెంబరు 16,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలోని జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పెండింగ్ సమస్యలను పరిష్కరించుకుని, ఆయా ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలోని ఆర్అండ్ బీ శాఖ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారులు, రైల్వే, అటవీ, రెవెన్యూ, గనుల శాఖ ఉన్నతాధికారులతో నేడు టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సమీక్షా సమావేశంలో ఆర్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, గనుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, వి. రామచంద్ర, శేష కుమార్, దివి మాధవి సుకన్య దిని , రాకేష్ కుమార్ పార్వతీశం దీప, అటవీ శాఖ కన్సర్వేటివ్ ఆఫీసర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.రాష్టంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులు (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కేంద్ర రోడ్లు, రవాణా, హైవే మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో), రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పనులు వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో టాస్క్ ఫోర్స్ కమిటీ చర్చించడం జరిగింది. ఒక నిర్ణీత కాల వ్యవధిని పెట్టుకుని ఆయా ప్రాజెక్టుల పనులు సకాలంలో ప్రారంభించి, పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రచించుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా ఈ సమావేశంలో నేషనల్ హైవేలు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ క్లియరెన్స్, నిధులు విడుదల, అలైన్ మెంట్ మార్పులు, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఆయా శాఖల మధ్య సమన్వయం వంటి సమస్యల పరిష్కారానికి మంత్రి ఆధ్వర్యంలోని టాస్క్ ఫోర్స్ కమిటీ పలు కీలక సూచనలు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు జాతీయ రహదారులకు సంబంధించి అన్ని పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి.. 2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నేషనల్ హైవే పనులను పూర్తి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.

వార్త

మూర్ఖుని హృదయం నాలుక మీద ఉంటుంది, వివేకవంతుని నాలుక హృదయంలో ఉంటుంది.

-ఫ్రాంక్లిన్

# తెలుగును నిర్లక్ష్యం చేయెద్దు

తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కడుపు చించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం, అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటే ఆవేదన కలగకతప్పదు. తెలుగు ప్రజల ప్రతినిధులమని, గొప్పలు చెప్పుకుంటున్న నేతలు మరొకపక్క తెలుగు భాష నిరాదరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఎక్కడో ఉన్న పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తెలుగుభాషను గుర్తించి ఆ రాష్ట్రంలో తెలుగు వారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లునాలుగేళ్ల క్రితమే ప్రకటించి ప్రోత్సహిస్తున్నది. ఇలా చేయడంవెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శలున్నా తెలుగు భాషకు అలాగుర్తింపు ఇవ్వడం ప్రతి తెలుగువారు సంతోషించదగ్గ పరిణామమే.దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా ఎంతోమంది తెలుగువారు ఉన్నారు. కానీ తెలుగుభాష ప్రాముఖ్యత, మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశభాషల్లో ప్రథమ స్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011 నాటికి 8.3శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకుంది. అప్పట్లో 7.19 శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగుభాష మూడోస్థానంలో ఉండేది. కానీ 2011 నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య 6.93 శాతానికి పడిపోవడంతో మూడోస్థానాన్ని మరాఠీ భాష దగ్గించుకున్నది. 2001లో 6.99 శాతం ఉన్న మరాఠీ భాష 2011 నాటికి 7.09 శాతానికి పెరిగింది. ఫలితంగా తెలుగు నాలుగో స్థానానికి చేరుకుంది. ఇక ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గుతుండడం ఆవేదన కలిగిస్తున్నది. తెలుగు భాషకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లో తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు. అది వాస్తవమే. అభివృద్ధివైపు పురుగులీడాల్సిందే. అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవాల్సిందే. మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రస్థానం ఇవ్వడం నిజంగా క్షమించరాని నేరం. తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరుగుతున్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ప్రభుత్వాలు కూడా ఇంగ్లీషు భాషను ప్రోత్సహిస్తున్నాయి. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో చిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామూషీగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. అలాని తెలుగును ప్రోత్సహించేందుకు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. మనస్ఫూర్తిగా చేస్తున్నారా అనేదే ప్రశ్న. ఎన్నో చట్టాలు చేశారు. తెలుగు భాష అమలుకు ఎన్నో నిబంధనలను విధించారు. వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. పేరుకు అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేశారు. విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లోనూ రెండు అధికార భాషా సంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారంకట్టబెట్టలేదు. అప్పటికీ రాష్ట్రస్థాయి కార్యాలయాల్లోనే కాదు జిల్లాస్థాయిలోనూ, మండల స్థాయిలోనూ ఉత్తరప్రత్యుత్తరాలు ఆంగ్లంలోనే జరుగుతున్నాయి. పట్టించుకునేవారే లేరు. వాస్తవంగా తెలుగు భాషకు ఎంతో సుదీర్ఘమైన చరిత్ర ఉంది. క్రీ.పూ.నాటికే తెలుగుభాష ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. క్రీ.పూ 200 సంవత్సరాల నుంచి తెలుగు ఉనికిని చాటే శాసనాలు ఎన్నో ఉన్నాయి. ఏ కోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేలకుపైగా చరిత్ర ఉన్నట్లు వెల్లడవుతున్నది. భారతదేశం నుంచి అరబ్‌లు, అప్ఘాన్‌లు, ఫ్రెంచ్, డచ్, బ్రిటిష్ తదితర విదేశీయుల ద్వారా అనంతమైన భారతీయ సంపద విదేశాలకు తరలిపోయింది. ఈ సంపదతోపాటు సాహిత్యానికి సంబంధించిన అనేక విషయాలు మరుగునపడిపోయాయి. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కూడా తెలుగుభాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు. తెలుగుభాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని పాలకులు చెప్తున్న మాటలకు వాస్తవంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న కార్యక్రమాలకు పొంతన లేకుండాపోతున్నది.ప్రపంచ తెలుగు మహాసభలు కూడా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాయి. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యానికి సామాన్యులు సైతం ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడం లేదు. ఇటు అభివృద్ధి పైన, అటు శాంతి భద్రతలపైన ఈ ప్రభావం పడుతున్నది. పోలీసు స్టేషన్‌లో నమోదు అవుతున్న కేసుల్లో, న్యాయస్థానాల్లో వాదనలు, ప్రతివాదనలు చివరకు తీర్పులు కూడా ఆంగ్లంలోనే ఉండడంతో అది బాధితులకు అర్థం కాక ఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ప్రభుత్వ విభాగాల్లో తెలుగు రాష్ట్రాల్లో ఇంగ్లీషు వాడడం వల్ల ఎన్నో వైఫల్యాలు జరుగుతున్నా యి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమ లుకు చిత్తశుద్ధితో కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసిన వారవుతారు. సదస్సులు, ప్రపంచ మహాసభ లంటూ పెద్దఎత్తున కార్యక్రమాలు చేయడం కాదు తెలుగు అమలుకు పాలకులు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.




ఎల్లెన్‌గ్లాస్గో

మనకు ఉన్న సంపదతో సంతృప్తి పడటం ఉత్తమం. మనకి ఉన్న జ్ఞానం సరిపోతుందనుకోవడం అజ్ఞానం.



సర్వేపల్లి రాధాకృష్ణన్

# ప్రజావాక్కు



## మోసం చేస్తున్నది ఎవరు?

గతంలో మూడు చట్టాలనుతెచ్చిన బిజెపిరైతులను నానా బాధలు పెట్టింది. రైతుల పట్ల మొండివైఖరిని ప్రదర్శించింది. ముప్పుతిప్పలు పెట్టింది. ఇక తప్పనిసరి పరిస్థితులలో మూడు చట్టాలను రద్దు చేసింది. ఆ సమయంలో రైతులకి ఎన్నో హామీలను ఇచ్చింది. అయితే ఆ హామీలు ఇంతవరకు నెరవేర్చలేదు. ఇప్పుడు రైతులు మరోసారి ఆందోళన బాటపట్టారు. తమ డిమాండ్ల సాధన కోసం అయినా ప్రభుత్వం వారిపై కనికరం చూపడం లేదు. టియర్ గ్యాస్, లాఠీచార్జీ చేయిస్తూ గతంలోలానే ప్రవర్తిస్తోంది. రైతాంగాన్ని విమర్శించాలని చూస్తోంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## కార్యాచరణకు నోచుకోని ప్రతిపాదనలు

దేశ రాజధానిఢిల్లీలో వాయు కాలుష్యం పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది.దానితో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వివరాల ప్రకారం, ఢిల్లీలోని 38 మానిటరింగ్ స్టేషన్లలో తొమ్మిదిలో ఏక్యూఐస్థాయిలు తీవ్రమైన స్థాయిలో ఉన్నాయి. పొలాల్ని శుభ్రం చెయ్యడానికి వారి ముందున్న సులభమైన, చౌకైన మార్గం గడ్డిని తగలబెట్టడమే. గడ్డిని తగలబెట్టకుండా ఆపేందుకు రైతులకు ఆర్థికపరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని, యంత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాలు రకరకాల ప్రతిపాదనలు తెరపైకి తెచ్చాయి. అయితే ఇవేమీ కార్యాచరణకు నోచుకోలేదు.

-సి.హెచ్.ప్రతాప్. కోటి వీధి, శ్రీకాకుళం

## రైలు ప్రమాదాలను నివారించాలి

**భారత** దేశంలో మానవ వాణిజ్యానికి సంబంధించిన రవాణా రైలుద్వారానే జరుగుతుంది. ఈ మధ్య కాలంలో రైలు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీంతో ఎక్కువగా ప్రాణ ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ నిరంతరంపర్యవేక్షిస్తూ అక్కడక్కడా మరమ్మతులు చేస్తూ ముందుకు పోవాలని కోరుతూ గతంలో జరిగిన ప్రమాదాల్లాంటివి పునరావృతం కాకుండా చూడాలి. రైలు ప్రమాదాల నివారణకు ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితాలు మాత్రం దక్కడం లేదు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి.

-ఎమ్. సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## ఆలోచించి విమర్శలు చేయాలి

**మహారాష్ట్రలో** కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఎంవివి ఓటమికి తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యులంటూ కొందరుఅంటున్నారు. ఈఓటమితో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిక్కులు పెనుమార్పులు సంభవించటం అనివార్యమనే వారే అంటున్నారు. ఇలా అనటం వీరికి కొత్తేమీకాదు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో ఓటమి చెందినా తెలంగాణ ముఖ్యమంత్రిని ఆయన ఆరుగ్యారంటీలను విమర్శించడం మామూలే. నిజానికి ఎక్కడో మహారాష్ట్రలో కాంగ్రెస్‌పార్టీ ఓడిపోతే అందుకు ముఖ్యమంత్రిబాధ్యులెలా అవుతారు? ఆలోచించి విమర్శలు చేయాలి.

-మిథునం, హైదరాబాద్

## అసూయ ద్వేషాలు

**కార్యాలయాలు,** ఖార్కానాలు, వ్యాపార సంస్థల వంటి పని ప్రదేశాలలో బాగాకష్టపడుతూ పేరు తెచ్చుకుంటున్న ఉద్యోగిపై సహోద్యోగులు కుట్రలు, కుతంత్రాలు పన్నుతూ ఆ ఉద్యోగికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నిస్తుంటారు. రావలసిన ప్రమోషన్‌తోపాటు చేస్తున్న ఉద్యోగాన్నీ పోగొట్టుకునే పరిస్థితులు కల్పిస్తుంటారు. అలానే విద్యాలయాల్లోను ఇలాంటి ప్రబుద్ధుల కారణంగా తెలివైన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతుంటారు. ఇక వర్తమాన రాజకీయాలు ఇలానే ఉన్నాయి. ఈ రంగంలో పనిచేస్తున్నవారు ముఖ్యంగా అధికారంలో ఉన్నవారు ఎదుర్కొనే కష్టాలు అన్నీఇన్నీ కావు. అడుగడుగునా అన్నీ పరీక్షలు ఎదురవుతుంటాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అంతా కల్తీమయం

**నేడు** ఏది చూసినా కల్తీమయమే. శీతల పానీయాలు, పచ్చళ్లు, పాలు, నీళ్లు,నెయ్యి, నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, మిఠాయిలు, ఆహార పదార్థాలు, అన్నిటిలోను కల్తీయే. ముఖ్యంగా మనం తినే వివిధ పదార్థాలలో కల్తీ బాగా జరుగుతుంది. అధిక లాభాలకు ఆశపడి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే రసాయనాలు, నాసిరకం వస్తువులు కలిపి కొందరు వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. కొన్నిచోట్ల తక్కువ ధరకే టిఫిన్లు, ఆహారం లభిస్తుండడంతో వాటిని తిని ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొన్ని పేరున్న హోటళ్లు, రెస్టారెంట్‌లు సైతం ఆహారం కల్తీ చేస్తుండడం శోచనీయం. కాబట్టి ప్రజలు కల్తీ బారినపడకుండా జాగురూకతతో ఉండాలి. కల్తీ జరగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

మన వివి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భూసేకరణ ఎందుకు వివాదంగా మారుతోంది?

**పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తితో, శాంతి, సుస్థిరతలతో కూడిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పరిశ్రమల, ప్రాజెక్టుల స్థాపనకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను విజయవంతం చేయడానికి రాజకీయాల కతీతంగా అధికార, విపక్షమనే తేడా లేకుండా అన్ని రాజకీయ పార్టీలు చేయూతనివ్వడంతో పాటు ఓ ఎకరా రెండెకరాల భూమిపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న దళిత,గిరిజన రైతులకు సమగ్రమైన నష్టపరిహార ప్యాకేజీని అందించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి కోసం భూమితో వారికుండే పేగు బంధాన్ని త్యాగం చేసేలా ప్రోత్సహిస్తూ రాష్ట్ర పురోభివృద్ధికి ఊపిరులూదుతాయో లేదో రాబోయే కాలమే తేల్చి చెప్పాల్సి వుంది.**



డాక్టర్ నీలం సంపత్

ప్రజల సంక్షేమం రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేసే భూసేకరణ ఎందుకు వివాదంగా మారుతోంది ?ప్రజాస్వామ్య ప్రభుత్వాలు విశాలమైన ప్రజల హితం కోసం అనేక అభివృద్ధి పథకాల అమలులో భాగంగా విద్యా, వైద్య పారిశ్రామిక, వైజ్ఞానిక, పరిశోధనా సంస్థల స్థాపన కోసం, వివిధ రకాల నీటి పారుదల ప్రాజెక్టుల రహదారుల నిర్మాణం, విస్తరణ కోసం పెద్ద మొత్తంలో భూసేకరణకు పూనుకోవడం బహిరంగ రహస్యమే. ఇలాంటి అనేక రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల అమలులో భాగంగా అనువైన భూములు ప్రభుత్వం దగ్గర అందుబాటులో వుంటే నామమాత్రపు ధరలకే సదరు సంస్థల యాజమాన్యాలకు సమకూర్చుతూ వస్తుండడం ప్రభుత్వ విధానాల్లో భాగమే. ఒక వేళ ప్రభుత్వం దగ్గర అలాంటి భూములు అందుబాటులో లేనప్పుడు అనివార్యంగా భూసేకరణ పర్యావరణ పరిరక్షణ సంబంధిత చట్టాల నియమాలకు లోబడి ప్రజల దగ్గరనుండి వారికి సముచితమైన ధరను చెల్లించి కొనుగోలు చేయడం ఓ ఆనవాయితీగాకొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే.ఈ ప్రక్రియ కొత్తగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జరిగింది కాదు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాదు దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఈ విధానమే కొనసాగుతున్న వైనం లోకవిదితమే. భూసేకరణ జరిగే ప్రాంతాలలో పరిశ్రమల మూలాన వందల, వేలసంఖ్యలో ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన జరిగి తద్వార ఆ ప్రాంత పురోభివృద్ధి జరిగే అవకాశాలు పెరుగుతాయనేది నిర్వివాదాంశమే. ఐతే సదరు అభివృద్ధి అనే నాణేనికి మరోవైపుగా ఒకవేళ సదరు పారిశ్రామిక సంస్థల ద్వారా సృష్టించబడే కాలుష్యంమూలంగా ప్రజల ఆరోగ్యానికి ప్రమాదమేర్పడే పరిస్థితులున్నప్పుడు పర్యావరణ పరిరక్షణ చట్ట నిబంధనలకు అనుగుణంగా ఆ ప్రాంతంలో సదరు పరిశ్రమ స్థాపన పట్ల ఆ ప్రాంత ప్రజల అభిప్రాయసేకరణ జరపాల్సిందే. కాలుష్య కారక ఫ్యాక్టరీల స్థాపనను వ్యతిరేకిస్తున్న ప్రజలు ప్రభుత్వం చేత నిర్వహించబడే సదరు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలకు హాజరై ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను తెలియ జేసే వెసులుబాటును చట్టమే కల్పిస్తోంది. మధ్య తరహా, భారీ నీటి పారుదల ప్రాజెక్టులనిర్మాణ సందర్భాలలోనూ ముంపు గ్రామాల ప్రజల భూముల సమస్య, వారికి సముచిత పరిహారంతోపునరావాస ప్యాకేజీలను ప్రకటించడం ప్రభుత్వాలు అనివార్యంగా చేయాల్సిందే. ఒకవేళ సదరు ప్యాకేజీలు సంతృప్తికరంగా లేనప్పుడు బాధితులు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేయడం ద్వారా ఆశించిన ప్రయోజనాలను పొందనప్పుడు న్యాయ స్థానాలను ఆశ్రయించడం పరిపాటిగా కొనసాగుతోంది. ప్రజాభిప్రాయ సేకరణ గతంలో అనేక సార్లు జరిగింది! గత ప్రభుత్వ పరిభాషలో చెప్పాలంటే 2014లో స్వతంత్ర తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించబడి స్వయం పాలనలో బంగారు తెలంగాణగా రూపాంతరం చెందే క్రమంలో తొమ్మిదన్నర సంవత్సరాల ఆ ప్రభుత్వ పాలనలో కాళేశ్వరం లాంటి ఎత్తిపోతల ప్రాజెక్ట్ తోపాటు, కొండ పోచమ్మ, మల్లన్నసాగర్ లాంటి రిజర్వాయర్ల నిర్మాణంలో వందల, వేల సంఖ్యలో చిన్న, చిన్న రైతుల భూమిని విశాలమైన ప్రజలహితం కోసం ప్రభుత్వం సేకరించినప్పుడు కూడా ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. అంతటితో ఆగకుండా హైదరాబాద్ నగరాన్ని ఔషధనగరిగా మార్చడం కోసం వేలాది ఎకరాల భూములను ఫార్మా పరిశ్రమకు ధారాదత్తం చేయడంతో పాటు సదరు పరిశ్రమను ప్రపంచ స్థాయి పరిశ్రమగా అభివృద్ధి చేస్తున్నారంటూ ఓ ఫార్మాపరిశ్రమ అధినేతను రాజ్యసభ సభ్యుడిగా, తిరుమల తిరుపతి దేవస్థాన సభ్యుడిగా నియమించి గౌరవించడం గమనార్హం. ఇవి కాకుండా ఉమ్మడి కరీంనగర్,



నల్గొండ, మహబూబ్ నగర్,రంగారెడ్డి, వికారాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇథనాల్ ఫ్యాక్టరీల స్థాపనను వ్యతిరేకిస్తున్న ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ వ్యతిరేకతను విస్పష్టంగా తెలియ జేసిన ఘటనలు అనేకం. నిన్న గాక మొన్న నల్లమల అడవుల్లో దేశ రక్షణ శాఖ రాడార్ కేంద్రాన్ని స్థాపించబోయే క్రమంలో వేల సంఖ్యలో వృక్ష సంపద విధ్వంసానికి గురై పర్యావరణానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తోందనే భావనతో పర్యావరణ పరిరక్షణ ఉద్యమ కారులు, హక్కుల కార్యకర్తలు సైతం ప్రజాభిప్రాయ సేకరణలో పాలుపంచుకుని తమ నిరసనను తెలియజేశారు. నిజానికి వామపక్ష తీవ్రవాద ప్రాబల్యం అధికంగా ఉన్న ప్రాంతాల లోనూ పౌర హక్కుల ఉద్యమకారులు ప్రజల పక్షాన నిలబడి నిరసనను తెలియ జేయడమే కాకుండ నష్టపోతున్న రైతులకు మరింత ఆకర్షణీయమైన పరిహారం చెల్లించాల్సిందేనని, అదే విధంగా పునరావాస ప్యాకేజీలో భాగంగా వారికి మరోచోట భూములను కొని ఇవ్వాల్సిందేనంటూ డిమాండ్ చేసిన సంఘటనలు అనేకం. ఐతే నిరసనల సందర్భంగా నల్ల బ్యాడ్జీలను ధరించడం, ఆమరణ లేదా రిలే నిరాహారదీక్ష లను చేపట్టడం ప్రజాస్వామ్యంలో ఓ స్థిరమైన సాంప్రదాయమే. నిర్మల్‌జిల్లా దిలావర్ పూర్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీ స్థాపనను వ్యతిరేకిస్తూ జిల్లాస్థాయి మహిళా అధికారిని ఆరు గంటల పాటు దిగ్బంధించి తమ నిరసనను తెలియ జేయడం జరిగింది. పొరుగున వున్న తెలుగు రాష్ట్రంలో ఆ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రైతులు సుదీర్ఘకాలం పాటు కొనసాగించిన నిరసనోద్యమమే దీనికి సజీవ ఉదాహరణగా అభివర్ణించక తప్పదు. సహజంగా భూమికీ,దాని యజమానులకూ మధ్య పేగు బంధాన్ని మించిన ఓ అనిర్వచనీయమైన అనుబంధం వుంటుందనే సత్యం అందరికీ తెలిసినదే.ఏ కారణాల చేతనైనా ప్రభుత్వం తమ భూములను తమ నుండి తీసుకోవడానికి ప్రయత్నిస్తే సహజంగా రైతులు దాన్ని వ్యతిరేకిస్తారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ జరపడం తన చట్టబద్ధమైన బాధ్యతగా భావిస్తుంది.ఈ క్రమంలోనే లగచర్లలో ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం జరపడానికి ప్రయత్నించిన జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర ముఖ్య భూసేకరణ అధికారుల బృందాన్ని భూ యజమానులు అడ్డుకోవడంతోపాటు వారి అధికారిక వాహనాలపై దాడిచేసిన వైనాన్ని ప్రజలు గమనించిన వైనం బహిరంగ రహస్యమే. భూసేకరణ కోసం భూమిని కోల్పోతున్నామనే ఆవేదనతో, ఆక్రోశంతో దళిత,గిరిజన రైతులు తెలిపిన నిరసన మాత్రమేనని,నిజానికి ఆ సమయంలో ఆ ప్రాంతానికి వచ్చిన అధికారులను తిరిగి పంపించేస్తామని రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు చేసిన బహిరంగ ప్రకటన భూసేకరణ సమస్యను మరింత జటిలం చేస్తోంది. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికోసం అహోరాత్రులు శ్రమిస్తున్న జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర ప్రభుత్వ అధికారులపై రాష్ట్రంలో, దేశంలో, ఎక్కడా, ఎప్పుడూ జరగని విధంగా ఎంతో పాశవికంగా భౌతిక దాడులకు పాల్పడిన వ్యక్తుల చర్యలను రాష్ట్ర ప్రభుత్వ అధికారుల కార్యవర్గం తీవ్రంగా ఖండించడం గమనార్హం. నిజానికి విపక్ష పార్టీలు సైతం తాము అధికారంలో వున్నప్పుడు చేసిన వేలాది ఎకరాల భూసేకరణ ప్రక్రియను ఓసారి గుర్తు తెచ్చుకోవడంతోపాటు తిరిగి తాము మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూసేకరణలో ఇలాంటి సమస్యలను ఎదుర్కోక తప్పదనే సత్యాన్ని గుర్తుంచుకోకతప్పదు. ఈ నేపథ్యంలో అధికార,విపక్ష పార్టీల లక్ష్యం దళిత, గిరిజన రైతుల సంక్షేమమే ఐనప్పుడు చట్టసభల్లో సమగ్ర చర్చల ద్వారా ఇలాంటి సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలే తప్ప భూసేకరణను తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోరాదు. భూసేకరణలో భాగంగా భూములను కోల్పోబోతున్న రైతులను రెచ్చ గొట్టడం ద్వారా ప్రభుత్వ అధికారులపై భౌతిక దాడులకు, హింసకు ప్రోత్సహిస్తూ శాంతి భద్రతల సమస్యను సృష్టించడం అభిలషణీయం కాదనే బుద్ధిజీవుల అభిప్రాయం తో ఏకీభవించక తప్పదు.పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తి తో,శాంతి,సుస్థిరతలతో కూడిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పరిశ్రమల,ప్రాజెక్టుల స్థాపనకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను విజయవంతం చేయడానికి రాజకీయాల కతీతంగా అధికార, విపక్షమనే తేడా లేకుండా అన్ని రాజకీయ పార్టీలు చేయూతనివ్వడంతో పాటు ఓ ఎకరా రెండెకరాల భూమిపై ఆధార పడి జీవనాన్ని కొనసాగిస్తున్న దళిత, గిరిజన రైతుల కు సమగ్రమైన నష్ట పరిహార ప్యాకేజీని అందించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి కోసం భూమితో వారికుండే పేగు బంధాన్ని త్యాగం చేసేలా ప్రోత్సహిస్తూ రాష్ట్ర పురోభివృద్ధికి ఊపిరులూదుతాయో లేదో రాబోయే కాలమే తేల్చి చెప్పాల్సి వుంది. ●

# రాజకీయ వారసత్వానికి చరమగీతం ఎప్పుడు?

బుగ్గన మధుసూదనరెడ్డి

రాజకీయ వారసత్వం అనే ఈ అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా మన ప్రజలంతా ఉద్యమించాలి! ఎందుకంటే తమ వారసులను పెంచి పోషించడంతోనే, వారికి రాజకీయ తర్ఫీదు ఇవ్వడంలోనే కొంతమంది నాయకులకు, పాలకులకు పుణ్యకాలం కాస్త గడిచిపోతుంది. ఇక వీరికి ప్రజలకు సేవ చేయడానికి టైం ఎక్కడిది?తీరిక ఎక్కడి నుంచి వస్తుంది. కాబట్టి ప్రజలు వారసత్వ రాజకీయాలకు అవకాశం ఇవ్వకుండా వాటిని తిప్పి కొట్టాలి.అంటే ఎలక్షన్స్ సందర్భంలో అలా చేసేవారికి ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లో ఓటు వేయరాదు. అలాగే అలా వారసత్వాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దాలనుకునే వారిని ప్రజలు ప్రశ్నించాలి,నిలదీయాలి. ఎందుకంటే ఇలా దేశవ్యాప్తంగా వారసత్వ రాజకీయాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లినంత కాలం ప్రజలకు ఒరిగేదేమి ఉండదు. అనాదిగా ఇలాంటి అనాగరిక వారసత్వ రాజకీయాల మూలాన ఇప్పటికే భారతదేశం అభివృద్ధికి నోచుకోకుండా సగం భ్రష్టుపట్టిపోయింది. ఉదాహరణకు కేంద్ర ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీయే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం, జవహర్ లాల్ నెహ్రు మొదలు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ,రాహుల్ గాంధీ వరకు కూడా ఇలాంటి వారసత్వ రాజకీయ మాయాజాలంలో మన భారతవాణి ఇరుక్కుపోయింది అనేది జగమెరిగిన సత్యం.వాటి నుంచి నేటి వరకు ప్రజలు బయటపడలేకపోవడం అనేది ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఒక పెద్ద బలహీనతగా మారిపోవడం మన ప్రజలు చేసుకున్న ఓ దౌర్భాగ్యస్థితిగా, ఓ దురదృష్టకరమైన పరిణామంగా చెప్పవచ్చు. కాబట్టి ఇప్పటికైనా మన ప్రజలలో జ్ఞానోదయం కలిగి ఈ రాజకీయ వారసత్వానికి తమ ఓటు ద్వారా చరమగీతం పాడకపోతే మాత్రం మనమంతా వెనలుబాటుతనానికి గురై ముమ్ముందు భారీమూల్యం చెల్లించాల్సిన దారుణ పరిస్థితి మనకు ఉత్పన్నం అవ్వడం తథ్యం. కాబట్టి ఆలస్యం అమృతం విషం అంటారే ఆ విధంగా ఇప్పటికైనా అశేష ప్రజానీకమైన మనమందరం ఈనిద్రాణావస్థ నుంచి మేల్కొని ఈ రాజకీయ వారసత్వానికి పాతర వేసేలా చైతన్యమవ్వాలి. లేకపోతే పరిస్థితి చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందలా తయారుఅవుతుంది అనడంలో ఏసందేహంలేదు. ఏదిఏమైన సుదీర్ఘ కాలంగా మన భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న ఈ రాజకీయ వారసత్వం అనే మహమ్మారిని, రుగ్మతను రూపుమాపకపోతే మాత్రం మన ప్రజానీకానికి ఇక భవిష్యత్ అనేది ఒక శూన్యంగా, ప్రశ్నార్థకంగా మారిపోవడం తథ్యం. ఏమైనా అలాంటి దయనీయ పరిస్థితి మన భారతదేశ ప్రజానీకానికి తలెత్తకుండా ఉండాలంటే మాత్రం యావత్ ప్రజానీకం ఒకేత్రాటిపై నిలిచి ముక్తకంఠంతో ఈ వారసత్వ రాజకీయాల వాసన కూడా తగలకుండా ప్రతిఘటించాలి. అందుకు చెయ్యి చెయ్యికలిపి ఈవారసత్వ రాజకీయాలను తరిమి కొట్టి కనీసం నామరూపాలు కూడా లేకుండా చూడాల్సిన గురుతర బాధ్యత అందరి భుజస్కంధాలపై ఎంతైనా వుంది. అప్పుడే ముందు తరాల ప్రజలకు మంచి భవిష్యత్‌ను ఇచ్చినవారమవుతాం. ●

# విద్యార్థులకు ఆరోగ్య హక్కు చట్టం అవసరం

కైలసాని శివప్రసాద్

మానవ మనుగడకు, అభివృద్ధికి విద్య అత్యంత ప్రధానమైనది. సమాజాభివృద్ధికి అంతటి ప్రాధాన్యమైన విద్య నేడు అంగట్లో సరకుగా మారిందని కచ్చితంగా చెప్పవచ్చు. ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకుని కార్పొరేట్ విద్యావ్యవస్థ పట్టణస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు విస్తరించడమే దానికి ప్రధాన కారణం. ఈ పరిణామం నవ సమాజ నిర్మాణానికి పెద్ద అవరోధంగా మారింది. 2019 నుంచి 2024 వరకు గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు మౌలికవసతులు కల్పించడంతో పాటూ విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకువస్తున్నట్లు కనిపించింది. కానీ సి.బి.యస్.ఇ, ఐ.బి విద్యా విధానాలంటూ బైజూస్ లాంటి కార్పొరేట్ సంస్థను ప్రభుత్వ విద్యావ్యవస్థలో భాగస్వామ్యులు చేయడంతో రాష్ట్రంలో నిర్దిష్ట విద్యా విధానం లేక విద్యావ్యవస్థలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత ప్రభుత్వంలో నెలకొన్న గందరగోళ పరిస్థితులను తొలగించి విద్యావ్యవస్థను గాడిన పెట్టేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో సంస్కరణలకు శ్రీకారానికి చుట్టింది.అందులో భాగంగారాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45వేల ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్‌లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం నిర్వహించింది. ఈ సమావేశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా కమిటీలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములయ్యారు. భారత దేశంలో ఇటువంటి కార్యక్రమం ఇతర రాష్ట్రాలలో ఇప్పటి వరకు జరిగిన దాఖలాలు లేవు. సుహృద్భావ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉన్న సమస్యలు, అనేక సూచనలు ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సమయంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతమైందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ బృహత్తర కార్యక్రమ నిర్వహణ ద్వారా రాష్ట్రంలోనిప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు, అవసరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని పరిష్కరించి తద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసే పరిస్థితి ఏర్పడింది. కనుక ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా ఇదే స్ఫూర్తితో ప్రతి రెండు లేదా మూడు నెలలకు ఒక పర్యాయం రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థి హాజరు, మార్కులు, నడవడిక తెలిపే ప్రోగ్రెస్‌కార్డులు ఇస్తూ పేరెంట్ టీచర్ మీటింగ్ జరిపేటట్లు అధికారికంగా ప్రభుత్వం చర్యలు చేపడితేనే విద్యావ్యవస్థలోని లోపాలు అధిగమించి ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తయారు చేసే అవకాశం ఉంటుందని కచ్చితంగా చెప్పవచ్చు. ఇదేవిధంగా పాఠశాలలకు అవసరమైన చిన్నపాటి మౌలిక వసతుల కొరకు కూడా ప్రభుత్వం నుండి ఎదురు





చూడకుండా పూర్వపు విద్యార్థులు, యన్.ఆర్.ఐలు, స్థానికంగా బలమైన ఆర్థిక నేపథ్యమున్న దాతలనుండి స్వీకరించే విధంగా ప్రభుత్వమే బలమైన విధివిధానాలు రూపొందించాలి.ఈ ప్రక్రియలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల విద్యాకమిటీ, పేరెంట్స్ కమిటీ, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తే త్వరతగతిన మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. మానసిక వికాసంతో పాటూ శారీరక దృఢత్వాన్ని పాఠశాల స్థాయినుంచి కల్పించేందుకు విద్యతో పాటూ క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వవలసిన ఆవశ్యకత ప్రస్తుతం ప్రభుత్వంపై అత్యధికంగా ఉంది. అందు కొరకు ప్రతి పాఠశాలలో విద్యార్థులు కచ్చితంగా క్రీడలలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకుని క్రమం తప్పకుండా ప్రతి ఏడాది నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేటట్లు ప్రభుత్వం అధికారికంగా చర్యలు చేపట్టాలి. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల శాతం పెంచేందుకు ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి.మధ్యతరగతి ప్రజలలో అధికభాగం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలంటే చిన్నతనంగా భావిస్తున్నారు. పేద,మధ్యతరగతి ప్రజలు ఇరుగు పొరుగును చూసిశక్తికి మించిలక్షలాది రూపాయలు అప్పులు చేసుకుంటూ తమపిల్లలను కార్పొరేట్ పాఠశాలలో చదివించుకునేందుకు స్వగ్రామాలను సైతం విడిచిపెట్టి సుదూర ప్రాంతాలకుపోయి అష్టకష్టాలు అనుభవిస్తున్నారు.తమపిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకుపేద, మధ్యతరగతి ప్రజలు అనుభవిస్తున్న దుర్భరపరిస్థితి నుండి బయటపడవేసి వారిలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు ఉన్నఆత్మనూన్యత తొలగించవలసిన బాధ్యత కచ్చితంగా ప్రభుత్వానిదే. అందులో భాగంగా మొదట ప్రభుత్వ ఉపాధ్యాయుల పిల్లలు, స్థానికసంస్థలకు ఎన్నికైన వారి పిల్లలు కచ్చితంగా ప్రభుత్వపాఠశాలల్లో చదివించేటట్లు చర్యలు తీసుకోవాలి. కాలక్రమేణా దిగువశ్రేణి ఉద్యోగుల పిల్లలు, యన్.జి.ఓల పిల్లలు, గెజిటెడ్ అధికారుల పిల్లలు కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేటట్లు ప్రభుత్వం అధికారికంగా చర్యలు చేపట్టాలి. అప్పుడే పేద,మధ్యతరగతి ప్రజలలో ప్రభుత్వ విద్యావ్యవస్థ పైవిశ్వసనీయత పెరుగుతుంది.తద్వారా అన్నివర్గాల ప్రజలు మునుపటివలేప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేందుకు ఆసక్తి చూపే అవకాశంఉంది. అదేసమయంలో ప్రైవేటు పాఠశాలల ఏర్పాటు నియమ నిబంధనల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవరించాలి. ప్రైవేటుపాఠశాలలకు ఇబ్బడిముబ్బడిగా అనుమతులు ఇవ్వకుండా సంబంధిత ప్రాంతాలలో పాఠశాల స్థాయి విద్యనుఅభ్యసించే విద్యార్థుల సంఖ్యపరిసర ప్రాంతాలలో అప్పటికే ఉన్న పాఠశాలల సంఖ్యను బట్టి నూతన ప్రైవేటు పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరుచేయాలి.విద్య అనేది బాలల ప్రాథమిక హక్కు. విద్యాహక్కు చట్టం వలే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కొరకు ఆరోగ్య హక్కు చట్టం తెచ్చి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అన్నింటిలో క్రమం తప్పకుండా ప్రతి విద్యార్థికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. ఆ పరీక్షలలో విద్యార్థులకు ఏవైనా అనారోగ్య సమస్యలు కనిపిస్తే అందుకు తగ్గట్టుగా సంబంధిత విద్యార్థికి ప్రభుత్వమే ఖర్చుకువెనుకడుగు వేయకుండా ఉచితంగా వైద్యంచేయించడం, ఉచితంగా మందులు ఇవ్వడం వంటివిచేయాలి. నేటి బాలలే రేపటిపౌరులు. ●

# రాష్ట్రంలో మద్యం వ్యాపారం గందరగోళం

**ఒంగోలు, ప్రభాతవార్త**

రాష్ట్రంలో మద్యం వ్యాపారం గందరగోళంగా మారింది. పాలసి సమయంలో ఉత్సాహంగా వచ్చిన సంఖ్యలో దరఖాస్తులు వేసిన వ్యాపారులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం ఇస్తామన్న మార్జిన్‌తో నష్టం వస్తుందని ఓ వైపు ఆందోళన చెందుతుంటే మరో వైపు తాజాగా జరిమానాలు రూ.5లక్షలకు పెంచడం వారిని బెంబేలెత్తిస్తుంది. వ్యాపారుల పరిస్థితి గమనించిన ఎక్సైజ్ శాఖ కేసుల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తుంది. కానీ అదే శాఖలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం మాత్రం దూకుడుగా వ్యవహరిస్తూ నిత్యం దాడులతో బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపుతుంది. ఈ దాడుల్లో దొరికిన మద్యం సీసాలపై ఉన్న హోల్‌గ్రామ్ ఆధారంగా షాపులకు అనుసంధానం చేయడం, లైసెన్సులను మరింత భయపెడుతుంది. ఎక్కువ వ్యాపారం చేసే బెల్టు షాపులు పేరుతో కేసుల్లో చిక్కుకుంటామన్న భయం వారిలో పెరుగుతుంది. అలాగని వ్యాపారం తగ్గితే పెట్టుబడి వెనక్కి రాదని ఆందోళన చెందుతున్నారు. అక్రమాలను అరికట్టడంతో పాటు ఆదాయం తగ్గకుండా చూసే బాధ్యత కూడా ఎక్సైజ్ శాఖకు ఉంది. బెల్టు షాపులపై దూకుడు పెంచితే అమ్మకాలు తగ్గిపోయి ఆదాయం పడిపోతుందన్న వాదన ఆ శాఖలో వినిపిస్తుంది. మొత్తంగా కేసులు పెట్టాలా..? వద్దా..? అనే సందిగ్ధంలో ఆ శాఖ ఉండగా.. వ్యాపారం కష్టంగా మారిందని లైసెన్సు దారులు వాపోతున్నారు. దీనిపై లైసెన్స్ దారులు కోర్టుకు కూడా వెళ్లినట్లు సమాచారం. అంతే కాకుండా ఎక్సైజ్ శాఖ కమిషనర్‌కు కూడా వినతిపత్రం అందజేసినట్లు కూడా తెలిసింది.

# మకాం మార్చేసిన చెవిరెడ్డి

**ఒంగోలు, ప్రభాతవార్త**

వైసీపీ ఫైర్‌బ్రాండ్ నాయకుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంటు వైఎస్సార్‌సీపీ పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తన మకాం మార్చేశారు. ప్రస్తుతం ఆయన రాజకీయం ఒంగోలు కేంద్రంగానే సాగుతుంది. ఇన్నిమొన్నటి వరకు వైసీపీలో ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి కారణంగా కొంత దూకుడు తగ్గించిన చెవిరెడ్డి.. బాలినేని జనసేనలోకి వెళ్లిపోవడంతో చెవిరెడ్డి దూకుడు పెంచారు. వైసీపీ నేతలను తన దారిలో తెచ్చుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. అయితే చెవిరెడ్డి మకాం మార్చేయడంతో చంద్రగిరిలో వైసీపీ పట్టుతగ్గుతుంది. తాజాగా చంద్రగిరిలో జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన అభ్యర్థుల విజయకేతనం స్పష్టంగా కనిపించింది. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నేతృత్వంలో ఇక్కడ ఎన్నికలు ఏకపక్షంగా సాగిపోయాయి. తిరుపతి రూరల్ మండలంలోని సాగునీటి సంఘాల కమిటీ సభ్యులు కూటమి వైపు నిలబడ్డారు. అందరూ పులివర్తి నాని కనుసన్నల్లోనే ముందుకు సాగడంతో విజయం నల్లేరుపై నడక అయింది. పార్టీలకు అతీతంగా ఇక్కడ కూటమి అభ్యర్థులను గెలిపించడం వెనుక కూడా పులివర్తి యంత్రాంగం స్పష్టంగా కనిపించింది. అయితే చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కనుక చక్రం తిప్పింటే అక్కడ వేరే లెక్కలు ఉండేవని పలువురు అంటున్నారు. కాని ఆయన ఒంగోలులోనే మకాం వేసి ఇక్కడి రాజకీయాలను తన గుప్పెట్లో ఉంచుకునే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఫలితంగా చంద్రగిరిలో రాజకీయాలు గాడితప్పుతున్నాయి. మరో వైపు ఒంగోలులో కూడా ఇంకా పట్టుచిక్కలేదని తెలుస్తోంది. జనసేన వైపే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారని తెలుస్తోంది. వైసీపీలోని నాయకులను జనసేనలోకి వెళ్లకుండా చూసేందుకు చెవిరెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. బాలినేని వెంట తమ పార్టీ నాయకులు చేరకుండా చూసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. కాని ఎవరు కూడా చెవిరెడ్డి చెప్పింది వింటున్నారే తప్ప మనసు మాత్రం జనసేన వైపే ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలో తాము ఒంగోలు దాటి వెళ్తే మరింత మంది నుంచి జంప్ చేస్తారన్న లెక్కలు వేసుకున్న చెవిరెడ్డి ఒంగోలులోనే మకాం వేయడం గమనార్హం.

# అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ లారీలు స్వాధీనం

**బల్లికురవ, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



స్థానిక గ్రానైట్ క్వారీల నుండి ఏ విధమైన అనుమతులు లేకుండా దర్జాగా తరలిపోతున్న ఆరు గ్రానైట్ ముడి రాయి లారీలను విజిలెన్స్ ఆర్ఐ రాజు ఆదివారం రాత్రిస్వాధీనం చేసుకున్నారు. సంతమాగులూరు మండల పరిధిలోని కొప్పరం వద్ద వీటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ రవాణాకు సంబంధించి ఏ విధమైన పత్రాలు లేకపోవడంతో రెండు లారీలను సంతమాగులూరు పోలీసు స్టేషన్‌కు, నాలుగు లారీలను బల్లికురవ పోలీసు స్టేషన్‌కు తరలించారు. గ్రానైట్ అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ స్థాయిలో హైలెవల్ కమిటీలు ప్రత్యేకంగా సమావేశం అవుతూ ఎప్పటికప్పుడు అక్రమ రవాణాను అరికట్టాలి అంటూ ప్రకటిస్తూ ఉంటారు. కంటి తుడుపు దాడులు చేస్తున్న కారణంగానే ఈ అక్రమ రవాణా యధావిధి కొనసాగుతుందని ప్రజల నుండి తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. ఒక వైపు అక్రమంగా తరలివెళ్లే గ్రానైట్ పలకల లారీలు, మరో వైపు గ్రానైట్ ముడి రాళ్ల అక్రమ రవాణా కారణంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల ఆదాయాన్ని కోల్పోతుంది. ప్రభుత్వం ఏదైనా పాలకులు ఎవరైనా అక్రమ రవాణా మాత్రం అడ్డుఅదుపు లేకుండా కొనసాగుతుంది. మధ్య దళారి వ్యవస్థ మాత్రం దిన దినం పురోభివృద్ధి సాధిస్తూ అక్రమ పలకల రవాణాకు అక్రమ ముడిరాయి రవాణాకు మరింతగా దారులు తెరుస్తున్నారు. లైన్ మామూలు, బోర్డర్ మామూలు, బ్రోకర్ మామూల్, పైలెట్ వాహనాల మామూలు ఇలా చెప్పుకుంటూ పోతే అవినీతికి అక్రమ పోర్టు పోలియోలు వినసొంపైన రీతిలో పిలుచుకుంటూ తమ ప్రభావాన్ని మరింతగా పెంచుకుపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో దళారీల దోపిడితో మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లిన ఈ అక్రమ గ్రానైట్ దందా మహాకూటమి ప్రభుత్వంలో మరింతగా విస్తరించి మహాదర్జాగా కోట్లాది రూపాయల ఖనిజ సంపదను కొల్లగొడుతున్నారు. ప్రభుత్వఖజానా మాత్రం ఒట్టిపోతుండగా అధికారుల అనధికార దవాఖానాకు అక్రమార్జనసొమ్ము సక్రమ మార్గంలో తరలిపోతూ, ఈ అక్రమ రవాణాకు వారే దారి చూపుతున్నారు. ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరవకపోతే గత ప్రభుత్వాన్ని ఏవిధంగా నిందించారో, అంతకుమించి నిందతలమోయటం ఆనవాయితీగా మార్చుకోవాల్సి వస్తుంది.

# సకాలంలో సహేతుక పరిష్కారం - కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**





మీ కోసం అర్జీల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పునరుద్ఘాటించారు. సోమవారం అర్జీల స్వీకరణ అనంతరం అధికారులకు ఆమె పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో 267 అర్జీలు వచ్చినట్లు ఆమె తెలిపారు. వీటిని పరిష్కరిస్తున్న తీరును ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ దృష్ట్యా అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. సకాలంలో సహేతుకంగా పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. మొక్కుబడి సమాధానాలు చెప్పి అర్జీదారులను పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటే సహించబోమని హెచ్చరించారు. అర్జీదారలకు ఇచ్చే ఎండార్స్‌మెంట్ కూడా సహేతుకంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డీఆర్వో బి.చిన్నఓబులేషు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీసైనికులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలి

**రాచర్ల, డిసెంబర్ 16 ,ప్రభాతవార్త**

మాజీ సైనికులకు ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షులు కెప్టెన్ జిసి అంకన్న అన్నారు. ఈ మేరకు ఆయన మండల తహశీల్దార్ ఎల్ వెంకటేశ్వర్లుకు సోమవారం స్థానిక కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మాజీ సైనికులు దేశ రక్షణకోసం ఎనలేని సేవలందించారని వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేసేందుకు కృషిచేయాలన్నారు. మాజీ సైనికుల సమస్యలపై అనేకసార్లు ఉన్నతాధికారులకు విన్నవించామని పరిష్కరించలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు ఎస్ రాజేంద్ర, డీలర్ అంకన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# అనుబంధ డిమాండ్ల గురించి పార్లమెంటులో మాగుంట ప్రశ్న..

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

పార్లమెంటులో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి 2024-25 అనుబంధ డిమాండ్ల గురించి మాట్లాడుచూ మన దేశంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదల సంక్షేమం కోసం ఎన్నో అభిబృద్ధి కార్యక్రమాలను అములు చేయుచున్నారని, దానికి ప్రపంచంలోని 50 శాతం దేశాలు మన ప్రధాన మంత్రి అభినందిస్తున్నాయన్నారు. మొన్న బడ్జెటులో ఆంధ్రప్రదేశ్ 25,000 కోట్లు నిధులు కేటాయించినందుకు మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడి పోయిందని, కనుక అభివృద్ధి కార్యక్రమాలకు ఇతోదికంగా సహాయపడాలని మోడీని కోరారు. మోడీ విజన్ - ఆత్మ నిర్భార్ విక్షిత్ భారత్ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రకటించి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశల కృషిచేస్తున్నారని, కనుక పెండింగులో వున్న అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పెంచాలని కోరారు. రాష్ట్రాలకు జి ఎస్ టి 50 శాతం నుండి 70 శాతానికి పెంచాలని, 1.5 లక్షల కోట్లు నిధులు గృహనిర్మాణాలు ఇవ్వాలని, ఏంతో కాలం నుండి పెండింగ్‌లో ఉన్న కనిగిరి జాతీయ ఇన్వెస్ట్మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌న, కాకినాడ నుండి చెన్నై వరకు బకింగ్ హాం కాలువ వునరుద్ధరణను వెంటనే నిధులు మంజూరు చేయాలని, ఆంధ్రప్రదేశ్ కోరిన 16 మెడికల్ కాలీజీలకు గాను కేవలం 3 మాత్రమే మంజూరు చేశారని మిగతా 13 కాలేజీలకు కూడా నిధులు మంజూరుచేయాలని, గోదావరి - పెన్నా నదులు అనుసంధానికి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ఆమోదించి 72,000 కోట్లు నిధులు మంజూరుచేయాలని, వెలిగొండ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని, ఆధ్యయన పర్యటనలకు అన్ని రాష్ట్రాలు శాసన సభ్యులను విదేశాలను పంపుచున్నాయని కనుక కేంద్రం కూడా స్టాండింగ్ కమిటీలలోని పార్లమెంటు సభ్యులను కూడా పంపాలని, యం.పి. లాడ్స్ నిధులు 25 కోట్లకు పెంచాలని పార్లమెంట్‌లో ఎంపి మాగుంట కోరారు.

# విద్యుత్‌శాఖలో డైరెక్టర్ పోస్టులకు డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

## - మంత్రి గొట్టిపాటి హెచ్చరిక



**అద్దంకి , డిసెంబరు 16 ,ప్రభాతవార్త**

విద్యుత్‌శాఖలో డైరెక్టర్ పోస్టులకు ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హెచ్చరించారు. గత వైకాపా ప్రభుత్వం, విద్యుత్ శాఖను భ్రష్టుపట్టించదని, దానిని చక్కదిద్ది కూటమి ప్రభుత్వం విద్యుత్‌శాఖను పక్షాళణ చేస్తుందని ఆయన అన్నారు. డైరెక్టర్ పోస్టుల విషయంలో డబ్బులు వసూలు చేసి, కూటమి ప్రభుత్వానికి, విద్యుత్‌శాఖకు చెడ్డపేరు తేవద్దని, ఆయన సూచించారు. అవిధంగా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని, కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి పెర్కొన్నారు. డైరెక్టర్ పోస్టుల విషయంలో ఎవరికీ డబ్బులు ఇవ్వద్దని, పారదర్శకంగానే డైరెక్టర్ పోస్టులు నియామకాలు జరుగుతాయని, మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# విద్యుత్ వినియోగంపై ప్రజల్లో అవగాహన





**ఒంగోలు, ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఈనెల 14వ తేదీ నుండి వారం రోజుల పాటు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఉదయం ఒంగోలులోని విద్యుత్ భవనం నుండి ప్రకాశం భవనం వరకు విద్యుత్ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజల్లో విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ రోజు విద్యుత్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించుటకు ర్యాలీని నిర్వహించడంతో పాటు, ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు. ఏ రంగమైనా అభివృద్ధి చెందాలంటే విద్యుత్ అవసరమన్నారు. నేడు సమాజంలో విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్‌ను పొందుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, ప్రజలు విద్యుత్ వినియోగంపై అవగాహన చేసుకుని ఎల్ఈడీ బల్బులు, స్టార్ రేటెడ్ ఉపకరణాలు వినియోగిస్తూ విద్యుత్‌ను ఆదా చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు వివరించారు.ఈ ర్యాలీలో ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ వెంకటేశ్వరరావు, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేలు కి.శే నారపుశెట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి స్మృతికి ఘన నివాళి

## - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**




మాజీ ఎమ్మెల్యే కి.శే నారపుశెట్టి శ్రీరాములు 28వ వర్ధంతి సందర్భంగా దర్శి పట్టణం గడియారస్తంభం వద్ద గల నందమూరి తారక రామారావు, నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించిన దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలు చేసి ప్రజల కోసం చివరి వరకు పని చేసిన శ్రీరాములు లాంటివారు మాలాంటి వారికి ఎంతో ఆదర్శంగా నిలుస్తారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఈనాడు రాజకీయాలలో సంపాదన కోసం అనేక అక్రమాలు దౌర్జన్యాలు దాడులు చేస్తున్న వైసీపీ వంటి పార్టీల రాజకీయాలు మనం చూస్తున్నాం, ఆనాడు మా తాతయ్య గొట్టిపాటి హనుమంతరావుతో కలిసి పని చేసిన నారపుశెట్టి శ్రీరాములు గురించి మా తాతగారు చెప్తుంటే విన్నాను. ఆనాడు హనుమంతరావు శ్రీరాములు దర్శి ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఇప్పటికి అందరు చెప్తుంటారు అందుకే రాజకీయాలలో నిస్వార్థంగా ప్రజల కోసం పని చేస్తూ సామాన్య కార్యకర్త వలె ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల్లో తిరిగే శ్రీరాములు ని ఎలాంటి ఖర్చు లేకుండా ప్రజలు ఆనాడు రెండు సార్లు శాసనసభ్యులుగా గెలిపించారు. శ్రీరాములు అకాల మరణంతో ఆయన తనయుడైన పెద్దలు పాపారావుని కూడా దర్శి ఎమ్మెల్యేలుగా ప్రజలు ఆదరించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసమే సాగునీటి సంఘాల ఎన్నికలు

- రాజకీయాలకు అతీతంగా సాగునీటి సంఘాల బలోపేతం
- చిట్టచివరి భూములకు నీరు అందించడమే లక్ష్యం
- రాబోయే రోజుల్లో రైతాంగానికి గొప్ప మేలు
- వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్నదాతలకు కష్టాలు
- కాలువలు ఆధునీకరణకు రూ.వంద ఖర్చు చేయని వైసీపీ ప్రభుత్వం
- ఐదేళ్లలో పోలవరం పూర్తి చేసి సాగునీరు ఇస్తాం
- సాగునీటి సంఘాల డబ్ల్యూఏ చైర్మన్ ఉపాధ్యక్షులతో ఎమ్మెల్యే ఏలూరి

**మార్టూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

రైతుల సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించిందని, రైతాంగానికి సేవ చేయాలనే దృఢ సంకల్పం ఉన్న నాయకులను ఎన్నికల్లో ఎన్నుకున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో సాగునీటి సంఘాల చైర్మన్ వైస్ చైర్మన్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్యమంత్రి చంద్రబాబు సాగునీటి సంఘాల బలోపేతం చేసేందుకు ఎన్నికలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఆయకట్టు పరిధిలోని రైతులు ఈ కమిటీలలో చైర్మన్, వైస్ చైర్మన్లు ఎన్నికయ్యారన్నారు. రాజకీయ కోణంలో కాకుండా పార్టీకి పని చేసే వారి కోసం నామినేటెడ్ పదవిలా కాకుండా రైతు ప్రయోజనాల కోసం రైతుల పట్ల నిబద్ధత, రైతుల కోసం పని చేయాలని తపన ఉన్న వారిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. రైతుల కోసం పని చేసే మంచి టీమ్ ఎన్నిక అయ్యారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. పూర్తి స్థాయిలో అధికారాలు, బాధ్యతలను అప్పగిస్తుందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కాలువల మరమ్మత్తులు చేయకుండా రైతాంగం పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందన్నారు. కనీసం కాలువల్లో చిల్లచెట్లు, పిచ్చి మొక్కలు, కాలువ గట్లు మరమ్మత్తులు చేసిన దాఖలాలు లేవన్నారు. వంద రూపాయలు వెచ్చించి ఆధునీకరించిన పరిస్థితి లేదన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాలువల ఆధునీకరణకు పెద్దపీట వేశామన్నారు. చిట్టచివరి భూములకు సైతం సాగునీరు అందించేలా కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు. మళ్లీ కుటుంబంలో రైతాంగానికి మంచి రోజులు రానున్నాయన్నారు. వచ్చే ఎండాకాలం నాటికి ప్రతి కాలవను ఆధునీకరించి చిట్టచివరి భూములకు నిర్మించేలా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతామన్నారు. సరైన సమయంలో చివరి భూములకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సాగునీటి సంఘాలు వేలాది జీవితాలకు ముడిపడి ఉంటుందని బాధ్యతగా నిజాయితీగా రైతులకు సేవలు అందించాలన్నారు. రైతులందరూ మెచ్చేలా పని చేయాలని సూచించారు. సాగునీటి సంఘాలకు 100 శాతం తన సహకారం ఉంటుందన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ఐదేళ్లలో పోలవరం పూర్తి చేసి సాగును అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 12 నెలల పాటు కాలువలో నీళ్లు పారేలా ఈ పోలవరం పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కొమ్మమూరు ద్వారా ఇప్పటికే సాగునీరు అందించామని పోలవరం నిర్మాణంతో పూర్తి స్థాయిలో నీరుఅందించేలా చర్యలు



తీసుకుంటామన్నారు. మరో వైపు వృథా కాబోతున్న గోదావరి జలాలను కృష్ణా బ్యారేజీ(వైకుంఠపురం)నీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రైతు శ్రేయస్సు కోసం రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. పలువురు నాయకులు ఎమ్మెల్యే ఏలూరిని పూలమాలశాలువాలతో సత్కరించారు.


# నాటుసారా బట్టీలపై పోలీసులు దాడులు

## - వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



**పెద్దదోర్నాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలం వై.చెర్లోపల్లి ఏపీ మోడల్ స్కూల్ వెనుకవైపు అటవీ ప్రాంతంలో సోమవారం పెద్దదోర్నాల ఎస్సై వి.మహేష్, స్పెషల్ బ్రాంచ్ ఏఎస్సై గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు నాటు సారా బట్టిలపై దాడులు నిర్వహించి 1000 లీటర్ల నాటు సారా బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ నాటుసారా బట్టీలను ఎవరు నిర్వహిస్తున్నారు. బెల్లం ఎక్కడి నుండి సరఫరా అవుతుంది. తెర వెనుక ఎవరు ఉన్నారనేది విచారణ చేసి వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని హెచ్చరించారు. గ్రామాలలో నాటుసారా అమ్మిన, నాటుసారా తయారు చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెలగ,మహేష్ హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన ఎంతటి వారైనా చట్టప్రకారం చర్యలు తీసుకొని శిక్షిస్తామని హెచ్చరించారు.



# ఘనంగా శ్రీ అయ్యప్పస్వామి మహాపడి భజన

## - అరటి చెట్లతో సర్వాంగ సుందరంగా అలంకరించిన మండపం

## - అయ్యప్పస్వామి శరణుఘోషతో మార్మోగిన శిద్దా నివాసం

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

అయ్యప్పస్వామి వారిని చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రం నుండి వేద మంత్రాలు,మంగళ వాయిద్యాలతో శిద్దా సుధీర్ కుమార్, మన్యం ఫణి కుమార్‌లు ఒంగోలుకు ఊరేగింపుతో తీసుకొచ్చారు. శ్రీ అయ్యప్పస్వామి మహాపడి భజనలో పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, మన్యం ఫణి కుమార్ దంపతులు పెద్ద సంఖ్యలో భక్తులు, సర్వ దీక్షా స్వాములు, భక్తులు అయ్యప్ప స్వామిశరణు ఘోషతో శిద్దా నివాసం మార్మోగింది. కర్పూర కాంతులతో విరాజిల్లిన మహాపడి భజన ఒంగోలు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో శ్రీ హరిహర సు త అయ్యప్పస్వామి పడి భజన కార్యక్రమం సోమవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శ్రీమతి శిద్దా లక్ష్మీపద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, మన్యం ఫణి కుమార్ దంపతులు ప్రత్యేకంగా అరటి చెట్లతో ఏర్పాటు చేసిన మండపంలో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారికి,శివ పార్వతులకు,,సుబ్రహ్మణ్య స్వామి, వినాయక స్వామి,కనక దుర్గ దేవి తల్లికి మహా గణపతి పూజ, మండపారాధన మహన్యాస పఠనం, అనంతరం అయ్యప్పస్వామి వారికి అభిషేకాలు, అష్టోత్తర పూజలు, పుష్పాలతో అలంకరణ, స్వామి వారికి నివేదన,మంగళహారతులు, మంత్ర పుష్పం, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కర్పూర జ్యోతి కాంతులతో సన్నిధానం తలపించిన మహా పడి పూజ సకల దీక్షా స్వాముల అయ్యప్ప శరణు ఘోషలతో శిద్దా రాఘవరావు నివాసం ఆధ్యాత్మిక వాతావరణం నేలకొంది. నెలభోట్ల రామ కృష్ణ శర్మ, అల్లూరి మనోజ్ శర్మ, సుబ్రహ్మణ్యం శర్మ, రాఘవేంద్ర శర్మ పూజ క్రతువు నిర్వహించారు. గోపాల్ గురు స్వామి బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి భజన, అలంకారాలు నిర్వహించారు.అలరించిన భక్తి పాటలు, దేవత వేష ధారణ ప్రదర్శన నృత్యాలు ఒంగోలుకు చెందిన పెద్ద కృష్ణ గురు స్వామి బృందం ఆలపించిన అయ్యప్ప పాటలు అందరిని ఆకట్టుకున్నాయి, చేజర్ల భద్ర కాళీ సమేత వీర నాట్యం దేవత వేష ధారణ ప్రదర్శన, నృత్యాలు భక్తి భావంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ఉమ్మడి ప్రకాశం జిల్లాల అన్ని గ్రామాల నుండి సర్వ దీక్షా స్వాములు, వాసవి మహిళలు, జిల్లాకు చెందిన గ్రానైట్, వ్యాపార రంగాలకు చెంది న ప్రముఖులు కరణం బలరాం, ఏ.పి అగ్రికల్చర్ మిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సుశీల, మండవ రవి, మండవ శ్రీనివాసరావు, గుమ్మడి సాయి బాబా ,డా. శ్రీధర్ రెడ్డి, బంగారు రెడ్డి, రావిపూడి లక్ష్మీ నారాయణ, ఏ. ఇ. పిచ్చయ్య పాల్గొన్నారు. మహా పడి భజన అనంతరం శిద్దా రాఘవరావు భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసారు.





## సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు గ్రామాభివృద్ధికి పాటుపడాలి

### - ఎంపీడీఓ వి.జ్యోతి



**మద్దిపాడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

సర్పంచ్‌లు, కార్యదర్శులు ఐక్యంగా గ్రామాల అభ్యున్నతికి నడుం బిగించాలని ఎంపీడీఓ వి.జ్యోతి కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరం నందు సోమవారం జరిగిన సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై ఏర్పాటు చేసిన మొదటి రోజు శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఎంపీపీ వాకా అరుణకోటిరెడ్డి, ఎంపీడీఓ వి.జ్యోతి, ఈవోపీఆర్డీ కే.రమేష్‌బాబు ప్రసంగించారు. వారు గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను గుర్తించి ప్రభుత్వం, పంచాయతీల జనరల్ ఫండ్ ద్వారా భావితరాలకు ఉపయోగపడే రీతిలో అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గ్రామాభివృద్ధికి ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు సమన్వయంతో పని చేసి తమ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటాలకు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, ఎంపీడీఓ వి.జ్యోతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ శిక్షణా తరగతులు నాలుగు రోజులు పాటు జరుపుకున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ, ఐసీడీఎస్, పంచాయతీ రాజ్, తదితర శాఖలపై రిసోర్స్ పర్సన్స్ శిక్షణ తరగతుల్లో వివరించారు. ప్రొజెక్టర్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాకా అరుణకోటిరెడ్డి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీసులు, ఎనర్జీ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మిరప పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### - ఉద్యాన అధికారి డి.రమేష్



**కొనకనమిట్ల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

మిరప పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టినప్పుడే తెగుళ్లను నివారించుకోవచ్చని ఉద్యాన శాఖ అధికారి డి.రమేష్ అన్నారు. సోమవారం కొనకనమిట్ల, కొత్తపల్లి, గార్లదిన్నె, నాగిరెడ్డిపల్లి గ్రామాలలోని పొలాలను మిరప పంటను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. మిరప పంటలో నల్లతిప్ప నివారణకు స్పైరోటెట్రామాట్ 150 ఓడీ 2 ఎంఎల్/లీటరు లేదా స్పైనెటోరం 11.7 శాతం ఎస్‌సీ 0.5 ఎంఎల్ /లీటరు లేదా ఫ్లూక్సామెటమైడ్ 10శాతం, 2 ఎంఎల్/ లీటరు లేదా స్పయినోసాడ్ 45 శాతం ఎస్‌సీ 2ఎంఎల్/లీటరును 10 రోజుల వ్యవధిలో ఒక దాని తర్వాత మరొకటి మార్చి మార్చి పిచికారి చేసుకోవాలన్నారు. కుచ్చుముడత నివారణకు చేపట్టే చర్యల గురించి వివరించారు. కుచ్చు ముడత మినరల్ లోపం వలన కొత్తగా పుట్టే ఆకులు పూర్తిగా విప్పారకుండా వస్తుందని, ఇది దోమ లేదా నల్లి వలన వచ్చే ముడత కాదని, రైతులు ఈ ముడత దోమ వలన వచ్చిందని విపరీతంగా దోమకు సంబంధించిన మందులు వాడుతున్నారు. కాని ఆ ముడత తగ్గదు. దీని నివారణకు పై పురుగుమందులతో పాటు మైక్రో న్యూట్రియన్స్ మిశ్రమాన్ని ఎకరానికి 5 కేజీలు చొప్పున కలిపి పిచికారి చేసినట్లయితే కుచ్చు ముడతను నివారించుకోవచ్చన్నారు. వాతావరణంలో కాయకు మచ్చ తెగులు సోకే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే క్లోరోథలోనిల్ (కవచ్) 250 గ్రాములు ఒక ఎకరానికి లేదా క్యాప్టాన్ 600 గ్రాములు ఒక ఎకరానికి లేదా ఎంటకాల్ 500 గ్రాములు ఎకరానికి చొప్పున స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ ధ్యేయం

### - పలు ప్రభుత్వ శాఖల భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



**కొమరోలు, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్దే ఎన్డీయే ప్రభుత్వం ధ్యేయమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. మండలంలోని సూరాపురెడ్డి పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, మహిళా డైరీ సంఘం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.21.80లక్షలతో అగ్రికల్చర్ ప్రాజెక్టు స్టోరేజ్ భవనం, రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయం భవనం నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా భవనాలను ఆయన పరిశీలించి సిబ్బంది, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యమని సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అన్ని వర్గాల శ్రేయస్సును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని, ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని, కొమరోలు మండలాన్ని అభివృద్ధి చేయడంలో శాయశక్తులా కృషిచేస్తానని అన్నారు. అనంతరం బొడ్డువానిపల్లె ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన కోలాటం ప్రదర్శన కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి కామూరి అమూల్య, ఎంపిడిఓ మస్తాన్ వలి, ఎంపిడిఓ మస్తాన్ వలి, పంచాయితీ రాజ్ డిఈ సుబ్బారెడ్డి, తహశీల్దార్ భాగ్యలక్ష్మి, మండల విద్యాశాఖాధికారి బొర్రా వెంకటరత్నం, మండల వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, మండల టీడీపీ అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి ముత్తుముల సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ బోయిళ్ళ సునీత, మండల జనసేన నాయకులు సత్యం, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సిఐ సురేష్‌ను సన్మానించిన శ్రీ ఖాదర్‌వలి సాహెబ్ దర్గాకమిటీ సభ్యులు



**గిద్దలూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్‌ను గిద్దలూరు పట్టణంలోని శ్రీ ఖాదర్‌వలి సాహెబ్ దర్గా కమిటీ సభ్యులు సోమవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 9, 10వ తేదీన జరిగిన ఖాదర్ వలి స్వామి 173వ ఉరుసుకు వేల సంఖ్యలో భక్తులు స్వామి దర్శనం కోసం వచ్చారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా స్వామి దర్శనం సజావుగా జరిగేందుకు అర్బన్ సిఐ సురేష్ ఎన్నడూ లేని విధంగా ప్రతి కూడలిలో పోలీస్ సిబ్బందితో బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ మళ్లించి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. భక్తులు, దుకాణదారులు, దర్గా కమిటీ సభ్యుల తరఫున పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఖాదర్ వలి స్వామి దర్గా కమిటీ సభ్యులు షేక్ రజా, మకబూల్ ఖాన్, గాంధీ, ఖాదర్, కార్యనిర్వాహకులు ఇబ్రహీం, బాషా, మహబూబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో ఘనంగా విజయదివాస్ వేడుకలు

**మార్కాపురం రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండలంలోని స్థానిక కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం విజయదివాస్ వేడుకను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం కృష్ణతేజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి అనిల్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు విజయదివాస్ గురించి పలు ఉదాహరణలతో వివరించడం జరిగిందని తెలిపారు. అలాగే కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆర్మీ గురించి ప్రజెంటేషన్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ రంగనాయకులు, కళాశాల ఏఓ బి ప్రభాకర్, వివిధ విభాగాలు అధిపతులు, పి రామ్మోహన్, డాక్టర్ జేవి అనిల్ కుమార్, కె రాముడు, జె కిశోర్ బాబు, ప్రసన్న మురళి, జె రమణారెడ్డి, ఏ అన్నతల్లి, పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎస్ఎమ్ఎస్ అంజని కుమార్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రీస్తుజననం దేవుణ్ణి మానవుని చెంతకు తెచ్చింది

### - క్రీస్తు నా కొరకు జన్మించాడనే నమ్మడం మనకు రక్షణ తెచ్చింది

### - ఉజ్జీవ ప్రసంగీకుడు తెనాలి రవీంద్రబాబు



**పెద్దదోర్నాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

క్రీస్తు జననం దేవుణ్ణి మానవుని చెంతకు తెచ్చింది. నా కొరకే క్రీస్తు జన్మించాడని నమ్మడం రక్షణ కల్పించిందని గుంటూరు ఉజ్జీవ ప్రసంగికుడు తెనాలి రవీంద్రబాబు ఉద్ఘాటించారు. పెద్దదోర్నాల క్రిస్టియన్స్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం జడి లక్ష్మయ్య మైదానంలో గ్రాండ్ సెమీక్రిస్మస్ వేడుకలు దేవునికి మహిమ కరంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దదోర్నాల మండల పాస్టర్ల సంఘం అధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాసు అధ్యక్షత వహించారు. ఉజ్జీవ ప్రసంగికుడు దైవజనులు తెనాలి రవీంద్రబాబు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించడమే కాక దేవుడు మానవుడైన వేళ అని, ఆయన ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించాలన్నారు. క్రిస్మస్ ప్రపంచంలోనే అతి పెద్ద పండుగని క్రిస్మస్ ఆనందమే కాదు మహా ఆనందం అని సంతోషమే కాదు మహా సంతోషమని వివరించారు. దేవుని నిత్యత్వము నుండి కాలములోనికి అడుగుడిన మంచి రోజు. దేవుని సంకల్పాలు నెరవేరిన రోజు. రక్షణ ప్రణాళిక రూపురేఖలు దిద్దుకున్న రోజుని సవివరంగా వివరించారు. క్రీస్తు జన్మించాడని నమ్మడం చరిత్ర, క్రీస్తు నా కొరకు జన్మించాలని నమ్మడం రక్షణ అని వివరించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్ పంచుకున్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో దైవజనులు యేసయ్య, సుధీర్‌బాబు, దర్శనం యోబు, గౌతమ్ ఎల్లయ్య, తంగిరాల సురేష్, పూర్ణకంటి చంద్ర, జి.బాబురావు, మాన్ల యోహాను(వెంకటేశ్వర్లు), పూర్ణకంటి వెంకటయ్య, ఉప్పలపాటి వినోద్, యేసురత్నం,పెద్ద కాశయ్య, పిచ్చయ్య, జోసఫ్, యోజను పలువురు పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

## నీటి కుంటలో పడి పశువుల కాపరి మృతి



**బల్లికురవ, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని వల్లపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి పశువుల కాపరి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన పాస్టర్ రోశయ్య కుమారుడు పిచ్చయ్య(30) మానసిక వికలాంగుడు. ప్రతి రోజు పశువులను తోలుకుని పొలం వెళ్తుంటాడు. ఈ క్రమంలో భాగంగా బల్లికురవ రహదారి పక్కన ఉన్న చాకలికుంటలోకి పశువులు దిగడంతో వాటిని తోలేందుకు తాను దిగాడు. కాలుజారి లోపలికి పడిపోవడంతో ఈత రాక పిచ్చయ్య మృతి చెందాడు. పొలాల నుండి వస్తున్న రైతులు పిచ్చయ్యను గమనించి బయటకు తీసేటప్పటికి ప్రాణం వదిలాడు.

## ప్రమాదంలో అయ్యప్పస్వామికి గాయాలు



**బల్లికురవ, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

బల్లికురవ, సంతమాగులూరు రహదారిలో సోమవారం ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి జారిపడి కొత్తపాలెం గ్రామానికి చెందిన వెంకట నారాయణ అనే అయ్యప్ప స్వామికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది స్వామిని చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## భూ సమస్యల పరిష్కారం దిశగా రెవెన్యూ సదస్సులు



**గిద్దలూరు రూరల్, డిసెంబర్ 16 ,ప్రభాతవార్త**

గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేదిశగా రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మండలం కొమ్మునూరు గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనలో రైతాంగం ఎదుర్కొన్న అనేక సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ కలెక్టర్ మరియు మండల తహశీల్దార్ ఆంజనేయ రెడ్డి, మరియు స్థానిక సర్పంచ్ కర్ణా రామసుబ్బారెడ్డి, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పంచాయితీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభివృద్ధితోనే బాలికల వికాసం



**బల్లికురవ, డిసెంబర్ 16,ప్రభాతవార్త**

అక్షరం నేర్చటం ద్వారానే బాలికలు అభివృద్ధి పథంలో పయనిస్తారని ఎంపీడీఓ కుసుమకుమారి అన్నారు. స్థానిక కార్యాలయ సమావేశ మందిరంలో సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సుధా ఆధ్వర్యంలో కిషోర బాలికల వికాసం మండల స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు నిరోధించాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. సీడీపీఓ సుధా మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల వికాసం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుంటూ సమాజాభివృద్ధిలో బాలికలు తమ వంతు పాత్ర పోషించేలాగా ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విభాగాధిపతి డానియల్‌కు డాక్టరేట్ అవార్డు

### - అభినందనలు తెలిపిన జార్జి ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది





**మార్కాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

డాక్టర్ సమల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగాధిపతి కొదమల డానియల్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ అవార్డు ప్రకటించింది. విశ్వ విద్యాలయ భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ సంధ్యా కోల్ పర్యవేక్షణలో స్ట్రక్చరల్ మార్ఫలాజికల్ అండ్ లూమిని సైన్స్ స్టడీస్ ఆఫ్ మెగ్నీషియం జింక్ ఫాస్ఫేట్ నానో పౌడర్ దోప్ట్ విత్ ప్రసోడీమియం సమ్రీయం యూరోపియం, అండ్ టెర్జీ ఎం అయాన్స్ ఫర్ ఆప్టికల్ డీవైసెస్ అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకుగాను ఈ డాక్టరేట్ అవార్డు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ రాజబాబు తెలిపారు. డాక్టరేట్ అవార్డు పొందిన కొదమల డానియల్‌కు కళాశాల టెక్నికల్ అడ్వైజర్, మాజీ మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్, అకాడమిక్ అడ్వైజర్ ఏ.సతీష్, కళాశాల కార్యదర్శి ఏ.విశాల్, డీన్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది డానియల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## గొట్లగట్టులో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ

### - పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ సుఖదేవ్



**కొనకనమిట్ల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని గొట్లగట్టులో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం సర్పంచ్ పెరికే సుఖదేవ్ భూమి పూజ చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గొట్లగట్టు ప్రాంత అభివృద్ధి కోసం కేటాయించిన నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యే కృషితో పలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## టీటీడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారిచే తిరుప్పావై ప్రవచనం ప్రారంభం



**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

గోదాదేవి రచించిన పాశురాలు సమస్త వేదసారమని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు, ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఒంగోలులోని గాంధీరోడ్డులో గల గీతా మందిరంలో తిరుప్పావై ప్రచవనాలు ప్రారంభించారు. టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసాకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ గోదాదేవి ఆవిర్భావం, శ్రీకృష్ణుడిని పొందేందుకు ఆండాళ్ గోష్టి ఆచరించిన తిరుప్పావై వ్రతం, పాశురాల ప్రాశస్త్యాన్ని వివరించారు. మొట్టమొదటి పాశురంలోని అంతరార్థాలను తన ఉపన్యాసం ద్వారా తెలిపారు. తిరుప్పావై పాశురాల పారాయణం, ప్రవచనం వినడం వలన అనన్య శేషత్వం, అనన్య భోగత్వం, అనన్య శరణత్వం లభిస్థాయని అన్నారు. సోమవారం ప్రారంభమైన ప్రవచనం నుంచి జనవరి 13వ తేదీ వరకు 30 రోజులపాటు ప్రతిరోజూ ఉదయం 9గంటల నుండి ఉంటుందని తెలిపారు. ముందుగా ఉపన్యాసులు పొన్నూరు వేంకట శ్రీనివాసులుని గీతామందిరం భక్త బృంద సభ్యులు కృష్ణ, సురేఖ, మువ్వల సుబ్బారావు, విజయలక్ష్మి, సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి, అనిత, రాధ, సీత, శ్రీదేవి, చల్లా నాగేశ్వరమ్మ తదితరులు స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్విస్ ఫార్మసీ కళాశాలలో రక్తదాన శిబిరం




**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

క్విస్ ఫార్మసీ కళాశాలలో సోమవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఫార్మసీ కాలేజి ఎన్ ఎస్ ఎస్ యూనిట్, రెడ్ క్రాస్ ఒంగోలు సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫార్మసీ, ఫార్మ్ డీకి చెందిన 40 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారిని కళాశాల యాజమాన్యం, రెడ్ క్రాస్ సభ్యులు అభినందించారు. రక్తదానం ప్రాణ దానంతో సమానమని, అందరిలో అవగాహన కలిగి రక్తం ఇచ్చేందుకు ముందుకు రావాలని ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు అన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం వల్ల అలాంటి ఇబ్బందులు తొలగిపోతాయని రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ జె.కృష్ణ చెప్పారు. పిల్లలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయం అని కొనియాడారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు, బీఫార్మసీ హెచ్ వోడీ డాక్టర్ రేవతి, డాక్టర్ జాలయ్య, డాక్టర్ అశోక్, జిల్లా యువజన సంక్షేమ శాఖ (స్టెప్) సిబ్బంది రాజా, పావని పాల్గొన్నారు.ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దొనకొండ మండల గంగాదేవిపల్లిలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**దొనకొండ, ప్రభాతవార్త**

నూతన వస్త్రాలు పంపిణీదొనకొండలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పాస్టర్లకి ఒక జత గుడ్డలు పంపిణీ మరియు వితంతువులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని దొనకొండ మండల పాస్టర్ ఫెలోషిప్ సమక్షంలో క్రైస్ట్ ఫర్ ఇండియా మిషన్ సొసైటీ ఫౌండర్ డైరెక్టర్ బ్రదర్ ఆర్ సుధాకర్ అధ్యక్షతన ఆర్ సుధాకర్ రావు డైరెక్టర్ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభసందేశాన్ని అందించడం జరిగింది అనంతరం సుధాకర్ రావు డైరెక్టర్ గారిని శాలువా కప్పి సన్మానించడం జరిగింది దొనకొండ లో క్రైస్ట్ ఫర్ ఇండియా మిషన్ సొసైటీ డైరెక్టర్ ఆర్ సుధాకర్ రావు ఆధ్వర్యంలో పాస్టర్లకి ఒక జత ప్యాంటు షర్టు ఇవ్వడం జరిగింది. సీనియర్ ఈ కార్యక్రమాన్ని దొనకొండ మండల పాస్టర్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం డైరెక్టర్ సుధాకర్ రావు గారిని పాస్టర్లు శాలువా కప్పి సన్మానించిన పలువురు పాస్టర్లు గంగదేవిపల్లి అందరూ కూడుకొని పాటలు పాడుతూ ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవటం జరిగింది అనంతరం డైరెక్టర్ ఆర్ సుధాకర్ రావు వృద్ధాప్యంలో ఉన్న మహిళలకు కొందరికి శారీలు పంపిణీ చేయడం జరిగింది వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రేమ విందు కార్యక్రమంలో భోజన సదుపాయాలు పాస్టర్లు దాసు, రమేష్, ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పాస్టర్లు దారా నాతానియల్, ఆరహారోన్, పి పాపారావు, గుడిమెట్ల యేసయ్య, రమేష్, దాసు, క్రిస్టఫర్, శ్యాం బాబు, కొండ జాన్సన్, ఆశీర్వాదం, తదితర పాస్టర్లు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను సత్కరించిన నీటి సంఘాల అధ్యక్షులు, టీడీపి నేతలు



**సంతనూతలపాడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో సంతనూతలపాడు ఒకటో నీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, రెండో మైనర్ చెరువు నీటి సంఘం అధ్యక్షురాలు మన్నం రంగనాయకమ్మ, సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరులు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పావులూరి నారాయణస్వామి చౌదరి, చిట్టంచెట్టి శ్రీనివాసరావు, సాదినేని శ్రీరామ్ మూర్తి, బి.రాందాసు, ఎన్.ఝాన్సీ, కే.శ్రీలత, కే.జోగిరాజు, అంకమరాజు, ఎన్.మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి డోలాకు కుమారుడు వివాహ కార్డును అందజేసిన టీడీపి నేత చిట్టెంశెట్టి



**సంతనూతలపాడు, డిసెంబర్16, ప్రభాతవార్త**

టంగుటూరు మండలం నాయుడు పాలెంలో రాష్ట్రం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని మండ టీడీపీ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 22వ తేదీ రాత్రి సంతనూతలపాడులో తన కుమారుడు అజయ్‌కుమార్ వివాహ వేడుకలకు హాజరు కావాల్సిందిగా మ్యారేజ్ కార్డును అందజేశారు. అంతకముందు టీడీపీ నేత చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్‌ను కలిసి పెళ్లి కార్డును అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, సంతనూతలపాడు ఒకటో నీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమూర్తి, టీడీపీ నాయకులు మద్దిరాల సుబ్బారావు, కే.అంకమ్మరాజు, పి.నారాయణస్వామి చౌదరి, ఝాన్సీ, శ్రీలత, రాందాసు, భువన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్‌లకు బెస్ట్ అవార్డులను అందజేసిన పారిశ్రామికవేత్త ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా



**సంతనూతలపాడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

తమిళనాడు రాష్ట్రం మధురైలో జరిగిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సమావేశంలో 2024 సంవత్సరం లో సంతనూతలపాడు వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్‌లు చేసిన సేవలకు గాను పారిశ్రామిక వేత్త, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటీవ్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా సూర్య ప్రకాష్‌రావు వాసవిక్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు చలువాది చంద్రావతిలకు బెస్ట్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రటరీ సీహెచ్ రాము, కోశాధికారి పి.సుధాకర్, వాసవి మహిళా క్లబ్ సెక్రటరీ శిఘాకొల్లి జయశ్రీ, కోశాధికారి జి.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలకు వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్‌లకు బెస్టు అవార్డులు లభించడం పట్ల వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వేమూరి నాగేంద్ర ప్రసాదరావు, జీఎల్ ప్రసాదరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జి.శరత్‌బాబు, జిల్లా ఆర్యవైశ్య సంఘం జాయింట్ సెక్రటరీ చక్కా సుబ్బరాయుడు, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు చలువాది శ్రీనివాసరావు, పి.గిరి, జి.బద్రినారాయణ తదితరులు వారిని అభినందించారు.

## బర్త్ సర్టిఫికేట్లు త్వరగా జారీ చేయాలంటూ వినతి



**చీరాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
యానాది సమాఖ్య, యానాది సంఘాల మహాకూటమి ఉమ్మడి ఆధ్వర్యంలో వేటపాలెం మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో యానాదుల కోసం ఆధార్ స్పెషల్ డ్రైవ్‌లో గ్రామ స్థాయిలో జరుగుతున్న బర్త్ సర్టిఫికేట్ జారి చేయుటకు జరుగు పనుల్లో జరుగుతున్న జాప్యం గురించి తహశీల్దార్‌కి వివరించి వినతి పత్రం అందించడం జరిగింది. తహశీల్దార్ వెంటనే స్పందించి గ్రామ స్థాయి రెవెన్యూ అధికారులు ఫోన్ చేసి తక్షణమే ఆధార్‌కు సంబంధించిన బర్త్ సర్టిఫికేట్ పనులు చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తహశీల్దార్ ఆధార్ సమస్యలపై వచ్చిన యానాదులకు ప్రజలకు ఆదార్ సమస్యలపైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యానాది సమాఖ్య బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు గంధళ్ళ నరేష్, యానాది సమాఖ్య ప్రకాశం జిల్లా అధ్యక్షులు, యానాది సంఘాల మహాకూటమి కోఆర్గనైజర్‌గా పని చేస్తున్న నంబూరి నాగయ్య, యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటగిరి సంజీవరావు, కొణిజేటి నగర్ ఎస్టీ కాలనీ ప్రెసిడెంట్ పొట్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారి ఉచిత వైద్య శిబిరం



**చీరాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
వైద్య రంగంలో మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ప్రకాశం, బాపట్ల జిల్లాలో వైద్య ప్రదాయిని పేరుగాంచిన కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారు కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు ఆధ్వర్యంలో సోమవారం వేటపాలెం మండలం కొత్తపేటలో పంచాయతీ పక్కన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి గుండె, కిడ్నీ పేషెంట్లకు తగు జాగ్రత్తలు చెప్పారు. 260 మందికి పైగా చికిత్స పొందారు. రోగ నిర్ధారణ జరిగిన 60 మంది పేషెంట్లకు ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, ఈసీహెచ్ఎస్, రైల్వే, ఎఫ్‌సీఐ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని, కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. ఈ క్యాంపు నందు డాక్టర్ రామాంజనేయులు, అప్తామాలజిస్టు రాణి, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### అగ్నిప్రమాద బాధితులకు అండగా అఖండ ఫౌండేషన్ రూ.10వేలు ఆర్థిక సాయం

**– అధ్యక్షులు విన్నకోట సురేష్ – రూ.4 వేలు అందించిన విద్యుత్ ఏఈ**



**చీరాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు అఖండ ఫౌండేషన్ అండగా నిలిచింది. కొండంత కష్టంలో నిలిచిన వారికి తోడుగా ఉంటామంటూ ముందుకు వచ్చింది. బాపట్ల ఉప్పరపాలెం ఆరో వార్డులో ఈనెల 6న విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాద సమయంలో బాపట్ల మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్స్‌లో సీఎం చంద్రబాబునాయుడు పర్యటన ఉండటంతో ఆ కార్యక్రమానికి తన కూతురితో పాటు తల్లిదండ్రులు కూడా హాజరయ్యారు. ఈ సమయంలో షార్ట్‌సర్క్యూట్ కావడంతో ఏమినేని శ్రీనివాసరావు, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల పూరిల్లు పూర్తిగా దగ్ధమవడంతో పాటు ఇంటిలోకి సామాగ్రి, అలాగే పదో తరగతి చదువుతున్న కుమారుడు సర్టిఫికేట్లు పూర్తిగా కాలిపోయాయి. అలాగే ఇంట్లో ఉన్న సామాన్లు ఇండియన్ గ్యాస్ సిలిండర్లు కూడా అగ్నికి పేలిపోయాయి. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర దు:ఖంలో మునిగిపోయారు. ఆ కుటుంబానికి కొండంత ఆసరాగా నిలబడి సోమవారం అఖండ ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబం వద్దకు వెళ్లి రూ.10వేలు ఆర్థిక సాయం అలాగే దుప్పట్లను అందించారు. వీరితో పాటు బాపట్ల పట్టణ విద్యుత్ ఏఈ సాయి శ్రీనివాసరావు రూ.4వేలు బాధిత కుటుంబానికి అందించి తమ ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జవీఎల్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి తగిన న్యాయం చేస్తానని తెలిపారు. ఫౌండేషన్‌అధ్యక్షులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ ఈ ప్రమాదం చాలా బాధాకరం, ఇటువంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరు చేయి చేయి కలుపుకొని ముందుకెళ్లి సాయం చేయాలని అన్నారు. మేము చేసిన సాయం చిన్నదే కావచ్చు శ్రీరాముడికి ఉడత సాయం ఎలాగో వారికి కూడా కష్ట కాలంలో ఉన్న వారికి కొండంత ధైర్యంగా ఉంటుందని ఫౌండేషన్ తరుపున రూ.10వేలు ఆర్థిక సాయం చేయడం, అలాగే విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయి శ్రీనివాస్ సప్రందించి రూ.4వేలు ఆర్థిక సాయం చేయడం చాలా గొప్ప విషయమని అలాగే దాతలు ముందుకు వచ్చి వారికి సాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, ఫౌండేషన్ సభ్యులు చేజర్ల సతీష్, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

## శ్రీపొట్టి శ్రీరాములు జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహించాలి



**చీరాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహించాలని ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఊరూరా జనవిజ్ఞానం, నవ్యాంధ్ర చైతన్య వేదిక, జనవిజ్ఞాన వేదిక ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో ముందుగా చీరాలలోని ఘంటసాల విగ్రహం వద్ద జరిగిన సమావేశానికి సంకా చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ దండి సత్యాగ్రహం సమయంలో గాంధీజీ ప్రభావంతో స్వాతంత్ర్య సమరంలో పాల్గొని పలుమార్లు అమరజీవి పొట్టి శ్రీరాములు పలుమార్లు జైలుకి వెళ్లడం జరిగిందన్నారు. ఆధునిక తెలుగుజాతి చరిత్రలో అమరజీవి పొట్టి శ్రీరాములు పాత్ర అజరామరం అన్నారు. ఈ కార్యక్రమంలో బక్క జయరామిరెడ్డి, పి.నాగ మనోహర్ లోహియా, డేవిడ్, ఎస్‌కె మస్తాన్ వలి, కేవీ నారాయణ, ఎస్‌కె సుభాని తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ రికార్డుల తనిఖీ – చీరాల డీఎస్పీ మొయిన్




**వేటపాలెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
వార్షిక తనిఖీల్లో భాగంగా చీరాల డీఎస్పీ వేటపాలెం రూరల్ పోలీసు స్టేషన్‌లో రికార్డుల తనిఖీ నిర్వహించారు. ప్రస్తుత కేసుల యొక్క వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు వాటికి సంబంధించిన పోలీసు శాఖ చేయాల్సిన పనులు, హైకోర్టు యొక్క నూతన విధి విధానాలు, చట్టాలు గురించి అవగాహన స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, కేసుల సంఖ్య తగ్గింపుకు తీసుకోవాల్సిన చర్యలు, వివాదాల గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రస్తుతం యాక్సిడెంట్ కేసులు, మిస్సింగ్ కేసులు ఎక్కువ అవుతున్నాయని, వాటిని తగ్గించేందుకు సీసీ కెమెరాలు నిర్వహణ తప్పనిసరి అని తెలియజేశారు.

### రాష్ట్రస్థాయి ప్రాజెక్టు ఎక్స్‌పోకు ఎంపికైన సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ విద్యార్థులు



**వేటపాలెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రాజెక్టు ఎక్స్పో పాలిటెక్నిక్ ఫెస్ట్‌కు ఎంపికైనట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఒంగోలు డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన రీజనల్ పాలిటెక్నిక్ ఫెస్ట్‌లో కళాశాలలోని పాలిటెక్నిక్ విద్యార్థులు రూపొందించిన ఆటోమేటిక్ స్టేర్ కేస్ లైట్ కంట్రోల్ యూజింగ్ ఆర్డునో ప్రాజెక్టుకు మొదటి బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్‌బాబు తెలిపారు. ప్రకాశం జిల్లా నుండి 11ప్రైవేటు కళాశాలలు పాల్గొనగా 56 ప్రాజెక్టులు ప్రదర్శించారని, తమ కళాశాల నుండి 11 ప్రాజెక్టులు ప్రదర్శించగా అందులో ఈ ప్రాజెక్టుకు మొదటి స్థానం సాధించి బహుమతిగా 25 వేల నగదు ను గెలిచినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు మూడవ సంవత్సరం చదువుతున్న ఈసీఈ బ్రాంచ్ విద్యార్థులు జగన్నాధం వికాస్ చంద్ర, మతికంఘ వై.గౌరి శివ సాయి ప్రసాద్, ఎస్ లోకేష్‌లు, కళాశాల అధ్యాపకులు సిహెచ్ భాను శ్రీ పర్యవేక్షణలో రూపొందించారని పాలిటెక్నిక్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కే.విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. జనవరి 6,7,8వ తేదీల్లో విజయవాడలో జరగబోవు స్టేట్ లెవల్ పాలిటెక్నిక్ ఫెస్ట్‌లో ఈ ప్రాజెక్టు సందర్శింపనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో పాటు వివిధ రకాల 5 ప్రాజెక్టులు ప్రదర్శనకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులను అభినందన కార్యక్రమం నిర్వహించారు.

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న దద్దాల



**కనిగిరి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ షేక్ కరీముల్లా, కాశింసా నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో సోమవారం కనిగిరి వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్ మానికెర్లవారాలు, కౌన్సిలర్లు తమ్మినేని సుజాతరెడ్డి, రామనబోయిన శ్రీను,షఫీ, రిటైర్డ్ హెడ్మాస్టర్ షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరెడ్డి అకాల మరణం బాధాకరం

**– మాజీ ఎమ్మెల్యే కదిరి**



**సీఎస్‌పురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన సీఎస్‌పురంకు చెందిన సీనియర్ నాయకులు, రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి(72) అకాల మృతి బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకులు కదిరి బాబురావు అన్నారు. వెంకటేశ్వరరెడ్డి సోమవారం గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కదిరి బాబురావు మృతుని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

## సీనియర్ నేత వెంకటేశ్వరరెడ్డికి ఘన నివాళి



**సీఎస్‌పురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
సీఎస్‌పురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి(72) అకాల మతి విచారకరమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సీఎస్‌పురంకు చెందిన పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి(72) సోమవారం గుండె పోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా మృతుడు నివాసానికి వచ్చి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మృతుడు వెంకటేశ్వరరెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతిపై కుటుంబ సభ్యులతో చర్చించి ప్రగాఢ సానుభూతి తెలపిఆరు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సింగిల్ విండో మాజీ చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మన్నేపల్లి శ్రీనివాసులు, ఎన్.చిన్న మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, షేక్ రజ్జబ్‌భాష,బి.వెంకటాద్రి పలువురు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం

**– ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**



**పీసీపల్లి(కనిగిరి), డిసెంబర్ 16 ప్రభాతవార్త**
తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం పీసీపల్లి మండలం హెడ్ క్వార్టర్స్‌లో నిర్మించిన సిమెంటు రోడ్లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామీణ రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. మండలంలో రూ.80లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను సోమవారం పరిశీలించారు. పీసీపల్లి నుండి జంగాలపల్లి తారు రోడ్డు కల్వర్టు పనుల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు కాంట్రాక్టర్లకు తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. మండలంలో రూ.1కోటి 74 లక్షలతో రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలియజేశారు. శాసనసభ్యులు ఉగ్ర వెంట ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ, తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

### మాలలు ధరించిన స్వాములకు అన్నవితరణ గావించిన దర్శి రాము దంపతులు



**పామూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
మండలంలోని వివిధ మాలలు ధరించిన స్వాములకు సోమవారం నాడు కనిగిరి వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ దర్శి రామారావు, రాజ్యలక్ష్మి దంపతులు సుమారు 600మంది స్వాములకు అన్నవితరణ కార్యక్రమం గావించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 16వ తేదీన శాశ్వత అన్నదానం కింద అందించిన విరాళంతో ప్రతి సంవత్సరం డిసెంబర్ 16వ తేదీన దర్శి రాము దంపతులు కుమారుడు సత్యసాయి హర్ష, కుమార్తె లక్ష్మి మానస, అల్లుడు కలికి ఋషిల పేరు మీద ప్రతినిత్యం దైవకార్యక్రమాలకు దానధర్మాలు చేయడం దర్శి రాముకు అలవాటు. ఈ సందర్భంగా దేవస్థాన అధ్యక్షులు కావిటి సుబ్బయ్య, గుత్తి వెంకట రాజాలను దర్శి రాము దంపతులను దుశ్శాలువాలతో సత్కరించి అయ్యప్ప ప్రసాదలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యదర్శి రాచూరి సురేష్, కంభాల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి.. ఆరుగురు అరెస్టు



**పామూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
మండలంలోని తూర్పుకోడిగుడ్లపాడు పొలాల్లో ఆదివారం రాత్రి పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై టి.కిషోర్‌బాబు తన సిబ్బందితో దాడి చేసి ఆరు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద గల రూ.8430లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. మండలంలోని అసాంఘిక కార్యకలాపాలు అయిన పేకాట, జూదం, కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల వల్ల ప్రశాంతమైన గ్రామాల్లో ఘర్షణ వాతావరణం నెలకొంటుందని, గ్రామస్తులు చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా తమకు సహకరించాలని ఎస్సై కిషోర్‌బాబు కోరారు.

### గుంటూరులో అంబేద్కర్ మనువడు యశ్వంత్‌రావు అంబేద్కర్

### రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అశోక్‌బాబుకు అభినందనలు




**టంగుటూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
రాష్ట్ర మాల ఉద్యోగ సంఘ అధ్యక్షుడు జాతి ప్రయోజనాల కోసం ఎంతో కష్టపడి సుదీర్ఘంగా, నాలుగు నెలల నుండి ఆర్థికంగా, సామాజికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కొంటూ పని చేస్తున్నటువంటి, రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్‌బాబును అంబేద్కర్ మనువడు యశ్వంత్ అంబేద్కర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అంబేద్కర్ ఇచ్చినటువంటి రిజర్వేషన్ హక్కుల ద్వారా అభివృద్ధి చెందిన విద్యావంతులు, ఉద్యోగస్తులు, కష్టపడి జాతి అభివృద్ధి కోసం పాటుపడినట్లయితే అతి త్వరలోనే అంబేద్కర్ కలలు కన్నా దళిత సమాజ అభివృద్ధి సాధ్యపడిందని, అశోక్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని అందరూ పని చేయాలని దళిత జాతికి యశ్వంత్‌రావు అంబేద్కర్ పిలుపునిచ్చారు. అదే అంబేద్కర్‌కి నిజమైన నివాళి అని గుర్తు చేశారు. అశోక్‌బాబు నెంబర్ నిందించడం హర్షదాయకమని దళిత ప్రజా సంఘాలు వ్యక్తం చేశాయి.

# నేడు రెవెన్యూ సదస్సు



**టంగుటూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
టంగుటూరు మండలం వల్లూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు 10 గంటలకు జరగనున్న రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల ద్వారా మీ సమస్యలు ఇళ్ల పట్టాలు ఆన్‌లైన్‌లో సమస్యలు సత్వర పరిష్కరించుకోవచ్చని తహశీల్దార్ ఆంజనేయులు తెలియజేశారు. మంగళవారం నాడు వల్లూరులో జరుగుతోందని మండల తహశీల్దార్ ఆంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ బాల వీరాంజనేయస్వామి విచ్చేస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలు ఉన్నవారు వారి పాస్‌బుక్‌లను వారి పత్రాలను తీసుకుని రావాల్సిందిగా భూమిగల యజమానులు గమణించాలని తహశీల్దార్ తెలియజేశారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



**తాళ్లూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
రైతుల భూముల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తహశీల్దార్ కే.సంజీవరావు తెలిపారు. మండలంలోని బెల్లంకొండవారి పాలెంలో సర్పంచ్ పోశం సుమలత శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూ వివాదాలు పరిష్కారానికి, 22ఏ, ఫ్రీ హోల్డ్, భూ ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులను ఈ సదస్సులో స్వీకరించి ఉన్నట్లు తెలిపారు. వివిధ సమస్యలపై 9 అర్జీలు అందాయని వాటిని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఇమ్మానియేలు రాజు, మండల సర్వేయర్ వై.శ్రీనివాసరావు, ఎంపీటీసీ గూడ సరస్వతి, వీఆర్వో, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది చందు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## హరిదాసుడికి అక్షయపాత్ర బహుకరణ

**– ఆర్ఎంపీ డాక్టర్ నాగయ్య దాతృత్వం**



**కొనకనమిట్ల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
తర్లుపాడు మండలం మీర్జాపేటకు చెందిన హరిదాసు చద్దికట్టు కొండయ్యకు అక్షయ పాత్రను కొనకనమిట్ల ఆర్ఎంపీ వైద్యులు చందులూరి నాగయ్య, సతీమణి భాగ్యలక్ష్మిలు సోమవారం బహుకరించారు. రూ.3వేలు విలువ కలిగిన అక్షయ పాత్రను అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. హరి నామాన్ని జపిస్తూ సంక్రాంతి పండుగ వేళల్లో ఇంటింటా తిరిగి బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికి సాంప్రదాయం కొనసాగిస్తున్న హరిదాసుకు అక్షయపాత్రను అందించడం తమ సంతృప్తిగా ఉందన్నారు.

## నాగులుప్పలపాడు ఎస్సైని ప్రశంసించిన ఎస్పీ




**నాగులుప్పలపాడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలంలోని దేవస్థానంలో దొంగతనాలకు పాల్పడిన దొంగల ముఠాను ఎస్సై శ్రీకాంత్ చాకచక్యంగా అరెస్టు చేశారు. మండలంలోని బి.నిడమానూరు, చదలవాడ ఆలయాల్లో దొంగతనం చేసిన రూ.15లక్షల 50 వేల విలువ గల వెండి, బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కేసును తొందరగా చేదించిన ఎస్సై శ్రీకాంత్‌ను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు.

## ప్రత్యేక ప్రణాళికలతో గ్రామాల అభివృద్ధి



**తాళ్లూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
ప్రత్యేక ప్రణాళికల ద్వారా గ్రామాలను అభివృద్ధి పరుచుకోవాలని జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఎల్ఎస్‌డీ జీఎస్‌పై మండల స్థాయి అధికారులకు, పంచాయతీ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ పంచాయతీలకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులతో అభివృద్ధి పనులను చేసుకోవాలన్నారు. ప్రజలందరూ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఎంపీడీఓ కే.సుందరరామయ్య మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ ఉన్నప్పుడే గ్రామాలు ఆదర్శవంతంగా ఉంటాయని వివరించారు. అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అవుతాయన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులను ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు పంపాలన్నారు. ముందుగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్‌లు కోట శివలక్ష్మి, బాపిరెడ్డి, వెంకట లక్ష్మమ్మ, కే.శ్రీదేవి, పోశం సుమలత శ్రీకాంత్‌రెడ్డి, మందా శ్యాంసన్, వలి, నాగమణి, బ్రహ్మారెడ్డి, కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎస్.సత్యం, ఐసీడీఎస్ పర్యవేక్షకులు జ్యోతి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### గంజాయి, ట్రాన్స్‌ఫార్మర్ల రాగి తీగ చోరీ కేసులలో నిందితుల అరెస్టు

**– 1.2 కిలోల గంజయి, 210 కిలోల రాగి తీగ ఆటో స్వాధీనం**

**– విలేకర్ల సమావేశంలో డీఎస్పీ లక్ష్మీనారాయణ**





**కొనకనమిట్ల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
పొదిలి పట్టణంలోని పిచ్చిరెడ్డి తోట బొజ్జ కామాక్షి ఇంటి వద్ద గంజాయి, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కేసులో నిందితులను అరెస్టు చేసి, వారు దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ సోమవారం విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గురునాథం శివ 1.2 కేజీల గంజాయిని తీసుకువచ్చి పొదిలి పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిందితులు ఇట్లా దుర్గారావు, పోల రాఘవ, కట్ట పవన్ కుమార్, గురునాథం అర్జున్, షేక్ బడేశా, పోలా మార్తమ్మ, బొజ్జ కామాక్షి, చావలి కమలమ్మల ద్వారా గంజాయిని అమ్మించే వారు అని ఆయనపేర్కొన్నారు. నిందితులను వివిధ కోణాల్లో విచారించగా పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి, హనుమంతునిపాడు, సంతనూతలపాడు మండలాల్లోని పలు గ్రామ పొలాల్లో దొంగిలించిన ట్రాన్స్‌ఫార్మర్ల రాగి తీగ 210 కేజీలను స్వాధీనం చేసుకోవడంతో పాటు వారు ఉపయోగించిన ఆటోను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులోని నిందితులను పట్టుకోవడంతో పాటు వారి నుండి దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకోవడంలో సీఐ టి.వెంకటేశ్వర్లు, ఎస్సై వి.వేమన, పోలీసు సిబ్బందిని అభినందించారు. త్వరితగతిన కేసును చేధించిన సీఐ, ఎస్సైలు ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా త్వరలో అవార్డు అందుకుంటారని పేర్కొన్నారు.

## పొదిలిలో నూతనంగా ప్రారంభమైన బాండేడ్రస్సెస్




**కొనకనమిట్ల, డిసెంబర్ 16,ప్రభాతవార్త**
హైదరాబాద్ వారిచే పొదిలి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర థియేటర్ ఓపెన్ వెంచర్ల వాకా వెంకటరెడ్డి ప్లాట్ల వద్ద బాండే డ్రస్సెస్ దుకాణాన్ని సోమవారం బత్తుల మాలకొండయ్య ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు బత్తుల కొండమ్మ, బోడయ్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివాలయ మాజీ చైర్మన్ కంకణాల రమేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. పొదిలి చరిత్రలోనే అతి తక్కువ ధరలతో క్రిస్మస్, నూతన సంవత్సర సంక్రాంతి పండుగల సందర్భంగా భారీ ఆఫర్లతో ఓపెన్ సేల్స్ ప్రారంభించడం జరిగిందని, అన్ని రకాల డ్రస్సులు తక్కువ ధరలకే అందిస్తున్నట్లు మాలకొండయ్య తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



**తాళ్లూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
మండలంలోని శివరాంపురం మండల పరిషత్ ప్రాథమి పాఠశాల(జనరల్) నందు సోమవారం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ మాజీ చైర్మన్ అనపర్తి పెద్ద నరసయ్య వర్ధంతి సందర్భంగా తన తమ్ముడు రామస్వామి, కుటుంబ సభ్యులు రామ నరసయ్య, బుల్లి నరసయ్య, బాల నరసయ్య, ఆదిశేషు, మేనల్లుడు తేళ్ళ రామస్వామి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అనుపర్తి చిన్న పుల్లమ్మ యోహాను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ అనుపర్తి మారుతీరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధిపై శిక్షణ



**దర్శి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
దర్శి ఎంపీడీఓ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధిపై మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్‌లకి సచివాలయ సిబ్బందికి మండల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, మహాత్మగాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపాటి సుధాకరాణి, ఎంపీడీఓ ఎల్.కృష్ణమూర్తి, వీవోఆర్డి ఆవుల సుధాకర్, మండల కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

**ముండ్లమూరు మండలంలో :**
ముండ్లమూరు మండలంలోని మండల కార్యాలయంలో సుస్థిర అభివృద్ధిపై పచాయతీ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి సర్పంచ్‌లకి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాలనే అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని గ్రామాన్ని సుస్థిర అభివృద్ధి చేసే విధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీత, ఎంపీడీఓ ఆర్.జనార్ధన్‌రావు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, మండల అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ల బదిలీలను వెంటనే ఆపాలి

## – సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా



**మార్కాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను నిలిపివేసిన అనంతరం జరుగుతున్న డాక్టర్ల, సిబ్బంది బదిలీల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ అత్యంత వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశ ప్రాంతంలో వైద్యం అందరిని ద్రాక్షలా మారిందని అన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణం జిల్లా ఆసుపత్రి ఏర్పాటు ఈ ప్రాంత ప్రజలలో ఆశను రేకెత్తించిందని ఇటువంటి సమయంలో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను నిలిపివేసి నియమించిన వైద్యులను సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడంతో ప్రజలు ఆందోళనలకు గురి అవుతున్నారని అన్నారు. ఈ ప్రాంతానికి మెడికల్ కాలేజీ అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దగ్గుపాటి సోమయ్య, డీకేఎం రఫీ, గుమ్మ బాలనాగయ్య, ఏనుగుల సురేష్‌బాబు, నన్నేసా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## – డీఎస్పీ నాగరాజు



**మార్కాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు సూచించారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కంభం సెంటర్ నుండి పురవీధులలో పెద్ద ఎత్తున ఆటో ర్యాలీ నిర్వహించి సైబర్ నేరాల పట్ల ప్లకార్డులతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగరాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తతో నేరాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేటుగాళ్ళు వెబ్‌సైట్లను లింకులను ఓపెన్ చేసి నేరాలకు పాల్పడుతున్నారని, ఈ మధ్య కాలంలో పశ్చిమ ప్రకాశ డివిజన్ ప్రాంతంలో ప్రజలు నిస్సహాయతను, నిరక్షరాస్యతను, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని రకరకాల మోసాలకు సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్నారని చేసే మోసపూరిత విధానాలను డీఎస్పీ వివరించారు. డిజిటల్ వ్యవస్థను పూర్తి స్థాయిలో వినియోగించుకుని తాము పోలీసులమని మీరు నేరంలో ఇరుక్కున్నారని, మీపై కేసులు నమోదు చేశామని, మీకు లాటరీ తగిలిందని, పాత నాణేలకు మరియు కరెన్సీకి విలువ పెరిగిందని కోట్లు గడించవచ్చు అని రకరకాల మోసాలకు గురి చేస్తారని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మీ ఫోన్ నెంబర్ హ్యాక్ చేసి సమాచారాన్ని తీసుకుని మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేస్తానని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే తక్షణమే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి లింకులను కూడా ఓపెన్ చేయరాదని జాగ్రత్తగా మసులుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ పి.సుబ్బారావు, పట్టణ ఎస్సై సైదుబాబు, టూటౌన్ ఎస్సై డాక్టర్ రాజమోహన్‌రావు, రూరల్ ఎస్సై అంకమరావు, ఆటో యూనియన్ నాయకులు అందే నాసరయ్య, ఏఐటీయూసీ నాయకులు షేక్ కాశీం సాహెబ్, పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవరు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎల్ఎస్‌డీజీఎస్ శిక్షణా తరగతులు



**మద్రిపూడి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన మద్రిపూడి మండల పరిషత్ కార్యాలయం నందు లోకలైజేషన్ ఆఫ్ సుస్థైనబుల్ డవలప్‌మెంట్ గోల్స్ (ఎల్ఎస్‌డీజీఎస్)శిక్షణ తగతులు మండల పరిధిలోని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదరుశలకు, సచివాలయ సిబ్బందికి, మండల స్థాయి అధికారులకు సోమవారం జరిగింది. ఎంపీడీఓ ఎన్.జగదీష్ ఈ శిక్షణా తరగతులకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఏ.సాంబశివరావు, మద్రిపూడి పీహెచ్‌సీ డాక్టర్ వీరబాబు, కాకర్ల పీహెచ్‌సీ డాక్టర్ ఎం.తేజ, పంచాయతీ రాజ్ ఏఈ ఎన్.జాలయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ యు.జైపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.సుచరిత కుమారి, పంచాయతీ కార్యదర్శి జి.డేవిడ్ పాల్గొన్నారు.

# వృత్తి విద్యా కోర్సులపై అవగాహన



**మార్టూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
బడి నుంచే ఉపాధి బాట ఆలోచనలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు పీఎంశ్రీ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వలపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వెంకటేశ్వర్లు అన్నారు. వృత్తి విద్యా కోర్సు అయిన బ్యూటీ అండ్ వెలెనెస్‌ను పాఠశాలలో ప్రవేశపెట్టిన నేపథ్యంలో మార్టూరు మీనాక్షి బ్యూటీ పార్లర్ నందు విద్యార్థినులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అధునాతన పద్ధతిలో సౌందర్య సాధనాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వొకేషనల్ ట్రైనర్ పి.శ్రీదేవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ఇంధన పొదుపు వారోత్సవాలు

**మార్కాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు మార్కాపురం డివిజన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీ కార్యక్రమాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యుత్ శాఖ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ పురవీధుల గుండా ఇంధన పొదుపు అవశ్యకత గురించి అవగాహన కల్పిస్తూ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పీవీ నాగేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎస్ షియా నాయక్, వివిధ మండలాల ఏఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా నడుం బిగించండి





**సంతనూతలపాడు, డిసెంబర్16, ప్రభాతవార్త**
సర్పంచ్‌లు, కార్యదర్శులు ఐక్యంగా గ్రామాల అభ్యున్నతికి నడుం బిగించాలని సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్ బాబు కోరారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్‌బాబు ప్రసంగించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను గుర్తించి ప్రభుత్వం, పంచాయతీల జనరల్ ఫండ్ ద్వారా భావితరాలకు ఉపయోగపడే రీతిలో అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు. గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు. గ్రామాభివృద్ధికి ప్రణాళికలను సమన్వయం తో తమతమ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఐసీడీఎస్, పంచాయతీ రాజ్ తదితర శాఖలపై రిసోర్సు పర్సన్స్, ఈఓఆర్డీ ఎం.రమణమ్మ, మైనంపాడు పంచాయతీ కార్యదర్శి పి.రవికుమార్ శిక్షణ తరగతుల్లో వివరించారు. ప్రొజెక్టర్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దుంపా రవణమ్మ, సర్పంచ్‌లు బలరామిరెడ్డి, పుష్ప, విజయలక్ష్మీ, మల్లయ్య, బొడ్డు రామారావు, ఎస్.పుల్లయ్య, బి.కోమలి, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎనర్జీ అసిస్టెంట్లు, వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు. మొదట అంబేద్కర్ గాంధీజీ చిత్రపటాలకు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు, ఈవోఆర్డీ ఎం.రమణమ్మ, జడ్పీటీసీ దుంపా రవణమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నెల 16,17వ తేదీల్లో రెండు రోజులు పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

# టాక్టర్‌ను ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

## – ఒక వ్యక్తికి గాయాలు



**అద్దంకి , డిసెంబరు 16 ,ప్రభాతవార్త**
అద్దంకి - మేదరమెట్ల రోడ్డులోని నల్లవాగు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలు అయ్యాయి. అందిన సమాచారం మేరకు మద్దిపాడు మండలం కొలసనకోట గ్రామానికి చెందిన ఏసుబాబు ద్విచక్రవాహనంపై వెలుతూ డాక్టర్‌ను ఢీకొట్టాడు. ఈ సంఘటనలో ఏసుబాబుకు రక్తగాయాలు అయ్యాయి. 108కి సమాచారం ఇవ్వడంతో ఆవాహన సిబ్బంది, ఆయనకు ప్రధమ చికిత్స చేసి, వైద్యశాలకు తరలించారు.

# అంబేద్కర్ భవనంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**అద్దంకి , డిసెంబరు 16 ,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనంలో అద్దంకి నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిలుగా సింగయ్య, బి.వి. క్రిష్ణారెడ్డిలు హజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుశీలశర్మ, ఆర్.భాస్కర్, పి.చిట్టిబాబు, ఇస్రాయిల్,నీరీక్షణ్, ప్రసాద్‌తోపాటు కమిటీ సభ్యులు 5మండలాల పాస్టర్స్ పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది

## – టీడీపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
పేదల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వాలిచర్ల గ్రామం ఎస్సీ కాలనీలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరువతో మంజూరైన రూ.30లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులను టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అలాగే కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఎంతగానో శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి రఘునాథ కాశిరెడ్డి, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలా బసవయ్య, మండల బీసీసెల్ అధ్యక్షులు కూరాకు బాల నారాయణ యాదవ్, గాయం కాశిరెడ్డి, ఎస్.వెంకటేశ్వరరెడ్డి, సైకం వెంకటేశ్వరరెడ్డి, ఓబుల్ కొండారెడ్డి, కత్తిలాజరు, కత్తి మోజస్, కత్తి ఏబు, వాలిచర్ల ఎస్సీపాలెం టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాలు అందజేత



**హనుమంతునిపాడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కొత్తగా నియమించబడిన 10 మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు సోమవారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు, ఏపీవో వెంకటేశ్వర్లు చేతుల మీదు గా వారికి నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు కూరాకు బాల నారాయణ యాదవ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బైండ్ల కులస్థుల సమస్యలపై ఎమ్మెల్యే ఏలూరికి వినతి



**మార్టూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బైండ్ల కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావును కోరారు. సోమవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో బైండ్ల కులస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరికి వినతిపత్రం అందజేశారు. అనాదిగా గ్రామదేవతలు అమ్మవారి కొలుపులు జరిపేపూజారులుగా(భవనీయులు)జీవనం సాగిస్తున్నామన్నారు. షెడ్యూల్ కులం జాబితాలో ఎస్‌సెం 10వ నెంబరులో బైండ్ల కులముగా ఉన్నామని, బైండ్లు ఎస్సీలు 6 నుండి 7 లక్షల మంది జనాభా కలిగి ఉన్నామన్నారు. గ్రామాలలో గ్రామ దేవతల కొలుపులు పోలేరమ్మ గంగమ్మ రేణుకమ్మ, మైసమ్మ, అంకమ్మ, ముత్యాలమ్మ జాతరలు, బొడ్రాయి ప్రతిష్ఠ దగ్గర పూజలు చేసుకుంటూ కథలు చెప్పుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. బైండ్లకు ఎలాంటి గుర్తింపు లేదని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. కొన్ని ప్రాంతాలలో బైండ్ల కుల సర్టిఫికేట్లు తహాశీల్దార్లు నిరాకరిస్తున్నారని వివరించారు. 7లక్షల జనాభా కలిగిన బైండ్ల కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ షెడ్యూల్ 59 కులాలో మాదిగ సోదరులు, మాల సోదరులు మాత్రమే ప్రయోజనం పొందుతున్నారని, ప్రభుత్వ పథకాలన్నీ అందేలా చూడాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ స్వాగతిస్తున్నామన్నారు. విద్య ఉద్యోగ సంక్షేమ పథకాలలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. బైండ్ల కళాకారులకు పెన్షన్ ఇప్పించాలని, బైండ్ల కులస్తులకు గ్రామ దేవతల ఆలయాల్లో పూజారులుగా నియమించాలని, సర్టిఫికేట్లు అందించేలా అధికారులకు ప్రభుత్వం ఆదేశాల జారీ చేయాలని కోరారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బైండ్ల కులస్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందపాటి అంజయ్య, నాగండ్ల నారాయణ, నాగండ్ల రాంబాబు, హనుమంతరావు, జానపాటి బ్రహ్మయ్య, శ్రీనివాసరావు, చెరుకూరి అంజయ్య, గొట్టిపాటి ప్రసాద్, జానపాటి వెంకయ్య, ముట్లూరు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగునికి మూడు చక్రాల సైకిల్ పంపిణీ




**ఒంగోలు, ప్రభాతవార్త**
మీ కోసం కార్యక్రమంలో మూడు చక్రాల సైకిల్ అభ్యర్థన వచ్చిన ఒంగోలు నగరానికికు చెందిన షేక్ భాషాకి గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మూడు చక్రాల సైకిల్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో అర్జీదారునికి జిల్లా కలెక్టర్ వారు ఉచితంగా అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన పాల్గొన్నారు.

# పడమరవీరాయపాలెంలో రెవెన్యూ సదస్సు



**కురిచేడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా సోమవారం నాడు మండలంలోని పడమరవీరాయపాలెంలో ఈ కార్యక్రమం జరిగింది. మండల తహశీల్దార్ జి.రజనికుమారి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, నాయకులు రైతులతో ఆమె ముచ్చటించారు. గ్రామంలో నెలకొన్నటువంటి ఎలాంటి రెవెన్యూ సమస్య అయిన తమ దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. పలువురు గ్రామస్తులు పాస్‌బుక్‌లు ఆన్‌లైన్ చేయడం కొరకు, రొటేషన్ కొరకు సర్వే చేయించడం కొరకు అర్జీలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు, ఆ గ్రామ వీఆర్వో ఆంజనేయులు, మండల టీడీపీ అధ్యక్షులు పిడతల నెమిలయ్య, నాయకులు గణపర్తి వెంకటేశ్వర్లు, ఇతర వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి




**సింగరాయకొండ,డిసెంబర్ 16,ప్రభాతవార్త**
గ్రామాల అభివృద్ధికి అధికారులు ,సర్పంచులు సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపీడీఓ డి.జయమణి సూచించారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో సుస్థిరమైన అభివృద్ధికి లక్ష్యాలపై రెండు రోజులు పాటు శిక్షణ తరగతులను నిర్వహించారు. ముందుగా బి.ఆర్.అంబేద్కర్ ,గాంధీజీ చిత్రపటాలకు పూలమాల వేసి వాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు,అధికారులు గ్రామాల అభ్యున్నతికి నడుం బిగించాలని అన్నారు. గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను ముందస్తుగా గుర్తించి ప్రభుత్వం పంచాయతీల జనరల్ ఫండ్ ద్వారా భావితరాలకు ఉపయోగపడే రీతిలో అభివృద్ధి కి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి సుధాకర్,ఆరోగ్య పర్యవేక్షకులకు మసూద్ ఆలీ, పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు,వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# అన్నదానం నిర్వహించిన బండి శ్రీనివాసులు



**గిద్దలూరు రూరల్, డిసెంబర్ 16 ,ప్రభాతవార్త**
మండలంలోని నరవ గ్రామంలో సోమవారం సెమీక్రిస్మస్ సందర్భంగా నరవ గ్రామపంచాయితీ సర్పంచ్ బండి శ్రీనివాసులు ఎస్సిపాలెంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బండి శ్రీనివాసులు మాట్లాడుతూ సెమీక్రిస్మస్, క్రిస్మస్ పండుగలను క్రైస్తవసోదరులు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరు క్రీస్తు చూపిన ప్రేమ, దయ మార్గాలను అనుసరించాలని తెలిపారు. ముందుగా సెమీక్రిస్మస్ కేక్‌ను కట్ చేసి అందరికీ సెమీక్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ బండి శ్రీనివాసులును ఎస్సిపాలెం ప్రజలు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సిపాలెం ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలి

## – ఎంపిడిఓ ఎస్ వెంకటరామారెడ్డి





**రాచర్ల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. లోకలైజేషన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్‌లో భాగంగా సోమవారం ఆయన మండల ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలి అందుకు కావాల్సిన వనరులను ఎలా రాబట్టుకోవాలి వాటిని ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై వారికి తెలియజేశారు. ప్రస్తుత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని గ్రామాల రూపురేఖలను మార్చుకోవాల్సిన బాధ్యత అధికారులపై, ప్రజా ప్రతినిధులపై ఉందని ఉందన్నారు. మండలంలో పనిచేసే అన్ని శాఖల అధికారులు, స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులతో కలిసి సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం మండల స్థాయి అధికారులకు, సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు, సచివాలయ అధికారులకు నాలుగురోజులపాటు శిక్షణ ఇచ్చి లోకలైజేషన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ గురించి అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని సోమవారం జరిగిన మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, డిజిటల్ అసిస్టెంట్‌లు పాల్గొనగా వారికి ఈఓఆర్‌డి ఐ వెంకటేష్, పంచాయితీ రాజ్ ఏఈ ఈ రంగస్వామిరెడ్డి, ఆర్‌డబ్లూఎస్ ఏఈ ఎల్ అనూష, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వసంత, వెలుగు ఏపిఎం పి రమేష్ బాబు, ఎంపిహెచ్ఓ అంజనీదేవీలు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వి గిరిధర్ శర్మ, ఏ శివకోటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏఓ షేక్ అబ్దుల్ రఫిక్, విద్యుత్ శాఖ ఏఈ కె బాలగురవయ్య, అనుములవీడు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ హరిబాబు, అన్ని పంచాయితీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

## – టీడీపి యువనాయకులు శ్రీనివాసరెడ్డి



**రాచర్ల, డిసెంబర్ 16 ప్రభాతవార్త**
క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలుగుదేశంపార్టీ యువనాయకులు అంబవరం శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని అనుములవీడు గ్రామ ఎస్సీ కాలనీ యూత్ సభ్యులు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆహ్లాదకరంగా జరగాలని ప్రతి క్రీడాకారుడు గెలవాలనే పట్టుదలతో ఆడాలని అన్నారు. క్రీడలు క్రీడాకారుల్లో సోదరభావం పెంపొందించాలని అలా కాకుండా శత్రుత్వాన్ని పెంచకూడదని అలాంటి పరిస్థితి తలెత్తకుండా క్రీడాకారులు క్రీడల్లో ముందుకు సాగాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. గెలిచినవారు ఓడిపోయిన వారిని అభినందించాలని తదుపరి పోటీల్లో గెలుపొందేందుకు కృషిచేయాలని వారిని ప్రోత్సహించాలని అలాంటి స్వభావం గెలిచిన వారిలో ఉండాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు పి నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు షేక్ బురుజుల అబ్దుల్ గఫూర్, టిడిపి పెద్దలు వేమిరెడ్డి శివరామిరెడ్డి, నల్లబోతుల శ్రీనివాసులు, యువనాయకులు డి రమణారెడ్డి, పి బ్రహ్మానందరెడ్డి, పి ఆంజనేయులు, యామ సంజయ్, తలపాటి దివాకర్, నిర్వాహకులు జి క్రాంతిదీపక్, జొన్నలగడ్డ యాకోబు, కొమ్మునూరి అనూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురు టీడీపి నాయకులను పరామర్శించిన మంత్రి స్వామి



**పొన్నలూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
చెరుకూరు మాజీ సర్పంచ్ ఆరికట్ల వెంకటేశ్వర్లు, చౌటపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు పాతూరి కోటయ్య తండ్రి మాలకొండయ్య, ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం నాడు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. మంత్రి స్వామి వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, పిల్లి వెంకట నారాయణరెడ్డి, పొన్నలూరు, చెరుకూరు నీటి సంఘం అధ్యక్షులు మండవ ప్రసాద్, నల్లూరి తిరుపతి నాయుడు, కే.అగ్రహారం, సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, టీడీపీ నాయకులు పల్లపోతు రమేష్, మండవ మురళి, స్థానిక నాయకులు ఉన్నం శ్రీనివాసులు, తిరుపతయ్య, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విర(గ)బూసిన కంది



**కురిచేడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
మండలంలోని పలు గ్రామాల్లో కంది పైరు పూతదశకు చేరుకుంది. ఈ క్రమంలో ఏ వైపు కంది పైరు చూసిన పూర్తిగా విరగబూసిన కందిపైరే దర్శన మిస్తుంది. దీంతో మండలంలోని కంది రైతులు ఒక్కింత ఆశాభావం తో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నమశివాయపురం, దేకనకొండ, బోధనంపాడు, అలవలపాడు, కురిచేడు, పెద్దవరం, పొట్లపాడు తదితర గ్రామాల్లో కందిపైరు విరివిగా సాగైంది.

# శ్రీలంక, భారత్ మధ్య 3 కీలక ఒప్పందాలు

## దిస్సనాయకేతో ప్రధాని మోడీ చర్చలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత్ శ్రీలంకలమధ్య రక్షణరంగ సహకార ఒప్పందంతోపాటు ఇంధన ఒప్పందాలు, విద్యుత్‌గ్రిడ్ కనెక్టివిటీ, భిన్న ఉత్పత్తుల పెట్రోలియం పైప్‌లైన్ ఏర్పాటుకు రెండుదేశాలు ఒక అంగీకారానికి వచ్చాయి. ప్రధాని నరేంద్రమోడీ, శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకేలమధ్య జరిగిన చర్చల్లోనే ఈ నిర్ణయాలు జరిగినట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. పెట్టుబడులతోకూడిన ఆర్థికవృద్ధి రెండువైపులా కొనసాగాలని ప్రధానిమోడీ ఆకాంక్షించారు. భారత్ శ్రీలంక ఆర్థిక భాగస్వామ్యం నిరంతరం కొనసాగాలని, భౌతికంగాను, డిజిటల్ సేవల్లోను, విద్యుత్ కనెక్టివిటీవంటివి సహకారంలో మూలస్తంభాలుగా నిలిచాయి. విద్యుత్‌గ్రిడ్ కనెక్టివిటీ, భిన్న పెట్రోలు పైపులైను ఏర్పాటుకు పనులు ప్రారంభం అవుతాయని మోడీ పేర్కొన్నారు. భారత్ శ్రీలంకకు ద్రవరూప సహజవాయువును కూడా సరఫరాచేస్తుందని ఈ గ్యాస్ విద్యుత్‌ఉత్పత్తి ప్లాంట్లకు వినియోగిస్తారన్నారు. రామేశ్వరంనుంచి తలైమానారకు రేవు సేవలు కూడా ప్రారంభిస్తామని దీనివల్ల రెండుదేశాలమధ్య కనెక్టివిటీ మరింతపెరుగుతుందన్నారు. మా రక్షణ,భద్రత అవసరాలు అంతర్ మిళితం అయి ఉన్నాయని, అందువల్లనే రక్షణ రంగంలోకూడా ఒక ఒప్పందానికి రానున్నట్లు మోడీ చర్చల్లో వివరించారు. హైడ్రోగ్రఫీపై ఎలాంటి ఒప్పందం ఇప్పటివరకు చర్చకురాలేదని, మత్స్యకారుల అరెస్టుల అంశాలు కూడా చర్చల్లో ప్రస్తావన వచ్చినట్లు మోడీ వివరి ప్రధానంగా ప్రస్తావించారని విదేశాంగశాఖ ప్రకటించింది. ఇక మత్స్యకారులవరంగా మానవతా ధృక్పథంతో ముందుకువెళ్లాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. ఇక తమిళ సమస్యకు సంబంధించి మోడీ చర్చల్లో ప్రస్తావించారు. శ్రీలంక ప్రభుత్వం తమిళ జనాభా ఆకాంక్షలను నెరవేర్చగలదనే విశ్వసిస్తున్నామని దిస్సనాయకేకు స్పష్టంచేసారు. శ్రీలంకకు ఆవశ్యమయంలో భారత్ లైన్స్ ఆఫ్‌క్రెడిట్; గ్రాంట్ మంజూరు కింద సుమారు ఐదు వందలకోట్ల డాలర్లవరకూ సాయం చేసినట్లు గుర్తుచేసారు. శ్రీలంకలోని అన్ని 25 జిల్లాల్లోను మా సహకారం ఉంటుందని, భాగస్వామ్య దేశాల ప్రాధాన్యతలను అనుసరించి మా ప్రాజెక్టులు ఉంటాయని ప్రధాని అన్నారు.

# మహా కేబినెట్‌పై షిండేసేనలో మొదలైన అలకలు

## పార్టీ పదవులకు రాజీనామా చేసిన ఎమ్మెల్యే భోండేకర్

**ముంబయి, డిసెంబరు 16:** కేబినెట్‌లో బెర్తులు రాని షిండే శివసేన ఎమ్మెల్యేల్లో అలకలు పెరిగాయి. తొలిసారిగా సేన ఎమ్మెల్యే నరేంద్ర భోండేకర్ తనకు ఉన్న పార్టీలోని అన్ని పదవులకు రాజీనామా చేసారు. మహారాష్ట్ర కేబినెట్‌లో తన పేరు లేకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసారు. భండారాలో మీడియాతో మాట్లాడిన భోండేకర్ తమ పార్టీ అధినేత డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్‌షిండే తనకు కేబినెట్ బెర్త్ ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేసారు. శివసేన తూర్పు విదర్భ జిల్లాకు కోఆర్డినేటర్‌గాను పార్టీ డిప్యూటీ నేతగాను ఉన్నారు. భండారా జిల్లా అభివృద్ధికోసం ఆజిల్లాకు ఇన్‌ఛార్జిమంత్రిగా కూడా పనిచేయాలన్న ఆకాంక్ష తనలో అలాగే మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. భండారా నియోజకవర్గంలో పోటీచేసిన ఆయన కాంగ్రెస్ అభ్యర్థిపై 38వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. మొత్తం మహాయుతిలోని 39 మంది ఎమ్మెల్యేలు ఆదివారం నాటి తొలి కేబినెట్ విస్తరణలో ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. బిజెపి నుంచి 19 మంది మంత్రులుగా ఉంటే షిండే సేన నుంచి 11 మంది, ఎన్సీపీ అజిత్‌పవార్ వర్గంనుంచి తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేసారు. శివసేనలో తాను కేబినెట్ బెర్త్ ఇస్తామన్న హామీతోనే షిండేవైపునకు వచ్చానని భోండేకర్ చెప్పారు. ఆనాడు సీఎంగా ఉన్న షిండే కూడా హామీ ఇచ్చారని, ఆనాడు తాను స్వతంత్ర ఎమ్మెల్యేగా ఉంటూ ఆయనకు మద్దతిచ్చానన్నారు. గత ప్రభుత్వ విస్తరణలో తన పేరు కూడా కేబినెట్‌కు ప్రస్తావన వచ్చిందని, తాజాగా తాను జాబితాను సమీక్షిస్తే తన పేరును తొలగించినట్లు తేలిందని, అందుకే తాను మొత్తం అన్ని పార్టీ పదవులనుంచి



వైదొలుగుతున్నట్లు చెప్పారు. భండారా జిల్లాకు గార్డియన్ మంత్రిగా ఉంటూ జిల్లాను అభివృద్ధి చేయాలన్నదే తన తపన అని ఇపుడు తాను ఒక సామాన్య పార్టీ కార్యకర్తగానే సేవలందిస్తానన్నారు. కొన్నేళ్లుగా భండారా జిల్లాకు బయటి ప్రాంత మంత్రులు గార్డియన్‌లుగా వస్తున్నారని, దీనివల్ల జిల్లా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. తన రాజీనామాను పార్టీ నాయకులకు పంపించానని, వారి స్పందన కోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు.

# విశ్వాస పరీక్ష ఎదుర్కొంటున్న జర్మనీ ఛాన్సలర్ షోల్జ్



**బెర్లిన్, డిసెంబరు 16:** జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జర్ జర్మనీ పార్లమెంటు బుందేల్‌స్తాగ్‌లో విశ్వాసపరీక్షను ఎదుర్కొంటున్నారు. యూరోపియన్ యూనియన్‌లోని అత్యంత కీలక సభ్య దేశం అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా ఉన్న జర్మనీ ఇపుడు అంతర్గత సంక్షోభం ఎదుర్కొంటున్నది. షోల్జ్ ప్రభుత్వంలో మూడు పార్టీలు కలయికతో ప్రభుత్వం ఏర్పాటు చేసారు. సంకీర్ణలోని ఒకపార్టీనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్థికమంత్రిని తొలగించడంతోనే వివాదం ప్రారంభం అయింది. జర్మనీలో స్తంభించిన ఆర్థికవ్యవస్థను ఎలా గాడిలోపెట్టాలన్న కార్యా చరణలో విపరీత జాప్యంచేయడంపైనే షోల్జ్ ఆతడిని తొలగించారు. దీనితో ఆ మంత్రి బిజినెస్ సానుకూల పార్టీ సంకీర్ణకూటమినుంచి వైదొలగడంతో ఇపుడు షోల్జ్ విశ్వాసపరీక్షను ఎదుర్కొంటున్నారు. దీనితో ఇపుడు ఇద్దరు మధ్యేవాద అతివాద భాగస్వాములు మాత్రమే షోల్జ్‌కు మద్దతిస్తున్నారు. విశ్వాసపరీక్షలో ఓడిపోతే వెంటనే 60రోజుల్లోపు ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 23వ తేదీ నిర్వహించాలి. వాస్తవానికి ఏడునెలల కాలపరిమితి ఉన్నప్పటికీ షోల్జ్ పరిస్థితితో ముందే ఎన్నికలకు వస్తోంది. అధికార సోషల్ డెమొక్రాట్లు పార్లమెంటులో 207 స్థానాల్లో ఉన్నారు. మిగిలిన సంకీర్ణ భాగస్వాములు ఎన్విరాన్‌మెంటలిస్టునరగీన్స్ 117 మందివరకూ ఉన్నారు. వీరు విశ్వాస పరీక్షకు గైర్హాజరు కావాలనినిర్ణయించుకోవడంతో షోల్జ్‌కు ఓటమి ఖాయం అయిపోయింది. 733 సీట్ల పార్లమెంటులో షోల్జ్ 367 స్థానాల మెజార్టీ సాధించాలి.ఓటమి పాలయితే అధనయక్షుడు ఫ్రాంక్ వాల్టర్ సీన్‌మీయర్ ఎనిననకలను ప్రకటించాలి. జర్మనీకి స్థిరమైన సమర్థవంతమైన ఏకపార్టీ ప్రభుత్వం అవసరమని ఏనిర్ణయం తీసుకోవాలన్నా 21రోజులు తీసుకునే ప్రభుత్వం కాదని అధ్యక్షుడు చెపుతున్నారు. పార్లమెంటు రద్దుచేస్తే ఎన్నికలు 60 రోజుల్లోపు నిర్వహించాలని ఆయన సూచనప్రాయంగా చెప్పారు. ఉపాధికల్పన, పారిశ్రామికరంగం ఆధునీకరణ, పింఛన్ స్థాయిలు స్థిరంగా కొనసాగేటట్లు చూడాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వానిదే. ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పడం కూడా ఒక కీలక బాధ్యత అని ప్రచారం ప్రారంభించారు. వాస్తవానికి జర్మనీ ఉక్రెయిన్‌కు అతిపెద్ద మిలిటరీ సరఫరా దేశంగా ఉంది. అయితే సుదూరశ్రేణి తారస్ క్షిపణులను సరఫరాకు మాత్రం జర్మనీ అంగీకరించలేదు. దీనివల్ల రష్యాతో యుద్ధం మరింత భీకరంగా తయారవుతుందని అన్నారు. జర్మనీలో విశ్వాసపరీక్షలు అత్యంత అరుదుగా జరుగుతాయి. 8.3కోట్ల జనాభా ఉన్న ప్రజలు ఎప్పుడూ స్థిరమైన ప్రభుత్వాన్ని కోరుకుంటారు. ప్రపంచ యుద్ధం తర్వాత ఆరోసారి ఛాన్సలర్ విశ్వాస పరీక్షకు వస్తున్నారు. 2005 లో అప్పటి ఛాన్సలర్ గెర్హార్డ్ ష్రోడర్ పార్లమెంటును రద్దుచేసి ముందస్తు ఎన్నికలకు వచ్చారు. అయితే ఆ ఎన్నికల్లో వామపక్ష ముద్ర ఉన్న ఎంజెల్లా మర్కెల్ ఛాన్సలర్‌గా వచ్చారు.

# లక్నోలో కుంగిన రహదారి.. 20 అడుగుల భారీ గొయ్యి

## ట్రాఫిక్‌కు భారీగా అంతరాయం



**లక్నో, డిసెంబరు 16:** రహదారి మధ్యలో కుంగింది. దీంతో 20 అడుగుల లోతైన భారీ గొయ్యి ఏర్పడింది. ఇది చూసి స్థానికులు భయాందోళన చెందారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ రోడ్డును మూసివేశారు. దీంతో భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. సోమవారం ఉదయం వికాస్‌నగర్ మెయిన్‌రోడ్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ముందున్న రోడ్డు కుంగిపోయింది. దీంతో 20 అడుగుల లోతులో పెద్ద గొయ్యి ఏర్పడింది. ఇది చూసి స్థానికులు భయాందోళన చెందారు. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదు. కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, మున్సిపల్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రోడ్డు కుంగడంతో ఏర్పడిన పెద్ద గోతిని పరిశీలించారు. ముందుజాగ్రత్త కోసం అక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆ రోడ్డును మూసివేశారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. మరోవైపు ఈ ప్రాంతంలో తరచుగా రోడ్లు కుంగి భారీగా గోతులు ఏర్పడుతున్నాయని స్థానికులు విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు.

# విధినిర్వహణలోని పోలీసులు మొబైల్‌ఫోన్ల వాడకం బంద్

## హర్యానా డిజిపి ఉత్తర్వులు జారీ

**చండీఘర్, డిసెంబరు 16:** విధినిర్వహణలో ఉన్న సమయంలోనే మొబైల్ ఫోన్లలో తలమునకలవుతున్నారని హర్యానా ప్రభుత్వం పోలీసులకు కొత్త ఆదేశాలు జారీచేసింది. విధులకు వెళ్లే ముందు హర్యానా పోలీస్ కానిస్టేబుళ్లు మొత్తం తమతమ మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను కార్యాలయంలో అప్పగించాలని ఆదేశాలు జారీచేసింది. అన్ని పోలీస్ స్టేషన్లలోను, అన్ని పోలీస్ పోస్టుల్లోను, పోలీస్ లైన్లలో కూడా ఈ ఆదేశాలు అమలవుతాయని హర్యానా పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు వెలువరించారు. వారి ఇన్‌ఛార్జి మొబైల్‌ఫోన్‌తో



మాత్రమే వారు తమ కుటుంబసభ్యులతో మాట్లాడతారని అధికారిక సమాచారం కోసం అయితే పోలీస్ వైర్‌లెస్ వ్యవస్థ ఉండనే ఉందని పోలీస్ శాఖ వెల్లడించింది. హర్యానా డిజిపి శత్రుజీత్ కూర్ ఈనెల 10వ తేదీ అన్ని జిల్లాల ఎస్పీలకు ఈ సర్క్యులర్లు పంపించారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ డ్యూటీలో ఉన్నపుడు ఎలాంటి మొబైల్‌ఫక్షన్ వాడకూడదని, లా అండ్‌ఆర్డర్ డ్యూటీ, విఐపి డ్యూటీ, విఐపి డ్యూటీ, వాహణాల తనిఖీ, పిసిఆర్ లైదా రైడర్ డ్యూటీ, దాడులు, రహస్య సమావేశాలు, శిక్షణా తరగతుల్లోకూడా మొబైల్ ఫోన్లు వాడకూడదని డిజిపి వెల్లడించారు. అలాగేపోలీసు సిబ్బంది వారి విధినిర్వహణ వివరాలు, విధుల్లో ఉన్న ప్రాంతం, ఇతరత్రా రహస్య సమాచారం సోషల్‌మీడియాలో షేర్‌చేయకూడదని తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బంది మొబైల్ ఫోన్లతోనే గడుపుతున్నందున ప్రజాభద్రత కొరవడు తున్నదని, పోలీస్ శాఖప్రతిష్టను కూడా దెబ్బతీస్తున్నట్లు డిజిపి తెలిపారు. టీమ్ ఇన్‌ఛార్జి మినహా మరెవ్వరూ కూడా మొబైల్ లేదా ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరం తీసుకెళ్లకూడదని అన్నారు. ఈ ఆదేశాలు అందరూయూనిట్ ఇన్‌ఛార్జిలు, సూపర్‌వైజరీ అధికారులు విధిగా అమలుచేయాలని తరచూ తనిఖీలుకూడా చేయాలని కోరారు. డ్యూటీలో ఉన్నపుడు మొబైల్‌ఫోన్లతో గడుపుతున్న వారిని ఓ కంట కనిపెట్టాలని, సోషల్ మీడియా వాడేవారిని మరింతగా మందలించాలని కోరారు. దీనివల్ల పనిసామర్థ్యం పెరగడంతోపాటు పోలీసులు కేవలం తమ శాఖ విధులకే పరిమితం అవుతారని డిజిపి పేర్కొన్నారు.

# ఫ్రెంచ్ ద్వీపకల్పం మాయోట్‌లో తుఫాన్ బీభత్సం 1000 మంది మృత్యువాత?



**కేప్‌టౌన్, డిసెంబరు 16:** హిందూ మహాసముద్రంలో ఫ్రెంచ్ ద్వీపకల్పం మాయోట్‌లో ఛీడో తుపాను బీభత్సం సృష్టించింది. దీని ధాటికి దాదాపు 11 మంది మృతి చెందారు. మరో తొమ్మిది మంది పరిస్థితి విషమంగా ఉందని, 246 మంది తీవ్రంగా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఆగ్నేయ హిందూ మహాసముద్రంలో ఏర్పడిన ఈ తుపాన్ కారణంగా మాయోట్ భారీగా నష్టాన్ని చవిచూసిందని తెలిపారు. పక్కన్ను కొమొరోస్, మడగాస్కర్ ద్వీపాలపైనా ఛీడో ప్రభావం చూపింది. మృతుల సంఖ్య వెయ్యి వరకు చేరే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గత 90 యేళ్లలో మాయోట్ ఇలాంటి తుపానును చూడలేదన్నారు.

# వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకే రాజ్యాంగంలో సవరణలు చేసిన కాంగ్రెస్

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఘాటు విమర్శలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకుని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరఫున కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై ఘాటు విమర్శలు చేశారు. కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని దుయ్యబట్టారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్ర్యం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకుని నిలబడింది. వాక్‌స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోంది అని సీతారామన్ మండిపడ్డారు. ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు. కాంగ్రెస్ చేసిన సవరణలు రాజ్యాంగం బలోపేతానికి కాదు. అధికారంలో ఉన్నవారిని రక్షించుకోవడానికి కుటుంబం కోసం ఈ ప్రక్రియను ఉపయోగించారు అని వ్యాఖ్యలు చేశారు. ఇందిర అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని నిలిపివేయాలని ప్రయత్నించారని



బిజెపి చీఫ్, కేంద్ర మంత్రి జెపి నడ్డా విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి అభ్యంతరం వ్యక్తమైంది.

## గోబెల్స్‌కన్నా అవాస్తవాలను ప్రచారం చేస్తున్న బిజెపి

### రాజ్యాంగంపై చర్చ నేపథ్యంలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే వ్యాఖ్యలు

రాజ్యసభలో రాజ్యాంగంపై వాడివేడి చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేసిన కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్, బిజెపిపై కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జునఖర్గే విరుచుకుపడ్డారు. నిర్మలాసీతారామన్ జెఎన్‌యూ నుంచి పట్టభద్రురాలు, ఆర్థిక నిపుణురాలు కావచ్చు గానీ, ఆమె చర్యలు మాత్రం బాగాలేవంటూ విమర్శించారు. బిజెపి విభజన సూత్రాన్ని నమ్ముతోంది. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కావాలి. బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను బిజెపి కించపరుస్తోంది. దేశం కోసం బిజెపి ఎప్పుడూ పోరాటం చేయలేదు. అలాంటి వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరం. రాజ్యాంగానికి బిజెపి అనుకూలమా? వ్యతిరేకమా? ప్రాథమిక సమస్యల పరిష్కారానికి బిజెపికి ఆసక్తి లేదు. జాతీయ జెండా, రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించనివారు రాజ్యాంగంపై మాకు పాఠాలు చెబుతున్నారు. అవాస్తవాలతో దేశాన్ని తప్పుదోవపట్టిస్తున్నారు. గోబెల్స్ కంటే కూడా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆహార భద్రత చట్టం కొవిడ్ సమయంలో పేదలను ఆదుకొంది.

రాజ్యాంగం బలోపేతానికి ప్రధాని ఏం చర్యలు తీసుకున్నారు? ఏం సాధించామో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి అన్నారు. మనుస్మృతి ఆధారంగా లేదని రాజ్యాంగాన్ని ఆరెస్సెస్ వ్యతిరేకించింది. రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను వారు అంగీ కరించలేదు. 2002 జనవరి 26న తొలిసారి ఆరెస్సెస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎగుర వేయాల్సిన తప్పనిపరిస్థితి ఎదురైంది. ప్రధాని నరేంద్రమోడీ అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలకు రూ.15 లక్షలు చొప్పున వేస్తానని అవాస్తవాలు చెప్పారు. రాజ్యాంగాన్ని బలోపేతం చేసేందుకు గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోడీ ఏం చేశారు? 1971లో పాకిస్థాన్‌ను భారత్ ఓడించి తూర్పు పాకిస్తాన్‌కు విముక్తి కల్పించిన రోజును విజయ్‌దివస్‌గా చేసుకొం టున్నాం. బంగ్లాదేశ్‌లో మైనారిటీలను ఆదుకోవ డంలో ఇందిరాగాంధీని బిజెపి నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలి అని సూచించారు.


# వచ్చే యేడాది బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు

## కీలక ప్రకటన చేసిన ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్



**ఢాకా, డిసెంబరు 16:** రాజకీయ అనిశ్చితిలో ఉన్న బంగ్లాదేశ్ ఎన్నికలపై తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది చివర్లో కానీ, 2026 ప్రారంభంలో కానీ సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు స్టేట్ టెలివిజన్‌తో మాట్లాడారు. బంగ్లాలో ఈ యేడాది జనవరిలో ఎన్నికలు జరిగాయి. అప్పుడు మళ్లీ విజయం సాధించిన షేక్ హసీనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిపక్ష పార్టీలు ఆ ఎలక్షన్‌కు దూరంగా ఉండటంతో ఆమె నేతృత్వంలోని అవామీ లీగ్‌కు సునాయాసంగా గెలుపు దక్కింది. ఆ ఎన్నికలు జరిగిన తీరు అంతర్జాతీయ ఆందోళనకు దారి తీసింది. ఇక ఆ తర్వాత రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో హసీనా తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆందోళనలు తీవ్రంగా ఉండటంతో ఆమె దేశం విడిచి, భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. ఆమె రాజీనామాతో బంగ్లాలో అవామీలీగ్ ప్రభుత్వం పడిపోయింది. ప్రస్తుతం మహ్మద్ యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది. ఎన్నికల సంస్కరణలు, ఓటర్ల జాబితా తయారీల ఆధారంగా తేదీని నిర్ణయిస్తామని తెలిపారు.

# విమానాల్లో రష్యాకు తరలిన సిరియా సంపద



**డమాస్కస్, డిసెంబరు 16:** కొన్నేళ్లుగా అంతర్యుద్ధంలో మునిగిపోయిన సిరియా నుంచి బషర్ అల్‌అసద్ గుట్టుచప్పుడు కాకుండా భారీగా నగదును రష్యాకు తరలించారట. ఈ విషయాన్ని ఆంగ్ల వార్తా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ కథనంలో పేర్కొంది. 2018-19 మధ్య దాదాపు రెండు టన్నులు తూగే 100 డాలర్ల బిల్లులు, 500 యూరో నోట్లను విమానాల్లో కుక్కి మాస్కోకు తరలించారు. అప్పట్లో సిరియాపై పశ్చిమదేశాల ఆంక్షలు ఉండటంతో.. వాటిని తప్పించుకొనేందుకే ఇలా చేశారు. ఈ మొత్తం దాదాపు 250 మిలియన్ డాలర్లు (రూ.2.1 వేల కోట్లు)గా అనుమానిస్తున్నారు.

**ఒత్తిడి నుంచి బయటపడేందుకు:** సిరియా సెంట్రల్ బ్యాంకుకు చెందిన విమానాలు తరచూ మాస్కోలోని వ్యూంకోవ్ ఎయిర్‌పోర్టుకు చేరుకొనేవి. అక్కడ రష్యా బ్యాంకుల్లో నగదు జమ చేసేవి. మార్చి 2018 నుంచి సెప్టెంబరు 2019 మధ్యలో ఈ బదలాయింపు జరిగింది. 2019 మేలో ఒక విమానంలో దాదాపు 10 మిలియన్ డాలర్ల విలువైన నగదును పంపినట్లు గుర్తించారు. ఆ సమయంలో సిరియా ఆర్థికవ్యవస్థకు రష్యా ఊపిరి అందించినట్టయింది. 2018 నాటికి ఆంక్షల కారణంగా గ్లోబల్ ఫైనాన్షియల్ వ్యవస్థల నుంచి సిరియాను బయటకు నెట్టేశారు. దీంతో విదేశాలతో వ్యాపారం చేయాలంటే నగదు రూపంలో లావాదేవీలు జరపాల్సిన పరిస్థితి తలెత్తింది. అంతర్జాతీయ ఆంక్షలకు బైపాస్ చేయడానికి ఇది బలమైన ఆయుధంగా వాడుకొన్నారు. ఆర్థిక, సైనికపరమైన సాయాలు క్రెమ్లిన్ నుంచి అందేవి. ముఖ్యంగా వాగ్నర్ కిరాయి సైన్యం అసద్ పక్షాన నిలబడటంతో ఆయన సిరియాపై పట్టు కొనసాగించగలిగారు. రష్యా బ్యాంకుల్లో ఒక్కసారిగా భారీ మొత్తాల్లో విదేశీ మారకద్రవ్యం డిపాజిట్లపై అమెరికా మాజీ విదేశాంగ శాఖ సహాయ మంత్రి డేవిడ్ షేంకర్ స్పందించారు. అసద్ తన అక్రమ సంపదను కాపాడుకోవడం సిరియా పరిమిత వనరులపై నియంత్రణ సాధించేందుకు ఇలా చేసినట్లు పేర్కొన్నారు. అసద్ సంపదకు సంబంధించి నిర్వహణకు జెపి మోర్గాన్ సంస్థలో పనిచేసిన ఓ మాజీ ఉద్యోగి సాయం చేసినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక పేర్కొంది.

# బంగ్లాదాడులపై భారత్ గళం విప్పాలి

## కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ మాట్లాడారు. ఆ దాడులపై భారత్ గళం విప్పాలని కోరారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందూ, క్రిస్టియన్‌లపై జరుగుతున్న దాడులపై భారత ప్రభుత్వం గళం విప్పాలి. ఆ దేశంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వాన్ని కోరాలి అని అన్నారు. విజయ్‌దివస్ సందర్భంగా 1971 యుద్ధంలో అమరులైన వారికి లోక్‌సభ వేదికగా సెల్యూట్ చేశారు. ఆనాటి తూర్పు పాకిస్తాన్ పరిస్థితిని ఇందిరాగాంధీ ధైర్యంగా చక్కదిద్దిరని కొనియాడారు. ప్రియాంక బ్యాగ్ అందరిదృష్టిని ఆకర్షించింది. దానిపై పాలస్తీనా అని ఇంగ్లీష్‌లో రాసి ఉంది. ఇజ్రాయెల్ దాడులతో దుర్భర పరిస్థితులను అనుభవిస్తోన్న పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఆమె దానిని తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనారిటీలపై దాడులు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి. దీనిపై ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ దాడులను నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు.

# నెహ్రూ లేఖలను అందచేయాలి

## రాహుల్‌కు ప్రధానుల సంగ్రహాలయ లేఖలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత తొలిప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానుల సంగ్రహాలయ కాంగ్రెస్‌ఎంపి రాహుల్‌గాంధీకి లేఖరాసింది. వాటిని 2008లో పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తీసుకున్నారని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని కోరింది. చారిత్రక ప్రాధాన్యం కలిగిన నెహ్రూ లేఖలను జవహర్‌లాల్ నెహ్రూ స్మారకం 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో 51 బాక్సుల్లో ప్యాక్‌చేసిన వాటిని సోనియా గాంధీకి పంపించారు. అప్పటినుంచి అవి ఆమెవద్దనే ఉన్నాయి. వాటిని తిరిగి అప్పగించాలని సెప్టెంబరులోనే పిఎంఎంఎల్ కోరింది. మరోసారి రాహుల్‌కు డిసెంబరు 10న అదే తరహా అభ్యర్థన చేసింది. కనీసం ఫోటో కాపీలు లేక డిజిటల్‌కాపీలు అయినా అందించాలని కోరినట్లు తాజాగా సమాచారం వెలుగులోకి వచ్చింది. నెహ్రూ, ఎడ్వినా మౌంట్‌బాటెన్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, జయప్రకాశ్‌నారాయణ్, పద్మజా నాయుడు, విజయలక్ష్మీపండిట్, అరుణా అసఫ్ ఆలీ, బాబు జగజ్జీవన్‌రామ్, గోవింద్ వల్లభ్‌పంత్ వంటి ప్రముఖులమధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు వాటిలో ఉన్నాయి. జాతినిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ప్రధానుల జ్ఞాపకాలతోప్రధాని సంగ్రహాలయాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.

17-12Pg6exHMNWJQE.qxd:17-12Pg6exHMNWJQE.qxd 01/01/01 9:07 AM Page 1



# జాతీయ స్థాయి చేతిరాత పోటీల విజేతలకు అభినందనలు తెలిపిన కృష్ణా కలెక్టర్ డికె బాలాజీ



జాతీయ స్థాయి చేతిరాత పోటీల విజేతలతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**విజయవాడ, డిసెంబర్ 16,ప్రభాతవార్తప్రతినిధి:** మంచి చేతిరాత మనస్సుకు అద్దం పడుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.పాఠ్యపుస్తకాలు చదివితే మంచి విషయ పరిజ్ఞానం పొందగలుగుతారన్నారు .పాఠ్యపుస్తకాలు చదవటం అలవాటు చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అఖిల భారత చేతి రాత గ్రాఫాలజీ అసోసియేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో 2024 జులై 14న దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయస్థాయి చేతిరాత పోటీలలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేతి వ్రాత చూస్తే క్యారెక్టర్ తెలుస్తుందనే నానుడి ఉందన్నారు. రైటింగ్ ప్రాక్టీస్ రాను రాను తగ్గుతున్న పరిస్థితులలో హ్యాండ్ రైటింగ్ పోటీలు విద్యార్థుల్లో విద్యపట్ల ఆసక్తిని, స్ఫూర్తిని కలిగిస్తామన్నారు. ఐఏఎస్ పరీక్షలు రాసేటప్పుడు హ్యాండ్ రైటింగ్ క్లాసులకు తాను వెళ్లిన విషయం కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. మంచి చేతి వ్రాత తో పాటు వేగంగా రాయడం తోనే విజయం సాధిస్తారని, ఐఏఎస్ వంటి పరీక్షల్లో ఐదు నిమిషాల్లో ఒకటిన్నర పేజీలు రాయాల్సి ఉంటుందని అన్నారు. బాల్యంలోనే చేతివ్రాత పట్ల ఆసక్తి కలిగి నేర్చుకోవడం చాలా సంతోషంగా ఉందని, మీ చేతి వ్రాత లాగానే మీ భవిష్యత్తు కూడా బాగుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. విజేతలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు స్ఫూర్తినిస్తూ మార్కులే జీవితం కారాదని, విషయ జ్ఞానం అవగాహన ముఖ్యమన్నారు. ఫలితంగా సొంతంగా రాయడం అలవాటు అవుతుందన్నారు. అఖిలభారత చేతి వ్రాత అండ్ గ్రాఫాలజీ అసోసియేషన్ కార్యదర్శి పి భువనచంద్ర మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ పోటీలలో 3 లక్షల మంది పాల్గొన్నారని, జాతీయస్థాయిలో జిల్లాకు చెందిన 5 మంది విద్యార్థులు గెలుపొందగా, వీరితోపాటు రాష్ట్ర, జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు మెడల్స్ అందజేసినట్లు తెలిపారు. ఆయా పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ప్రజావేదిక షెడ్యూల్ విడుదల

**విజయవాడ డిసెంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళగిరిలోని తెదేపా కేంద్రకార్యాలయంలో జరుగుతున్న ప్రజావేదికలో ఈ రోజు ం నుంచి ఈ నెల 28 వరకు పాల్గొనే మంత్రులు, నేతల వివరాల్ని పార్టీ ఆదివారం ప్రకటించింది. 16న మాజీ మంత్రులు కేఎస్ జవహర్, దేవినేని ఉమామహేశ్వరరావు, ఏపీ లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు 17న ప్రభుత్వ సలహాదారు ఎండీ షరీఫ్, వర్ల రామయ్య, దీపక్‌రెడ్డి 18న రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు మల్ల సురేంద్ర 19న మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, గండి బాబ్జి 20న మంత్రి సవిత, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, గొట్టిముక్కల రఘురామరాజు, 21న గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి పల్లా శ్రీనివాసరావు, ఆనం వెంకటరమణారెడ్డి 23న ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, శాప్ చైర్మన్ రవినాయుడు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, 24 న మంత్రి గుమ్మడి సంధ్యారాణి మంతెన రామరాజు, దేవదత్ 26న మంత్రిబీసీ జనార్దన్‌రెడ్డి రెడ్డి సుబ్రహ్మణ్యం, పీలా గోవింద సత్యనారాయణ 27 న పురపాలకశాఖ మంత్రి నారాయణ, పల్లా శ్రీనివాసరావు, బొడ్డు వెంకటరణచౌదరి 28న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పల్లా శ్రీనివాసరావు బి.శ్రీనివాసులు పాల్గొననున్నారు.

# దక్షిణ మధ్య రైల్వేలో ఆరుగురికి అవార్డులు

### - 21న 69వ వారోత్సవాలు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 16,ప్రభాతవార్త** భారతీయ రైల్వే 69వ వారోత్సవాలను పురస్కరించుకుని దేశస్థాయిలో అత్యుత్తమ ప్రతిభా సామర్థ్యాలను 101మంది సిబ్బందికి రైల్వే బోర్డు అతి విశిష్ట రైల్ సేవ పురస్కారంతో సత్కరించనున్నట్లు రైల్వే బోర్డు సంయుక్త కార్యదర్శి ప్రకటించారు. ఇప్పటికే రైల్వే శాఖలో 2023-24ఆర్థిక సంవత్సరంలో,జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన రైల్వే జోన్‌లను,విభాగాలను గుర్తించి ఎంపిక చేసిన రైల్వే బోర్డు తాజాగా సోమవారం రైల్వే సిబ్బందికి రైల్వే బోర్డు వ్యక్తిగత అవార్డులను ప్రకటించింది. న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం,భారత్ మండపంలో ఈ నెల 21న శనివారం జరిగే 69వ రైల్వే వారోత్సవ వేడుకలలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విజేతలకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేస్తారన్నారు. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే నుంచి రైల్వే బోర్డు అవార్డుకు ఎంపికైన వారు సికింద్రాబాద్‌లోని పిసిసిఎం కార్యాలయంలో సిసిఐ/సిసిఎస్‌గా పనిచేస్తున్న గుంతకల్లు వాసి ఆంథోనీ దొరైరాజ్,సీనియర్ డిఇఎన్‌కో-ఆర్డినేషన్‌గా పనిచేస్తున్న జె వెంకట అనూష,సీనియర్ డిసిఎంగా పనిచేస్తున్న వావిల్లపల్లి రాంబాబు,సుహీత్ శర్మ,ఎస్ఎస్ఇలుగా పనిచేస్తున్న ఆదినారాయణ,వినోద్‌లు ఎంపికయ్యారు. ఇదిలా ఉండగా ఆయా రైల్వే జోన్‌ల వారిగా రైల్వే బోర్డు అవార్డులకు ఎంపికైన వారి వివరాలు ఇలా వున్నాయి. సెంట్రల్ రైల్వే-07,ఈస్ట్ కోస్ట్ రైల్వే-03,ఈస్ట్ సెంట్రల్ రైల్వే-05,ఈస్ట్రన్ రైల్వే-08,నార్త్ సెంట్రల్ రైల్వే-05,నార్త్ ఈస్ట్రన్ రైల్వే-06,నార్త్ ఫ్రంటైర్ రైల్వే-02,నార్థన్ రైల్వే-12,నార్త్ వెస్ట్రన్ రైల్వే-04,సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే-02,సౌత్ ఈస్ట్రన్ రైల్వే-07,సదరన్ రైల్వేవ-08,నైరుతి రైల్వే-04,వెస్ట్ సెంట్రల్ రైల్వే-02,పశ్చిమ రైల్వే-08,సిఎల్‌డబ్ల్యు-01, డిఎండబ్ల్యు- 01,ఐసిఎఫ్- 01,ఎన్ఎఫ్ ఆర్‌సి-01,ఆర్‌సిఎఫ్-01,ఆర్‌డిఎస్‌ఓ పరిశోధన సంస్థకు-01,రైల్వే బోర్డుకు-06చొప్పున మొత్తం 101అతి విశిష్ట రైల్ సేవ పురస్కారాలతో రైల్వే బోర్డు సత్కరించనున్నట్లు ఆయన వివరించారు.



# రాష్ట్రానికి పోలవరం, అమరావతి రెండు కళ్లు

### - 2019తరువాత కూడా టిడిపి అధికారంలో ఉంటే 2021నాటికి ప్రాజెక్టు పూర్తయ్యేది
### - రూ.12,150 కోట్లను మొదటిదశ గా కేంద్రం మంజూరు చేసిందని.. రూ.2150 కోట్లు నిధులను విడుదల చేశారు
### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**పోలవరం (విజయవాడ),డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ఐకానిక్ ప్రాజెక్ట్, యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు చంద్రబాబు స్పష్టం చేసారు.సోమవారం సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ముందుగా హెలికాప్టర్ ద్వారా గగన తలం నుంచి సీఎం ప్రాజెక్టును పర్యవేక్షించారు. తర్వాత హిల్ వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టుని పరిశీలించారు. పోలవరం గ్యాప్ 1, గ్యాప్ 2, డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను పరిశీలించి ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. ప్రాజెక్టు రోడ్డు మార్గం ద్వారా నిర్మాణ ప్రాంతానికి వెళ్లి అక్కడి పనులను సీఎం పరిశీలించారు. డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను సందర్శించారు. పనుల పురోగతిపై అధికారులు, ప్రాజెక్టు ఇంజినీర్లతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు భవిష్యత్తు నిర్మాణాల షెడ్యూల్ ను విడుదల చేశారు. ప్రాజెక్టుని పరిశీలించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లు అని సీఎం అన్నారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి తెలిపారు. పోలవరం వల్ల 7 లక్షల 20 వేల ఎకరాల కొత్త ఆయకట్టు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. 28 లక్షల మందికి తాగునీరు, 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి అవుతుందని వెల్లడించారు. విశాఖ పారిశ్రామిక అవసరాలు, తాగునీటికి 23 టీఎంసీలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. పోలవరం పూర్తిచేసి నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి గేమ్ ఛేంజర్‌గా తయారవుతుందని స్పష్టం చేశారు. పట్టిసీమ ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేశామన్న సీఎం, గొల్లాపల్లి రిజర్వాయర్ వస్తే చాలావరకు ఇబ్బంది ఉండదని వెల్లడించారు. వెలిగొండ ఇరిగేషన్‌కు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి వస్తుందని, అక్కణ్నుంచి బనకచర్లకు తీసుకెళ్లొచ్చని అన్నారు. నేరుగా విశాఖకు తరలిస్తూ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వంశధారకు వెళ్తుందని, ఇవి పూర్తిచేయగలిగితే రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ఉపయోగకరమని పేర్కొన్నారు. 2019 వరకు రేయింబవళ్లు పనిచేశాం: శ్రీకాకుళం నుంచి కర్నూలు, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి వరకు నీటి సమస్య ఉండదని, ప్రాజెక్టు ప్రాముఖ్యత చూస్తే 50 లక్షల క్యూసెక్కులు డిశ్చార్జ్ చేసే సామర్థ్యం ఉంటుందన్నారు. 93 మీటర్లు డయా ఫ్రం వాల్, అత్యంత ఎత్తైన స్పిల్ వే గేట్లు, బహుళ ప్రయోజనాల కోసం వినియోగించే ప్రాజెక్టు పోలవరం అని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు రేయింబవళ్లు పనిచేశామని, ముందుజాగ్రత్త చర్యతో 2014లో సీఎం కాగానే ఏడు ముంపు మండలాలు ఇవ్వకపోతే ప్రమాణం చేయనని చెప్పానని గుర్తు చేశారు. 28 సార్లు క్షేత్రస్థాయి పరిశీలన చేశా: మొదటి కేబినెట్ పెట్టుకుని 7 మండలాలు ఇచ్చిన తర్వాతే పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేశారని, ఒక్క రోజులో స్పిల్ ఛానల్‌లో 32 వేల 215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నిస్ రికార్డు కూడా బ్రేక్ చేశామని తెలిపారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ రెండూ పూర్తిచేశామని, డయాఫ్రం వాల్‌ను 414 రోజుల్లో పూర్తిచేసినట్లు వెల్లడించారు. 2 కిలో మీటర్ల పొడవుతో దాదాపు 100 మీటర్లు డయాఫ్రం వాల్‌కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. స్పిల్‌వే గేట్లన్నీ డిజైన్ చేసి గేట్లన్నీ అమర్చామని, ప్రతి పనిని పీపీఏ, సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతిస్తూ వచ్చారన్నారు. 72 శాతం పనులు పూర్తిచేశామని, 28 సార్లు క్షేత్రస్థాయి పరిశీలన చేశానని గుర్తు చేశారు. రెండో వారంలో పోలవరానికి సీఎం చంద్రబాబు పనుల షెడ్యూల్ ప్రకటన రివర్స్ టెండరింగ్ పేరుతో సర్వనాశనం చేశారు: 82 సార్లు వర్చువల్‌గా సమీక్షలు చేశానన్న సీఎం, సోమవారాన్ని పోలవరంగా చేసుకుని సమీక్షలు చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వం 2019లో అధికారంలోకి రాగానే పోలవరం కాంట్రాక్టర్‌ను మారుస్తామని చెప్పారని, బలవంతంగా 2019 జులైలో నోటీసులిచ్చి సైట్ నుంచి వెళ్లిపోవాలని ఆదేశాలిచ్చారని పేర్కొన్నారు. 15 నెలలపాటు ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని, రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టును సర్వనాశనం చేశారని మండిపడ్డారు. 50 లక్షల క్యూసెక్కుల నీళ్ల డిశ్చార్జ్‌కు మనం నిర్మాణాలు చేశామన్న సీఎం, ఆగస్టు, అక్టోబర్‌లో వరదలకు డయాఫ్రం వాల్ పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. దాని తర్వాత పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని, పట్టించుకోలేదని దుయ్యబట్టారు. అసమర్థత, అవగాహనరాహిత్యం, అవినీతి, కుట్ర అన్నీ కలిపి పోలవరాన్ని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020లో రెండూ కాఫర్ డ్యామ్‌ల వద్ద నీరు చేరి దెబ్బతినే పరిస్థితి వచ్చిందని, రూ.2400 కోట్లు అదనంగా అయిందని అన్నారు. న్యూ డయాఫ్రం వాల్ రూ.990 కోట్లు అవుతుందని, అప్పట్లో ఇది రూ.440 కోట్లతో పూర్తి చేశామని పేర్కొన్నారు. శాండ్ ఫిల్లింగ్‌కు రూ.360 కోట్లు ఖర్చయ్యిందని, మొత్తం కలిసి రూ.2,400 కోట్లు అదనంగా ఖర్చయ్యిందని వెల్లడించారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించారని గత ప్రభుత్వంపై మండిపడ్డారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతానికి చెందిన పనులు, పనుల పురోగతి సంబంధించిన వివరాలు పిపిటి ద్వారా ముఖ్యమంత్రి కి వివరించారు. సాంకేతిక పరమైన అంశాలతో కూడిన నివేదికను సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రికి స్టేజ్ వారీగా వివరించడం జరిగింది. రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. మనోహర్ , ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ , ఎమ్మెల్యే లు చిర్రి బాలరాజు, మిరియాల శిరీష దేవి, మద్దిపాటి వెంకట రాజు, బత్తుల బలరామ కృష్ణ, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్ , కామినేని శ్రీనివాస్, కొలికపూడి శ్రీనివాస రావు , పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి సాయి ప్రసాద్, సలహాదారు ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎమ్. వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్లు వెట్రిసెల్వి , పి ప్రశాంతి, ఏ ఎస్ దినేష్ కుమార్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ఎస్. రామ సుందర్ రెడ్డి, పి ఐ పి చీఫ్ ఇంజనీర్ కె. నరసింహా రెడ్డి, కేడీఎస్ సి ఈ బి. రాంబాబు , స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎనర్జీ కే. విజయనంద్, పీపీఏ మెంబర్ సెక్రటరీ ఎమ్. రఘురాం, మెగా డైరెక్టర్ సి హెచ్ పి సుబ్బయ్య, మెయిల్ సిఓఓ ఏ. సతీష్ బాబూ, మేసర్స్ బేయర్ మ్యాక్స్, జెసి పి. ధాత్రి రెడ్డి, అభిషేక్ గౌడ , పి వో ఐటిడిఏ పీవో అపూర్వ భరత్, సబ్ కలెక్టర్ కే. కల్పశ్రీ, తదితరులు పాల్గొన్నారు. పోలవరంలో పర్యటన ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు తిరిగి అమరావతి సెక్రటేరియట్‌కు బయలుదేరి వెళ్లారు.

# క్షయపై వందరోజుల అవగాహనా శిబిరాలు

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:**క్షయ ం లేని భారదేశం కోసం కేంద్రప్రభుత్వం తలంపెట్టిన వందరోజుల అవగాహనా శిభిరాలకు అనుగుణంగా యన్.టి.ఆర్ జిల్లా క్షయ నియంత్రణా విభాగం, వాసవ్య మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఆటోనగర్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐలా చైర్మెన్ సుంకర దుర్గాప్రసాద్ ఐ.ఈ.సి స్టాల్ ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవ్య మహిళా మండలి అపోలో టైర్స్ సంయుక్త ఆద్వర్యంలో ఆటోనగర్ కార్మికులకు చేస్తున్న సేవలకు గాను సంస్థకు అభినందనలు తెలియజేసారు. ఆటోనగర్ లోని కార్మికులు ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉండాలని, ఏదైనా అనారోగ్య సమస్యలు ఏర్పడితే అశ్రద్ధ చేయకుండా డాక్టరు ను సంప్రదించి చికిత్సను తీసుకోవాలని ఆయన హితవు పలికారు. అనంతరం జిల్లా క్షయ నియంత్రణ సమన్వయకర్త సి.హెచ్. దినేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధిలక్షణాలైన 15 రోజుల నుండి దగ్గు. కళ్లె పడటం, సాయంత్రం వేళలో జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు కోల్పోవడం, చిరు చమటతో పాటు గుండెలో నొప్పి ఇలా ఏలక్షణాలున్నా దగ్గరలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన అన్నారు. ఒక వేల క్షయగా నిర్ధారణ అయితే ఆరు నెలలు మందులతో పాటు పౌష్టికాహారం కొరకు ప్రతినెల వెయ్యి రూపాయలను ప్రభుత్వం ఇస్తుందని కావున క్షయ ను పూర్తిగా నివారించవచ్చని దీనిపై అపోహలు మాని ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉంటే దీనిని 2030 లోపు దేశం నుండి పరదోలవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తపరచారు. ఈ అవగాహనా శిభిరాలు ఆటోనగర్ తో పాటు విజయవాడ పరిసర ప్రాంతాలలైన కామినేని నగర్, రామలింగేశ్వర్ నగర్, యనమలకుదురు కట్ట, సనత్ నగర్, రాణిగారితోట, క్రిష్ణలంక, రాజీవ్ నగర్, కండ్రిక తదితర ప్రాంతాలలో కూడా ఏర్పాటు చేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలా పాలకవర్గ సభ్యులు, యెస్.టి.యస్ కె.ఉమా మహేశ్వర రావు, వాసవ్య మహిళా మండలి సిబ్బంది డాక్టర్ ఆర్. స్వర్ణలత, కె.శ్రీనివాసరావు,

వి. రాజామోహన్ రావు, ఎ.సత్యప్రసాద్, డి.వీరాంజనేయులు, యస్.కె.ఫిరోజ్ బాషా. కృష్ణారెడ్డి, రమాదేవి, సాయి దుర్గారావు, కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ సిబ్బంది వై.రాయప్ప, అంకారావు, కె. శిషుకుమార్, ఎ.ప్రసాద్, యం.గణేష్ మరియు పీర్ ఎడ్యుకేటర్లు బలరాము. గిరిబాబు. కె.వి కృష్ణారావు, వి.తాతారావు పాల్గొన్నారు.

# రైల్వే పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అవిశ్రాంత కృషి

### డిఆర్ఎం విజయకుమార్




**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 16,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు తమ యంత్రాంగం అవిశ్రాంతంగా కృషి చేస్తుందని డిఆర్ఎం ఎం విజయకుమార్ అన్నారు. స్థానిక రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో సోమవారం రైల్వే సిబ్బంది విభాగం పెన్షన్ అదాలత్‌ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,సీనియర్ డిపిఓ క్యాప్రియల్ అరోరా,సీనియర్ డిఎఫ్ఎం పగడాల వి రామిరెడ్డిలు మాట్లాడుతూ రైల్వే అభివృద్ధికి రేయింబవళ్లు అవిశ్రాంతంగా కృషి చేసిన తమ సీనియర్‌లను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత పెన్షన్ అదాలత్‌కు 179దరఖాస్తులు వచ్చాయని వాటిలో 139కిపైగా దరఖాస్తులను పరిష్కరించగా మిగిలిన వాటిని,పెన్షన్ అదాలత్‌లో తాజాగా మరో 31కేసులను నమోదు చేయడం జరిగిందని వీటిని కూడా సాధ్యమైనంత మేరకు సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో ఎనభైయేళ్ల వయసు దాటిన బ్రేక్‌డౌన్ ఇస్మాయిల్, చెల్లయ్య,రాముడులను డిఆర్ఎం విజయకుమార్ సత్కరించారు. రైల్వే పెన్షనర్ సంఘాల నాయకులు సుంకప్ప, కళాధర్,రంగస్వామి తదితరులు పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పెన్షనర్లు,రైల్వే వెటరన్ కార్మిక నాయకులు, కార్మికులు,అధిక సంఖ్యలో పెన్షనర్ల కుటుంబ సభ్యులు,రైల్వే ఇన్స్‌టిట్యూట్ కార్యదర్శి మల్లికార్జున,రైల్వే పర్సనల్,అకౌంట్స్ విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీలో ఆంక్షలుమాజీలకు ఇన్నర్‌లాబీలోకి నో ఎంట్రీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** తెలంగాణ అసెంబ్లీలో పలు ఆంక్షలు విధించారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఇన్నర్ లాబీలోకి మాజీ ప్రజాప్రతినిధులకు అనుమతిని నిరాకరించారు. మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్సీలు,మాజీ ఎంపీలకు ఇన్నర్ లాబీలోకి అనుమతి లేదంటూ సోమవారంనాడు నో ఎంట్రీ బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే మీడియాపై కూడా పలు అంక్షలు విధించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఫోటోలు, వీడియోలు తీయొద్దు అని ఆదేశాలు.



## అమరావతి రాజధాని నిర్మాణానికి 92 యేళ్ల వృద్ధురాలు భారీవిరాళం

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని నిర్మాణానికి 92 ఏళ్ల వృద్ధురాలు రాష్ట్ర ప్రభుత్వానికి విరాళం అందించారు. తుళ్లూరు మండలం, అనంతవరం గ్రామానికి చెందిన బండ్ల వెంకటరత్నం అనే వృద్ధురాలు సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబును కలిసి రూ.1 లక్ష చెక్కును అందించారు. రాజధాని నిర్మాణం కోసం ముఖ్యమంత్రి పడుతున్న శ్రమకు తోడ్పాటునందించాలని తాను భావించి ఈ విరాళాన్ని అందించినట్లు వెంకటరత్నం తెలిపారు. రాజధాని కోసం చొరవ చూపి చురుకుగా ముందుకొచ్చినందుకు ఆమెను సీఎం చంద్రబాబు అభినందించారు. ఇది ఎంతో స్ఫూర్తిదాయక విషయం అన్నారు.అమరావతి ఉద్యమంలో వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళలు ఉద్యమించారన్నారు.వారి స్ఫూర్తితోనే తాను అప్పటి రాక్షస పాలనపై పోరాటం చేసానన్నారు.ఇప్పుడు అమరావతి నిర్మాణానికి మహిళలే భూరిగా విరాళాలు ఇస్తున్నారన్నారు.

# భవానీ దీక్షల ఏర్పాట్లు పరిశీలించిన ఇఒ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 16, ప్రభాత'వార్త' :** ఈనెల 21 నుండి ప్రారంభమయ్యే భవానీ దీక్షల విరమణల ఏర్పాట్లను ఇఒ కెఎస్ రామారావు సోమవారం నాడు దుర్గమ్మ ఆలయంలో చేసిన ఏర్పాట్లను నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర్‌బాబు, ఇతర పోలీస్, ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అధికారులకు పలు సూచనలు చేశారు.

- ధ్యానయజ్ఞంతో మానసిక స్థిరత్వం: దుర్గమ్మ వారి ఆలయంలో సోమవారం ధ్యానయజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ శారీరక పటుత్వంతో పాటు మానసిక స్థిరత్వం ధ్యానయజ్ఞంతో సాధ్యపడుతుందన్నారు. ప్రతిరోజూ యోగా, ధ్యానం చేస్తే ఉల్లాసంగా వుంటామన్నారు.

-దుర్గమ్మసేవలో విఐపిలు: దుర్గమ్మవారిని సోమవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రఘునందన్‌రావు సతీసమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటాలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

- మనోహరంగా నృత్యనీరాజనం : దుర్గమ్మ ఆలయంలో సోమవారం కైకలూరుకు చెందిన శ్యామల నాట్య అకాడమి కి నేషనల్ అవార్డు గ్రహీత కె లక్ష్మి జ్యోతి నేతృత్వంలో శుక్లాంబరధరం, అష్టలక్ష్మి స్తోత్రం, బృందావనం, బావములోన, దశావతారములు, జనుక శబ్దం, శివుడు పరవశం, గోవింద గోవింద, జయ జనార్ధన, మహాప్రాణ దీపం లకు అనుగుణంగా నృత్యనీరాజనాలర్పించి భక్తులను ఆకట్టుకున్నారు. కె లక్ష్మిజ్యోతి, మహతిశ్రీ, అలేఖ్య, శ్రీవల్లి, జాను, జాహ్నవి, విపాశ, మోక్షిక, హాసిని, భార్గవి, రష్మిక, దియశ్రీ తదితర 13 మంది కళాకారులు నృత్యనీరాజనా లరి ్పంచారు. వారికి ఇఒ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఒ ఎం రత్నరాజులు దుర్గమ్మ జ్ఞాపకలు, ప్రసాదాలు అందించారు.



నృత్య రీతులతో అలరిస్తున్న కళాకారులు

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన కేసులో బిగ్ ట్విస్ట్

### ప్రీమియర్ షోకు అల్లు అర్జున్, రష్మిక రావద్దని రాతపూర్వకంగా థియేటర్‌కు సమాచారం ఇచ్చిన పోలీసులు!

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** పుష్ప-2 ప్రీమియర్ రోజు జరిగిన సంఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేయడం, అదే సమయంలో తెలంగాణ హైకోర్టు అల్లు అర్జున్ కు బెయిల్ ఇవ్వడం జరిగిపోయాయి. అయితే తాజాగా ఈ కేసులో మరో బిగ్ ట్విస్ట్ నెలకొంది.'పుష్ప 2' ప్రీమియర్ షోకు హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మికతోపాటు చిత్ర యూనిట్ వస్తున్నట్లు పోలీసుల అనుమతి కోరారు సంధ్య థియేటర్ యాజమాన్యం. ఇంత వరకు బాగానే ఉంది. అయితే అల్లు అర్జున్, రష్మిక ప్రీమియర్ షోకు రావడం వలన ఫ్యాన్స్‌తోపాటు క్రౌడ్ విపరీ తంగా వస్తారని, పుష్ప 2 యూని ట్‌ను రావొద్దని సూచించండని థియేటర్ యాజ మాన్యానికి రాత పూర్వకంగా సమాచారం ఇచ్చా రట చిక్కడపల్లి పోలీసులు. అందుకు సంబం ధించిన లెటర్‌ను తాజాగా నెట్టింట వైరల్ అవుతోంది. కానీ పోలీసుల మాటలను బేఖాతరు చేస్తూ సంధ్య థియేటర్‌కు వచ్చి, అను మతి లేకుండా హీరో అల్లు అర్జున్ భారీర్యాలీ చేపట్టాడు. దీంతో అభిమా నులు బన్నీని చూసేందుకు ఒక్కసారిగా ఎగబడ్డారు. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందింది. ప్రీమియర్ షో నుండి వెళ్తూ కూడా అల్లు అర్జున్ కారుఎక్కి ర్యాలీగా అభిమానులకు అభివాదం చేస్తూ వెళ్లాడని రిమాండ్ వాదనల సమ యంలో అన్నారు.

# ఎస్ఎల్ఎన్‌కే చిట్‌ఫండ్స్ ఘరానా మోసం

### రూ. రెండు కోట్ల వరకు బాధితులకు కుచ్చుటోపీ
### యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పరిగి డిఎస్పీకి బాధితుల ఫిర్యాదు



డిఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

**పరిగి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఎస్ఎల్ఎన్‌కే చిట్‌ఫండ్ సంస్థ బాధితులకు రెండు కోట్ల వరకు టోపీ వేసి బోర్డు తిప్పేశారు.. సంస్థ ను నమ్మి చిట్టీలు వేసి జమ చేసుకున్న నగదును సంస్థ ఇవ్వకుండా బోర్డు తిప్పేసారని బాధితులు సోమవారం డిఎస్పీ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు.

పట్టణ కేంద్రంలో ఎస్ ఎల్ ఎన్ కే చిట్ ఫండ్ లక్షల రూపాయలు కట్టించుకొని, చిట్టి డబ్బులు, చిట్టిని పొందిన కస్టమర్ డబ్బులు మళ్లీ ఇవ్వకుండా చేతులు ఎత్తేసి, పక్కా పథకం ప్రకారం మోసం చేశారని బాధితులు వాపోయారు. సుమారు 2 కోట్ల రూపాయలు డబ్బులు సంస్థ యాజమాన్యం స్కాం చేసి, బాధితులకు సరైన సమాధానం చెప్పకుండా పరారవు తున్నారని, కిరాయికి ఉంటున్న ఆఫీస్ బిల్డింగ్ యజమానితో చిట్టి వేయించి, జమ డబ్బులను, అద్దె కూడా ఇవ్వట్లేదని, అడిగితే బెదరిస్తున్నారని బిల్డింగ్ యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. జమ కట్టిన వ్యక్తుల ఆధార్ సపోర్ట్ తీసుకుని, కస్టమర్కు తెలియకుండా, రెవెన్యూ లో బ్లాక్‌లో పెట్టించి డబ్బులు వసూలు చేయించిన వైనం, పక్కా పథకంతో బ్లాక్‌మెయిల్‌కు తెగపడిన యాజమాన్యం, బాధితులకు ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ అవ్వడంతో బాధితులు చేసేదేమీ లేక చిట్‌ఫండ్ యజమాని కౌకుంట్ల అంతారం దేవేందర్‌గౌడ్‌పై చర్యలు తీసుకోవాలని డిఎస్పి శ్రీనివాస్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు.

17-12P g7exHMNWJQE1111.qxd:17-12P g7exHMNWJQE.qxd 01/01/01 9:19 AM Page 1



## నీరుకొండలో ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన మంత్రి నారాయణ

**మంగళగిరి, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** ఆరోగ్యమే మహాభాగ్యం అని అరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించ వచ్చని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. మండల పరిధిలోని నీరుకొండ గ్రామంలో సోమవారం మాదాల గోవర్ధన్‌రావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత సంచార వైద్యశిబిరానికి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ



సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ పేద ప్రజలకు ఇంటివద్దకే వెళ్ళి వైద్యం అందిస్తున్న మాదాల చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. మాదాల గోవర్ధనరావు కుటుంబ సభ్యులు సామాజిక స్ఫూర్తి మరింత మందిని సామాజిక కార్యక్రమాలపై అడుగుల వేసేలా చేస్తుందన్నారు. ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మాదాల శ్రీనివాసరావు ట్రస్ట్ ఆద్వర్యంలో వైద్యం అందని మారుమూల గ్రామాల్లోని పేద ప్రజలకు వైద్యం అందించే ఉద్దేశ్యంతో ఈ సంచార ఉచిత వైద్య శిబిరాలను నిర వ్వహిస్తున్నామన్నారు. కాటూరి వైద్యశాల సహాకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో వైద్య శిబిరాలునిర్వ హిస్తున్నామన్నారు. ఎన్టీఆర ట్రస్ ్ట, నాట్కో ఐల్యాబ్ ఏపిరాన్ హెల్ _కేర్ సహాకారంతో శిబిరంలో పరీక్షలు నిర్వహించి నివేదిక ఆధారంగా నిపుణులైన వైద్యులచే తగిన సూచనలు సలహాలు అందించారు. మొత్తం 125మంది రోగులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు ధనేకుల రామారావు, మాదాల రాజేంద్ర, కాటూరి సుబ్బారావు, సీనియర్ టిడిపి నాయకులు బెల్లంకొండ నరసింహారావు, టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, కాటూరి మెడికల్ కాలేజ్ అధినేత సుబ్బారావు, రాష్ట్ర సివిల సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధసారధి తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ఆచరణ అంతా ఆర్ఎస్ఎస్ ఆలోచన

### మాజీ ఎంపి హనుమంతరావు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** మోడీ ఆచరణ అంతా ఆర్ఎస్ ఎస్ ఆలోచననే అని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. సోమ వారం గాంధీభవనలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్‌రెడ్డి కులగణన మొదలుపెట్టడమే కాదు అసెంబ్లీలో బిల్ పాస్ చేశాడని గుర్తు చేశారు. కేబినెట్‌లో నిర్ణయం జరిగిపోయింది. తెలం గాణలో కులగణన 90 పూర్తయిందని ప్రకటించారు. ప్రధాని మోడీ.. నీ రాష్ట్రం గుజరాత్‌లో, మీ పాలన ఉన్న పక్క రాష్ట్రాలు మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో ఎప్పుడూ కులగనణ చేస్తావ్ అని ఆయన ప్రశ్నించారు. పేదప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బిసి లకు ఎపుడు న్యాయం చేస్తావ్ అని నిలదీశారు. వీర్‌సావర్కర్ బాటలో మోడీ నడుస్తున్నాడని విహెచ్ ఎద్దేవా చేశారు.

## ఎన్‌డిఎ పరీక్ష రాసే అభ్యర్థులకు సికిందరాబాద్ ఆఫీసర్స్ అకాడమి ఉచిత గైడెన్స్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** యుపిఎస్‌సి ద్వారా భర్తీ అయ్యే నేషనల్ డిఫెన్స్ అకాడమి (ఎన్‌డిఎ క్లాస్ 1 కమిషన్డ్) ఆఫీసర్ల ఎంపిక కోసం వచ్చే ఏడాది ఏప్రిల్ 13వ తేదీన దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన కేంద్రాలలో రాత పరీక్షలు జరగనున్నాయి. తెలంగాణకు చెందిన అభ్యర్థులు కూడా వేల సంఖ్యలో ఇందుకు దరఖాస్తు చేసుకుంటారు. వీరి కోసం సికింద్రాబాద్‌లోని రక్షణ బలగం ఆధ్వర్యంలో గల ఆఫీసర్స్ అకాడమి ఉచిత గైడెన్స్, కౌన్సిలింగ్ ఇచ్చేందుకు నిర్ణయించింది.

ఎన్‌డిఎ క్లాస్ 1 కమిషన్డ్ ఆఫీసర్ల ఎంపిక కోసం ఈ నెల 11వ తేదీన నోటిఫికేషన్ వెలువడగా ఈ నెల 31వ తేదీలోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. దరఖాస్తు చేసు కున్న అభ్యర్థులకు కెరీర్ వివరాలతో పాటు కౌన్సిలింగ్‌ను ఉచితంగా ఇచ్చేందుకు సికింద్రాబాద్ ఆఫీసర్స్ అకాడమి నిర్ణయించింది. ఈ మేరకు అకాడమి డైరెక్టర్ కెప్టెన్ ఆర్ సిర్కార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు చెందిన యువతీ, యువకులు ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు అకాడమి ఆధ్వర్యంలో అన్ని పనిదినాల్లో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అకాడమిని సందర్శించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## 'బేడ (బుడగ) జంగాల డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలి'

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 16, ప్రభాతవార్త:** బేడ (బుడగ) జంగాల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి హెచ్చరించింది. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్నెం, అధ్యక్షుడు కోడిగంటి నర్సింహ తదితరులు మాట్లా డుతూ ప్రభు త్వం వెంటనే ఎస్సీ రిజర్వేషన్‌కు వర్గీకరణ చేయాలని, ఇందులో అల ్ప సంఖ్యాక కులాల విద్యా, ఉద్యోగరంగాల్లో నష్టపోకుండా న్యాయం చేయాలని కోరారు. ఈ నెల 30న సమితి ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు.

## గొల్ల కురుమల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్న యెగ్గె మల్లేశం

### యాదవ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బద్రినాథ్‌యాదవ్



**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కురుమ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం తన స్వార్థ రాజకీయాల కోసం గొల్ల కురుమల మధ్య ఉన్న ఐక్యతను దెబ్బతీసేందుకు ప్రయత్ని స్తున్నారని యాదవ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నేత చిర్ర బోయిన బద్రినాథ్‌యాదవ్ ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కోకాపేటలో సిఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా కురుమ ఆత్మగౌరవ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో యెగ్గే మల్లేశం మాట్లాడుతూ గోర్లు, మేకలతో యాదవు లకు సంబంధం లేదని మాట్లాడటం జరిగిందని అన్నారు. అసలు గోర్లు, బర్లు, మేకలతో యాదవులకే సంబంధం ఉందని, కురుమలు గొంగళ్లను నేయడం, వ్యవసాయం చేస్తూ కూరగాయలు పండిస్తూ అమ్ముకోవడం, అందులో కొంతమంది మాత్రమే గోర్లు, మేకలను పెంచుతూ జీవనోపాధి పొందుతుంటారని తెలిపారు. యాదవుల పట్ల యెగ్గే మల్లేశం చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. అన్నదమ్ముల వలే ఐక్యతతో ఉంటున్న గొల్ల కురుమలను విడగొట్టేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలను ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# బంగ్లాదేశ్ విముక్తి కోసం అపర దుర్గాదేవిగా పోరాడిన ఇందిర

### ఉక్కుమహిళగా ప్రపంచం కొనియాడింది
### గాంధీ కుటుంబ దేశసేవపై బిజెపి కుట్ర
### పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్ విముక్తి కోసం అపర దుర్గాదేవిగా ఇందిరాగాంధీ పోరాడి పశ్చిమ పాకిస్థాన్ దాస్య శృంఖలాల నుంచి తూర్పు పాకిస్థాన్ నేటి బంగ్లాదేశ్‌ను విముక్తి చేశారని పిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ అన్నారు. విజయ్‌దివస్ సందర్భంగా గాంధీ భవన్‌లో సోమవారం టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ జెండాను ఎగురవేశారు. మాజీసైనికుల విభాగం అధ్యక్షుడు రాజేందర్, కాంగ్రెస్ మేధావుల ఫోరం చైర్మన్ శ్యామ్‌మోహన్ ఆద్వర్యంలో బంగ్లాదేశ్ లిబ రేషన్‌పై సినిమా ప్రదర్శన చేశారు. బంగ్లాదేశ్ విముక్తి విజయ్ దివస్ వేడుకలు ప్రారంభిస్తూ పిసిసి చీఫ్ మహేష్ మాట్లాడుతూ పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేయడంలో అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చూపిన ధైర్యసాహసాలు ఎన్నటికి మరువలేనివని అన్నారు. ఇందిరమ్మ రాజకీయ చతురత ఈ దేశం చిరస్థాయిగా గుర్తించు కుంటుంది అని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఇందిరమ్మ గొప్ప స్ఫూర్తిని నేటి తరం అర్థం చేసుకోవాలని గౌడ్ పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఉక్కు మహిళగా కీర్తించబడ్డ మహానేత ఇందిరాగాంధీ అని ఆయన కొనియాడారు. ప్రపంచంలో భారత దేశానికి ఒక గొప్ప పేరు తేవడంలో ఇందిరమ్మ సాహసాలు ఈ దేశం గుర్తుపెట్టుకుంటింది అని అన్నారు. నెహ్రూ, ఇందిరా, రాజీవ్‌గాంధీ ఈ దేశానికి సేవలు చేయడమే కాదు, దేశ సమగ్రత కోసం వారి జీవితాలను త్యాగం చేశారని అన్నారు. గాంధీ కుటుంబాలు చేసిన సేవలను నేటి తరానికి తెలియకుండా బీజేపీ ప్రభు త్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. నేటితరం గాంధీ కుటుంబాలు చేసిన దేశసేవ, త్యాగాలు తెలుసుకోవాలని ఆయన కోరారు. మాజీ ఎంపి వి. హనుమంతరావు, సేవాదళ్ చైర్మన్ జితేందర్, మాజీ సైనికుల కమిటీ చైర్మన్ రాజేందర్, కార్పొరేషన్ చైర్మన్‌లు, కాంగ్రెస్ నాయకులు విజయ్ దివస్‌లో పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తెద్దాం

### పిసిసి చీఫ్ మహేష్‌గౌడ్
### ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి పిలుపు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో అధికారం ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర రాజధాని లో కూడా పట్టు సాధించాలని జిహెచ్ఎంసి ఎన్నిక ల్లో విజదుందిభి మ్రోగించి పూర్వవైభవం తెచుకొం దామని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. సోమవారం జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఏఐసిసి ఇంచార్జీ దీపాదాస్ మున్షి మాట్లాడుతూ డివిజన్లవారీగా పార్టీ సమావేశాలు నిర్వహించాలని అక్కడ క్షేత్రస్థాయిలో కార్యకర్తలను బలోపేతం చేసుకోవాలని సూచిం చారు. ప్రతి మీటింగ్‌లో యువత, మహిళలు భాగస్వాములయ్యేలా చూసుకోవాలని హితవు చెప్పారు. నాయకుల వల్ల ఫలితాలు రావని కార్యకర్తల వల్లే మంచి ఫలితాలు వస్తాయని ఆమె అన్నారు. నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని ఆమె కోరారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ మాట్లాడుతూ ఊహించని విధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమీక్ష సమావేశానికి భారీ సంఖ్యలో తరలిరావడం శుభ పరిణామం అన్నారు. కార్యకర్తల కృషి వల్లే కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది అని ఆయన చెప్పారు.

తెలంగాణ గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గుండెల్లో పెట్టుకున్నారు అదే రీతిలో మనం హైదరాబాదీ మనసు గెలుచుకోవాలని ఆయన హితవుచెప్పారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలవడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముందున్న టార్గెట్ అని ఆయన వివరించారు. హైదరాబాద్‌ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంలో కార్యకర్తల పాత్ర కీలకం ఉంటుందని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో భూ బాకసురులు రెచ్చిపోయారు అని మహేష్‌కుమార్ ఆవేదన చెందారు.. వందల చెరువులు కబ్జాకు గురయ్యా యి అని చెప్పారు. కేసిఆర్ హయంలో జరిగిన సకలజనుల సర్వే రిపోర్టు ఏమైంది? అని నిలదీశారు. భూ బాకసురులు భరతం పట్టేందుకే హైడ్రా వచ్చిందని ప్రజల్లోచైతన్యం తేవాలని ఆయన తెలిపారు.

**సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళితే గ్రేటర్‌ను కైవసం చేసుకోగలం : హైదరాబాద్ ఇన్‌చార్జీ మంత్రి పొన్నం**

కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళి పార్టీ బలోపేతంకోసం అంతా దృష్టి సారించాలని హైదరబాద్ ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకుడికి గుర్తింపు ఉంటుందని రాబోయే ఎన్నికలలో బలమైన గుర్తింపు ఉన్న నాయకుడికి మాత్రమే టికెట్ ఇస్తామని ఆయన ప్రకటించారు.

డివిజన్‌లలో ప్రజల మధ్య ఉండి వారితో మమేకమైన నాయకులకు టికెట్ వస్తుందని ఆయన చెప్పారు. హైదరాబాద్ లోని కులసంఘాల కార్య కర్తలతో సన్నిహితంగా ఉండాలని ఆయన కోరారు. గ్రేటర్ ప్రతిష్ఠా త్మకంగా తీసుకోవాలని కోరారు. గ్రేటర్ కైవసంచేసుకోవాలని లక్ష్యం నిర్దేశించారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్



### భూములు ఇవ్వకపోతే జైల్లో పెడతారా?
### లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చించాల్సిందే
### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** అసెంబ్లీలో అరాచక, దుర్మార్గమైన ప్రభుత్వం తీరును ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భూములు ఇవ్వని పాపానికి దళిత, బలహీనవర్గాల రైతు లను జైల్లో పెట్టారని మండిపడ్డారు. భూములు ఇవ్వమన్న రైతులపై కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై శాసన సభలో చర్చిం చాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టుబట్టడంతో అసెంబ్లీని మంగళ వారానికి వాయిదా వేశారు. దీంతో శాసనసభ లోపలికి వెళ్లే దారిలో కూర్చుని బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టి ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. అనం తరం మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ.. లగచర్ల అంశంపై చర్చించరట కానీ.. పర్యాటకంపై చర్చిస్తామంటున్నారని మండి పడ్డారు. లగచర్ల రైతులు ముగ్గురు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని.. ఓ రైతుకు గుండెపోటు వస్తే బేడీలతో ట్రీట్‌మెంట్ చేయించారని పేర్కొ న్నారు. ఎన్ని కుయుక్తులు చేసినా రైతుల పక్షాన పోరాడతామని స్పష్టం చేశారు.

**ప్రజాసమస్యలపై కాంగ్రెస్ పారిపోతుంది : మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి**



ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్‌రెడ్డి అన్నారు. ఎంత తప్పించుకున్నా ప్రజా సమస్య లపై ప్రభుత్వాన్ని ఎండగడు తూనే ఉంటామని స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు.

**విద్యాశాఖపై ప్రభుత్వం చర్చించాలి : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



రాష్ట్రంలో 1913 జీరో ఎన్‌రోల 'మెంట్ స్కూళ్లున్నాయని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలి పారు. స్కూళ్లలో జీరో ఎన్‌రోల్ మెంట్‌పై ప్రభుత్వం చర్చిం చాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారన్నారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని ప్రభుత్వ స్కూళ్లలో ఈ ఏడాది 2 లక్షల మంది తక్కువగా చేరారని పేర్కొన్నారు. దీనిపై ప్రభు త్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. ఇటీవల విషాహారం, కుక్క, పాముకాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని సబిత ఆవేదన వ్యక్తం చేశారు.

**కల్లుగీత వృత్తిని నిర్వీర్యం చేసే కుట్ర : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద**

కల్లు గీత వృత్తిని నిర్వీర్యం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటున్నాయని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. గీత కార్మికులపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేపీ వివేకానంద మాట్లాడుతూ.. డ్రగ్స్ నియంత్రణ, నివారణపై కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గ్రామగ్రామాన గల్లీగల్లీలో బెల్ట్ షాపుల బెడద ఎక్కువైందని తెలిపారు. బెల్ట్ షాపులు ఎత్తివేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కానీ బెల్ట్ షాపుల పేరిట గీత కార్మికుల ఇండ్లపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.

**లగచర్ల రైతులు చేసిన తప్పేంటి : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**

బీఏసీలో చర్చించకుండానే అసెంబ్లీ అజెండాను ఖరారు చేయడం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్‌లు విమర్శించారు. అసెంబ్లీలో చర్చించాల్సింది టూరిజంపై కాదని లగచర్లలో రైతులను అక్రమంగా అరెస్టు చేయడంపై చర్చించాలన్నారు. ఈమేరకు సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వ మాట్లాడుతూ లగచర్ల రైతులు చేసిన తప్పేంటని.. నెల రోజులుగా జైల్లో వేసేంత తప్పు అన్నదాతలు ఏం చేశారని నిలదీశారు.

**బిఆర్ఎస్ తీరు బాగాలేదు :ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

శాసన సభలో బీఆర్ఎస్ తీరు బాగోలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి ద్వజమెత్తారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో చేసిన తప్పులు, అప్పులను సమర్థించుకంటూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రికరించేందుకు సభను తప్పుదోవ పట్టించే విధంగా బిఆర్ఎస్ నేతలు వ్యవహారిస్తున్నారని విమర్శించారు.

**రైతులకు అన్యాయం జరగదు : కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు**

రైతులకు అన్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ఎప్పుడు వ్యవహరించదని కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. అధికారుల తప్పిదాల వల్లే ప్రభుత్వాలకు చెడ్డపేరు వస్తుందన్నారు. రైతులకు 500 బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు.

**రైతుల రుణమాఫీ చర్చ జరగాలి : బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్**

రైతుల రుణమాఫీపై చర్చించాలని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. రైతులకు పూర్తి స్థాలో రుణ మాఫీ జరుగలేదని, పడించిన పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్, జీవో నెంబర్ 317 ఉద్యోగుల సమస్యపై చర్చ నిర్వహించాలన్నారు. 27 అంశాలపై ప్రాధాన్యత క్రమంలో చర్చ నిర్వహించాలని విజ్ఞప్తి చేశామని, అసలు సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారో స్పష్టం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. బీఆర్ఎస్ కాంగెస్ ఒక్కటేనని, కేవలం డ్రామాలాడుతున్నారని విమర్శించారు.

## ప్రభుత్వ అధికారులపై భౌతికదాడులను అరికట్టాలి

### జఫర్‌గూడలో ఇంజినీర్లు, రెవెన్యూ సిబ్బందిపై దాడిని ఖండిస్తున్నాం
### నిందితులపై చర్యలు తీసుకోకుంటే కార్యాచరణ
### తెలంగాణ ఉద్యోగసంఘాల జెఎసి



**హైదరాబాద్, డిసెంబరు 16:** ప్రభుత్వ అధికా రులపై భౌతికదాడులను అరికట్టాలని తెలంగాణ ఉద్యోగసంఘాల జేఏసి చైర్మన్ మారం జగదీశ్ , సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావు ప్రభు త్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమ వారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతవారం అబ్దుల్లా పూర్మెట్ జాఫర్గూడలోఓ ప్రైవేట్ కళాశాల యాజమాన్యం ఇరిగేషన్ ఏఈఈ, వర్క్ ఇన్స్పెక్టర్, లష్కర్, రెవెన్యూ సిబ్బందిపై సుమారు 30 మంది బౌన్సర్లతో దాడి చేయించి వారి సెల్ఫోన్ లాక్కొని చిత్రీకరించిన వీడియోను డిలీట్ చేసి వారిని భయభ్రాంతులకు గురిచేశారన్నారు. చెరువుల ఆక్రమణలు, ఎఫ్‌ఎటీఎల్, బఫర్ జోన్లలో ఎలాంటి నిర్మాణాలు జరుగకుండా ఇంజనీర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారని, అలాంటి క్రమంలో వారి విధులకు ఆటంకం కల్పిస్తూ భౌతిక దాడులు చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. దాడి చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఉద్యగ సంఘాల కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావే శంలో టీజీవో ప్రధాన కార్యదర్శి సత్యనారా యణ, టీఎన్జీవో ప్రధానకార్యదర్శి ముజీబ్, ఏటీఏఈఈ అధ్యక్ష కార్యదర్శులు బండి శ్రీనివాస్, నాగరాజు, సంతోష్‌రెడ్డి, టైగర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నూనె శ్రీధర్, ఉపాధ్యక్షులు వి.ప్రకాశ్, కార్యదర్శి టీవీ ప్రసాద్, హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏఎస్ఎన్ రెడ్డి, కార్యదర్శి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలకు హాజరైన నిండుగర్భిణి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెండు రోజులపాటు గ్రూప్-2 పరీక్షలు జరిగాయి. ఆదివారం, సోమవారం రెండు రోజులు జరిగాయి. అందులో భాగంగా సోమవారం జరిగిన పరీక్షల్లో నాగర్ కర్నూల్ జిల్లాలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో పురిటి నొప్పులతో రేవతి అనే ఒక అభ్యర్థిని పరీక్షలకు హాజరయ్యారు. జిల్లాలోని బల్మూరు మండలం బాణాల గ్రామానికి చెందిన రేవతి నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రూప్-2 పరీక్షలకి హాజరయ్యారు. పరీక్ష రాస్తున్న సమయంలో ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పరీక్షల నిర్వహణా సిబ్బంది.. ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధ మయ్యారు. అయితే అందుకు ఆమె అంగీకరిం చకుండా తాను పరీక్షను రాస్తానని చెప్పారు. ఇదే విషయాన్ని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాలమేరకు పరీక్షా కేంద్రం లోనే 108 అత్యవసర వాహనాన్ని అందు బాటు లో ఉంచారు. ఆమెకు ఎప్పుడు పురిటి నొప్పు లు తీవ్రంగా వచ్చినా.. ఆసుపత్రికి తీసుకెళ్ల దానికి సిద్ధంగా ఉంచారు. రేవతితోపాటు ఆమె భర్త, ఆమె తల్లి కూడా అక్కడే అందుబాటులో ఉన్నారు.

## ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

### 45 శాతమే హాజరు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రూప్-2 పరీక్షలు సోమవారంతో ముగిశాయి. రెండు రోజులపాటు నాలుగు పేపర్లతో గ్రూప్-2 పరీక్షలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించింది. 5,51,855 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో కేవలం 45 శాతం మంది మాత్రమే పరీక్షలకి హాజరయ్యారు. పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న వారిలో సుమారు 76 శాతానికిపైగా అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నప్పటికీ.. 45 శాతానికి మించి పరీక్షలకు హాజరు కాలేదు. సోమవారం జరిగిన గ్రూప్-3, గ్రూప్-4 పేపర్లలో వచ్చిన ప్రశ్నల్లో గత పాలకులు, ప్రస్తుత పాలకుల గురించి పలు ప్రశ్నలు వచ్చాయి. ఇక పేపర్-4లో అయితే ఏ ఒక్క పార్టీని వదలకుండా అన్ని పార్టీల నుంచి ప్రశ్నలను అడిగారు. బీఆర్ఎస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం, తెలంగాణ జన సమతి అన్ని పార్టీల నుంచి ప్రశ్నలు వచ్చాయి. పేపర్-3లో విశ్లేషణా త్మక ప్రశ్నలతో కూడి, సమయం ఎక్కువగా తీసుకునే ప్రశ్నలు అధికంగా ఉన్నాయని అభ్యర్థులు అంటున్నారు. జనాభా, ప్రణాళికలు, ఆర్థిక సర్వే, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే, బడ్జెట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలకు సంబంధించి ప్రశ్నలు ఎక్కువగా కనిపించాయ న్నారు. 2022-23 ఆర్థిక సర్వే ప్రశ్నలు ఎక్కువగా ఉండటంతో పాత, కొత్త సర్వేలు చదివిన అభ్యర్థులకు ఉపయుక్తంగా ప్రశ్నాపత్రం ఉందని చెబుతునానరు. డేటా తో కూడిన ప్రశ్నలు అధికంగా ఉన్నాయని.. మహా లక్ష్మీ, రైతుబంధు, తెలంగాణ తల్లి పై ప్రశ్నలు వచ్చాయి. పేపర్-4 ఉద్యమ చరిత్ర పేపర్ లోని ప్రశ్నలు కొంచెం సులభంగా రావడంతో అభ్యర్థులు బాగా రాసినట్లు తెలుస్తోంది. ఉద్యమ కాలంలో వివిధ కమిటీల గురించిన ప్రశ్నలు, ఉద్యమ సమయంలో వివిధ పార్టీల వైఖరులు, ప్రత్యేక కార్యక్రమాలు, జీవో 36, జీవో 610, ఎనిమిది సూత్రాల పథకం, ఆరు సూత్రాల పథకం, ముల్కీ నిబంధనలకీ సంబంధించిన ప్రశ్నలు, మిలియన్ మార్చ్, సడక్ బంద్, సాగరహారం, విద్యార్థి, రాజకీయ జేఏసీల పై ప్రశ్నలు వచ్చాయన్నారు. ఓవరాల్‌గా పేపర్-3 కంటే పేపర్-4 సులభంగా ఉందని అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారు.

## గౌడ్‌లకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి

### తెలంగాణ గౌడ, కల్లు గీత సంఘాల జెఎసి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కల్లుగీత వృత్తిపై ఎక్సైజ్ అధికారుల దాడులను ఆపాలని ఎన్నికలకు ముందు గౌడ్, గీతకార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం సమితి రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో 'కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన-కల్లు గీత వృత్తి' అనే అంశం పై రాష్ట్రంలోని అన్ని గౌడ, కల్లుగీత సంఘాలతో సోమాజీ గూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్‌టేబులన సమావేశం నిర్వహించారు. దీనికి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలరాజుగౌడ్, కల్లుగీత కార్మికసంఘం అధ్యక్షులు ఎం.వి రమణ గౌడ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు యెలికట్టె విజయ్‌కుమార్ తదితరులు హాజరై ప్రసం గించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికా రంలో వచ్చి ఏడాది కాలంలో కల్లుగీత వృత్తి పై ఎక్సైజ్ అధికారులు దాడులు చేస్తూ అప్రకటిత నిషేధం విధిస్తూ కేసులు పెడుతూ జైలో పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పోలీస్, నార్కోటిక్, ఎక్సైజ్ అధికారులు ముకుమ్మడి దాడులతో కల్లు దుకాణాలను మూసి వేస్తున్నారన్నారు. గతంలో గౌడ కులస్తులకు ఎక్సైజ్ శాఖ ఇచ్చే అనవాయితీ వస్తుందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అగ్ర కులానికి చెందిన జూపల్లి కృష్ణారావు మంత్రిని చేస్తే గౌడ సమాజం సంక్షేమం కోసం పనిచేయకుండా నిషేధం విధిస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్నగౌడ్, కుందారం గణేష్‌చారి, చింతల మల్లేశం, కూరెళ్ల వేములయ్యగౌడ్, గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్, సూగూరి దుర్గయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న జాజుల, బాలరాజ్‌గౌడ్, ఐలి వెంకన్న, ఎలికట్టె విజయ్‌కుమార్ తదితరులు

17-12pg10.qxd:17-12pg10.qxd 01/01/01 8:09 AM Page 1







### మహిళల తొలి టి20లో.. విండీస్‌పై

# భారత్ గ్రాండ్ విక్టరీ


### 49 పరుగుల తేడాతో శుభారంభం

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న మహిళల టీ20 సిరీస్‌లో భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ముంబయి వేదికగా జరిగిన తొలి టీ20లో టీమ్‌ఇండియా 49 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. భారత్ నిర్దేశించిన 196 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో విండీస్ ఓవర్లన్నీ ఆడి 7వికెట్లు నష్టానికి 146 పరుగుల స్కోర్‌కే పరిమితమైంది. డియాండ్రా డాటిన్ 28 బంతుల్లో 52 పరుగులు,4 ఫోర్లు, 3 సిక్సలతో దూకుడుగా ఆడింది. క్వీనా జోసెఫ్ 33 బంతు ల్లో 49 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో కూడా రాణించినా, మిగతా ప్లేయర్ల నుంచి సహకారం లభించలేదు. టీమ్‌ఇండియా బౌలర్లలో టిటాస్ సాధు 3 వికెట్లు, దీప్తి శర్మ 2 వికెట్లు, రాధా యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. సూపర్ హాఫ్ సెంచరీ 73 పరుగులు తో అదరగొట్టిన జెమీమాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన 33 బంతుల్లో 54 పరుగులు, 7 ఫోర్లు, 2 సిక్సులతో అర్ధ సెంచరీ చేసి సూపర్ ఫామ్‌ని కొనసాగిస్తూ హాఫ్ సెంచరీ సాధించింది. వన్‌డౌన్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 35 బంతుల్లో73 పరుగులు, 9ఫోర్లు, 2సిక్స్‌లుచేసి అర్ధసెంచరీతో రఫ్ఫాడించింది. ఉమా ఛెత్రి 24, రిచా ఘోష్ 20, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 13 పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో కరిష్మా 2, డియాండ్రా డాటిన్ ఒక వికెట్ పడగొట్టారు. తాజా విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇరుజట్ల మధ్య 17న రెండో టీ20 జరగనుంది. ఈ మ్యాచ్‌కు కూడా నవీ ముంబయి డీవై పాటిల్ స్టేడియం వేదిక కానుంది.

## ప్రొ కబడ్డీ లీగ్‌లో.. తమిళ్ తలైవాస్ ప్లే ఆఫ్స్ నుండి ఔట్

### జైపూర్ పింక్ పాంథర్స్ చేతిలో పరాజయం

**ఢిల్లీ:** ప్రొకబడ్డీలీగ్ (పీకేఎల్)-2024 సీజను 11లో తమిళ్ తలైవాస్ జట్టు ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలగింది. ఈ సీజన్లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న తలైవాస్, పూణేలో జరిగిన మరో మ్యాచ్లో 27-34 పాయింట్ల తేడాతో జైపూర్ పింక్ పాంథర్స్ చేతిలో ఓటమిపాలైంది. తమిళ్ తలైవాస్ తరఫున హిమాన్షు, నితీశ్ కుమార్ చెరో 7 పాయింట్లతో రాణించగా, పింక్ పాంథర్స్ తరఫున అర్జున్ దేశ్వాల్, నీరజ్ నర్వాల్ చెరో 6 పాయింట్లు సాధించారు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో పింక్ పాంథర్స్ 13



రెయిడ్ పాయింట్లు సాధించగా, తలైవాస్ 7 రెయిడ్ పాయింట్లకే పరిమితమై పరాజయాన్ని మూటగట్టుకుంది. తాజా సీజన్లో 19 మ్యాచ్‌లు ఆడిన తలైవాస్ 6 విజయాలు, 12 పరాజయాలు, ఒక టైతో 40 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో తొమ్మిదో స్థానానికి పరిమితమైంది. కాగా ప్రొ కబడ్డీ లీగ్ ముగింపు దశకు చేరుకుంటుండగా, మిగిలిన అన్నీ మ్యాచ్‌ల్లో గెలిచినా తలైవాస్ ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశం లేదు.

ఇక జైపూర్ పింక్ పాంథర్స్ 19 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 10 విజయాలు, 7 పరాజయాలు, 2 టైలతో 59 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక ఆరో స్థానంలో కొనసాగుతోంది. కాగా మరో మ్యాచ్‌లో యూపీ యోధాస్ 30-27 పాయింట్ల తేడాతో యూ ముంబాపై విజయం సాధించింది. ఈ సీజన్లో 19 మ్యాచ్‌లు ఆడినయూపీ యోధాస్ 10విజయాలు, 6పరాజయాలు, 3 టైలతో 64 పాయింట్లు ఖాతాలో వేసుకుని పట్టికలో 3వ స్థానానికి ఎగబాకింది.





# కష్టాల్లో టీమిండియా

### చెత్త షాట్లతో వికెట్లు ఔట్.. సత్తా చూపిన ఆస్ట్రేలియా

### తొలి ఇన్నింగ్స్ 445 పరుగులకు ఆలౌట్

**ఢిల్లీ:** బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో టీమిండియా కష్టాల్లో కూరుకుపోయింది. పలు మార్లు వర్షం అంతరాయం కలిగించడంతో మూడో రోజు సోమవారం కేవలం 33 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఇందులో మెజార్టీ ఓవర్లు ఆస్ట్రేలియానే ఎదుర్కొంది. టీమిండియా కేవలం 17 ఓవర్లు మాత్రమే ఆడింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్ స్కోర్ 4 వికెట్లు నష్టానికి 51 పరుగులుగా ఉంది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ స్కోరుకు టీమిండియా ఇంకా 394 పరుగులు వెనుకపడి ఉంది. రోహిత్ శర్మ (0), కేఎల్ రాహుల్ 33 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. భారత ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 4 పరుగులు, శుభ్మన్ గిల్ ఒక పరుగు, విరాట్ కోహ్లి 3 పరుగులు, రిషబ్ పంత్ 9 పరుగలుతో పేలవ ప్రదర్శన చేసి దారుణంగా విఫలమయ్యారు. భారత బ్యాటర్లం తా చెత్త షాట్లు ఆడి వికెట్లు పారేసుకున్నారు. స్టార్క్ (2/25), హాజిల్వుడ్ (1/17), కమిన్స్ (1/7) అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఇక గబ్బా టెస్టులో భారత్‌తో జరుగుతున్న తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా జట్టు భారీ స్కోర్ చేసింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులకు ఆలౌట్ అయింది. అలెక్స్ కారీ తన హాఫ్ సెంచరీ పూర్తి చేసి పెవిలియన్ చేరాడు. భారత బౌలర్లలో బుమ్రా 6 వికెట్లు, సిరాజ్ 2, ఆకాష్ దీప్, నితీష్ కుమార్ రెడ్డి తలో వికెట్ పడగొట్టారు. అంతకుముందు, ఆస్ట్రేలియా జట్టు నిన్నటి స్కోరు 405/7తో మూడో రోజును మొదలుపెట్టింది. 423 పరుగుల స్కోరు వద్ద మిచెల్ స్టార్క్ రూపంలో జట్టుకు ఎనిమిదో దెబ్బ తగిలింది. స్టార్క్ 30 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్ సాయంతో 18 పరుగులు చేశాడు. అద్భుతమైన బంతితో జస్ప్రీత్ బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత నాథన్ లియోన్, అలెక్స్ కారీ మధ్య మరో కీలక భాగస్వామ్యం ఏర్పడింది. ఈ సమయంలో నాథన్ లియాన్ కేవలం రెండు పరుగులు మాత్రమే చేశాడు. అయితే అలెక్స్ కారీ చాలా దూకుడుగా కనిపించాడు. అలెక్స్ కారీ 88 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 70 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతని బలమైన ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా జట్టు 450 పరుగులకు చేరువైంది. శుభ్‌మన్ గిల్‌కి క్యాచ్‌ని అందుకోవడం ద్వారా ఆకాశ్ దీప్ తన తొలి వికెట్‌ను తీసుకున్నాడు. 445 పరుగుల స్కోరు వద్ద నాథన్ లియాన్, అలెక్స్ కారీల వికెట్లు కూలడంతో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ముగిసింది.

### మహిళల టి20లో.. భారత్ చేతిలో

# పాక్ ఓటమి

### తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తు

**ఢిల్లీ:** మహిళల టీ20లో భారత్ చేతిలో పాకిస్థాన్ పరాభం చవిచూసింది. జూనియర్ ఆసియా కప్ అండర్-19 మహిళల టీ20 క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసింది. గ్రూప్ ఎలో భాగంగా కౌలాలాంపూర్ వేదికగా భారత జట్టు పాకిస్థాన్‌తో తలపడింది. అద్భుత ఆట తీరుతో చిరకాల ప్రత్యర్థిని ఏకంగా తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. కోమల్ ఖాన్ 4 ఫోర్లుతో 24 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలువగా, యువ భారత్ బౌలర్లలో సోనమ్ యాదవ్ తన కోటా 4 ఓవర్లలో 6 పరుగులే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం భారత జట్టు 7.5 ఓవర్లలోనే ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 68 పరుగులు చేసింది.

తెలంగాణ అమ్మాయి గొంగడిత్రిష ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్ కాగా, వికెట్ కీపర్ కమలిని మెరుపు ఇన్నింగ్స్‌తో పాక్ బౌలర్లపై విరుచుకుపడింది. 29 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 44 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. మరో ఎండ్ నుంచి సనికా చాల్కే 3 ఫోర్లుతో 19 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి కమిలినికి సహకారం అందించింది. వీరిద్దరు ఆఖరి వరకు అజేయంగా ఉండి జట్టును విజయ తీరాలకు చేర్చారు. కమలిని భారీ షాట్లతో విరుచుకుపడటంతో మరో 73 బంతులు మిగిలుండగానే గెలిచింది. ఇక పాక్‌పై భారత్ ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన కమలినికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక తదుపరి మ్యాచ్‌లో భారత జట్టు ఈ పుల 17న నేపాల్‌తో తలపడనుంది.





## ‘ఇవి’ల ఛార్జింగ్‌కు రూ.16వేల కోట్లు: ఫిక్కీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత్ తన ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) ఛార్జింగ్ అవసరాలను తీర్చడానికి ఇప్పుడిప్పుడే సిద్ధమవుతోందని, 2030 నాటికి 30 విద్యుదీకరణ సాధించడానికి రూ.16,000 కోట్ల మూలధన ధ్యేయం అవసరమని సోమవారం తన నివేదికలో అందించింది. అధిక ఇవి డిమాండ్ ఉన్న టాప్ 10 నగరాలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా కీలకమని ఫిక్కీ గుర్తించింది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు కూడా ఇవిల వృద్ధికి తోడ్పడుతున్నాయి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు మూడు చక్రాల వాహనాలు, బస్సులకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందించే పీఎం బిడ్రైవ్ పథకంతో సహా ఇవి వృద్ధిని పెంచడానికి భారత్ అనేక ప్రోత్సాహకాలను ప్రవేశ పెట్టింది. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయడానికి ప్రజలకు డిస్కౌంట్లు, ఆర్థిక సహాయం వంటి ప్రోత్సాహకాలను అందిస్తుంది. వేమ్ 2 పథకం 202324లో ముగిసిన తర్వాత, పీఎం ఈడ్రైవ్ 202528 వరకు కొనసాగుతుంది. శిక్షణ సామర్థ్యం ఆధారంగా ప్రోత్సాహకాలు లభిస్తాయి. అదనంగా, ఇవిలు, సంప్రదాయ వాహనాలకు 28 50తో పోలిస్తే తక్కువ రేటు నుంచి ప్రయోజనం పొందొచ్చు. స్థానిక ఉత్పత్తిని ప్రోత్సహించడానికి, దిగుమతి చేసుకున్న ఇవి భాగాలు, వాహనాలపై ప్రభుత్వం అధిక పన్నులు చెల్లిస్తోంది.



# పసిడి ధరలు మరింత పైపైకి..

**ముంబై, డిసెంబరు 16:** భారతదేశంలో పసిడి ప్రియులు ఎప్పుడెప్పుడు ధరలు తగ్గ తాయా అని ఎదురుచూస్తున్నారు. 2024 లో నవంబర్ వరకు దాదాపు 28శాతం రాబడిని పసిడి పెట్టుబడులు అందించాయి. గడచిన దశాబ్దకాలంలో ఇదే గోల్డ్ ఇచ్చిన అత్యుత్తమ రాబడిగా వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తన తాజా నివేదికలో వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రాజకీయ పరిణామాలు, యుద్ధ వాతావరణం, ద్రవ్యోల్బణం వంటి కారకాలు పసిడి ధరలు ఎన్నడూ చూడని శిఖరాల వరకు తీసుకెళ్లాయి. అలాగే 2024 లో అనేక దేశాలకు చెందిన సెంట్రల్ బ్యాంకులు అధిక స్థాయిలో గోల్డ్ కొనుగోళ్లు నిర్వహించటం కూడా రిటైల్ గోల్డ్‌ధరలు పెరగటానికి దారితీసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గ్లోబల్ అనిశ్చితులు బంగారంపై ప్రజలు పెట్టుబడి పెట్టేలా ప్రేరేపించాయి. అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలుపు తర్వాత గోల్డ్ ధరలు అనూహ్యంగా యూటర్న్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అందరి చూపు 2025లో బంగారం ధరలు ఎలా ఉండబోతున్నాయనే అంచనాలపై దృష్టి సారించేలా చేస్తున్నాయి. ఈ క్రమంలో రానున్న యేడాదిలో పసిడి ధరలు మోస్తరు వృద్ధిని చూస్తాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తన తాజా అంచనాలను ప్రకటించింది. గ్లోబల్ డీజీపీ, ద్రవ్యోల్బణంతో పాటు బాండ్ ఈల్డ్స్ వంటి పరిణామాలు బంగారం ధరలలో స్వల్ప వృద్ధిని సూచిస్తున్నాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ పేర్కొంది. గడచిన 45 ఏళ్ల పసిడి, వెండి ధరల చరిత్రను పరిశీలిస్తే.. 2024లో ఈ రెండు లోహాలు అత్యధిక వృద్ధిని సాధించాయి. ఇది పెట్టుబడిదారులకు సానుకూలమైన అంశంగా ఉన్నప్పటికీ, రిటైల్ కొనుగోలుదారులకు పెద్ద షాకింగ్ నిర్ణయంగా చెప్పుకోవచ్చు. 1979లో అత్యంత వేగంగా 133 శాతం వృద్ధి నమోదైంది. ఈ ఏడాది స్టాక్ మార్కెట్లు, బాండ్ ఈల్డ్స్ లేదా ఇతర ఆర్థిక సాధనాల కంటే అత్యుత్తమ రాబడిని అందించింది. ఈ కాలంలో వెండి 36శాతానికి పైగా లాభాన్ని ఇచ్చింది. అమెరికాతో సహా ఇతర పెద్ద కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడం కొనసాగిస్తే, బంగారం వైపు పెట్టుబడిదారుల మొగ్గు మరింత వేగంగా పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ క్రమంలో భారతీయ సెంట్రల్ బ్యాంక్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీగా బంగారం కొనుగోళ్లను నిర్వహించిన సంగతి తెలిసిందే. గడచిన దశాబ్దకాలంగా గోల్డ్‌రేట్లు రెండింతలకు పైగా పెరిగాయి.



# వాణిజ్యం

## క్యూఐపి పెట్టుబడులు రూ.1.21 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ప్రస్తుత ఏడాది దేశీయ కంపెనీలు క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్ మెంట్స్ (క్యూఐపీ)ద్వారా రికార్డు స్థాయిలో సేకరించారు. ప్రైమ్బేస్ ప్రకారం, స్టాక్ మార్కెట్ డేటా అత్యంత సానుకూలంగా ఉండటం, అధిక వాల్యూయేషన్ కారణంగా 2024 సంవత్సరానికి కంపెనీలు రూ.1,21,321 కోట్ల వరకు సమీకరించాయి. గత కేలండర్ సంవత్సరంలో సమీకరించిన రూ.52,350 కోట్లతో ఇది రెండు రెట్లు ఎక్కువ కావడం విశేషం. ఈక్విటీ



మార్కెట్ల పరిస్థితులు స్థిరంగా ర్యాలీ చేస్తే క్యూఐపీ ద్వారా కంపెనీలు మూలధన నిధులను సేకరించేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్న విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రకారం, ఈ సంవత్సరం నవంబర్ వరకు 82 కంపెనీలు క్యూఐపీ ఇష్యూలతో కేపిటల్ మార్కెట్ల నుంచి నిధులు సమీకరించాయి. ఇదే కాలంలో కేవలం 35కంపెనీలు మాత్రమే. 38,20 కోట్లు సమీకరించాయి. క్యూఐపీ ద్వారా నిధుల సేకరణ అనేది మ్యూచువల్ ఫండ్, బీమా వంటి క్వాలిఫైడ్ కంపెనీల నుంచి పెట్టుబడి సేకరణ. ఈ పద్ధతి మార్కెట్ నియంత్రణ సంస్థల నుంచి ఎలాంటి ముందస్తు ఫైలింగ్ సమర్పించకుండా సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి తక్కువ సమయంలో నిధుల సమీకరణకు వీలు కల్పిస్తుంది. ఈ యేడాది క్యూఐపీల నుంచి అత్యధికంగా రూ.8,500 కోట్ల నిధుల వరకు సమీకరించిన కంపెనీల్లో వేదాంత గ్రూప్, జొమాటో ఉన్నాయి. వాటి తర్వాత అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (రూ.8,373 కోట్లు), వరుణ్ బెవరేజెస్ (రూ.7,500 కోట్లు) సమీకరించాయి.



# పిఎస్బీల లాభం రూ.1.40 లక్షల కోట్లు

**ముంబై, డిసెంబరు 16:** దేశీయ ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బి) 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు అత్యధికంగా రూ. 1.41 లక్షల కోట్ల నికర లాభాలను నమోదు చేశాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో విడుదల చేసింది. సమీక్షి ంచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు స్థూల నిరర్ధక ఆస్తులు (జీఎన్పీఏ) నిష్పత్తి గురించి పడిపోయిందని మంత్రిత్వ శాఖ. 2024, సెప్టెంబర్ నాటికి నిరర్ధక ఆస్తులు 3.12 శాతం క్షీ ణించాయి. పీఎస్‌బిల పనితీరు కారణంగా గడిచిన మూడేళ్లలో రూ.61,964 కోట్ల డివిడెండ్‌ను చెల్లించి, షేర్ హోల్డింగ్ రిటర్‌కు అవ కాశం దోహదపడింది. ప్రాథ మిక కార్యకలాపాల సామర్థ్యం, మెరుగైన ఆస్తుల నాణ్య త, బలమైన మూలధన నిల్వల దారానే బ్యాంకుల లాభాలు పెరిగాయి. ఇది మొత్తం దేశ ఆర్థిక వృద్ధికి మద్దతిస్తుందని, దేశ ఆర్థిక వృద్ధి పెరగడంలో కీలక పాత్ర పోషించిందని మంత్రిత్వ శాఖ అభిప్రాయ పడింది. బ్యాంకులు అందించిన మెరుగైన డివిడెండ్ ద్వారా కేంద్రం అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి కీలక పథకాలను తీసు కొచ్చింది. వీటి ప్రయోజనాలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు చేరేలాచేశాయి. సంస్కరణలు, సంక్షేమ చర్యలు, బలమైన విధానాలతో భారత ప్రభుత్వం ఈ రంగానికి చురుగ్గా మద్దతునిస్తోందని మంత్రిత్వ శాఖ.

# క్షీణించిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 16:** దేశీయమార్కెట్లు సోమవారం నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సంకేతాలకు తోడు దేశీయంగా వెలువడుతున్న ద్రవ్యోల్బణంపై దృష్టిసారించిన మదుపర్లు అప్రమత్తత పాటించారు. మరోవైపు, లోహ రంగ షేర్లలో అమ్మకాలు సూచీల ఒత్తిడిలో పడేశాయి. దీంతో ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 380 పాయింట్లకు పైగా కుంగింది. నిఫ్టీ 100 పాయింట్ల నష్టంతో 24,700 మార్క్ దిగువకు పడి పోయింది. క్రితం సెషన్ ముగింపు (82,133)తో ఈ రోజు ఉదయం 82,000 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా అదే ఒరవడి కొనసాగించింది. ఏ దశలోనూ కోలుకోని సూచీ చివరకు 384.55 పాయింట్లు దిగజారి 81.748.57 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 100.05 పాయింట్లు కుంగి 24,868.25 వద్ద స్థిరపడింది. డాలర్ రూపాయి మారకం విలువ 8 పైసలు క్షీ ణించి 84.88 వద్ద జీవనకా ల కనిష్ఠానికి పడిపోయింది. రంగాలవారీగా ఐటీ, లోహ, చమురు, గ్యాస్‌రంగ సూచీలు 0.5 1.0శాతం మేర కుంగాయి. అటు రియల్టీ సూచి 3శాతం పెరిగింది. నిఫ్టీలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌ఎఫ్‌సి లైఫ్ షేర్లు లాభపడగా, టైటాన్ కంపెనీ, టీసీఎస్, హిందాల్కో ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్, భారత్ పెట్రోలియం షేర్లు నష్టపోయాయి.



# ధనలక్ష్మీ క్రాప్ సైన్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, డిసెంబరు 16:** ధనలక్ష్మీ క్రాప్ సైన్స్ కంపెనీ ఐపీవో ఎస్ఎమ్ఈ కేటగిరీలో లిస్ట్ అయిన స్టాక్ సోమవారం 90 శాతం ప్రీమియం ధర రూ.104.50 వద్ద గ్రాండ్ ఎంట్రీని నమోదు చేసింది. దీంతో కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈలో విజయవంతంగా జాబితా అయ్యాయి. తాజా ఐపీవో నుంచి కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.23.80 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఇందుకోసం 43.28 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. కంపెనీ తన ఐపీవోను సాధారణ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 11 వరకు అందుబాటులో ఉంచింది. కంపెనీ ఈ క్రమంలో తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.5255గా నిర్ణయించింది. ఇదే క్రమంలో లాట్ పరిమాణాన్ని 2,000 షేర్లుగా ప్రకటించటంతో రిటైల్ ఇన్వెస్టర్లు ఐపీవోలో దరఖాస్తు చేయటం కోసం కనీసం రూ.1,10,000 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.6.37 కోట్లు విజయవంతంగా సమీకరించింది. కమలేష్‌కుమార్ జయంతిలాల్ పటేల్, అల్పేష్‌భాయ్ జయంతిభాయ్ పటేల్, మీట్ కమలేష్‌కుమార్ పటేల్ కంపెనీకి ప్రమోటర్లుగా ఉన్నారు. తాజా ఐపీవోకి ముందు కంపెనీలో వీరికి ఉన్న వాటా 76.70 నుంచి ప్రస్తుతం 56.37 శాతానికి తగ్గింది. ఐపీవో బిడ్డింగ్ సమయంలో కంపెనీ దాదాపు రూ.164.08 కోట్ల విలువైన షేర్ల కోసం ఇన్వెస్టర్ల నుంచి దరఖాస్తులు అందుకుంది. అలాగే 555.83 రెట్లు దరఖాస్తులను అందుకుంది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 441.18 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 1241.27 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్సిట్యూషనల్ బయ్యర్స్ పోర్షన్ 197.65 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయ బడింది. తాజా ఐపీవో నుంచి సమీకరించిన మొత్తాన్ని కంపెనీ ప్రధానంగా వర్కింగ్ కేపిటల్ అవసరాలకు, ఇష్యూకి అయిన ఖర్చులు, ఇతర సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ వ్యాపారం.. 2005లో స్థాపించబడిన కంపెనీ ప్రధానంగా టెక్నాలజీ ఆధారిత విత్తన తయారీ సంస్థగా కొనసాగుతోంది. వివిధ క్షేత్ర పంటలు, కూరగాయల కోసం విత్తనాల అభివృద్ధి, ఉత్పత్తి, ప్రాసెసింగ్ చేసి విక్రయించటంలో ప్రసిద్ధి చెందింది. కంపెనీ సాంప్రదాయ బ్రీడింగ్ పద్ధతులను బయోటెక్నాలజికల్ టూల్స్‌తో అనుసంధానిస్తుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps